



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**ఒక నేరస్తుడికి..**

**మరో నేరస్తుడి పరామర్శా?**

**జగన్‌రెడ్డి డ్రామాలు చూసి ప్రజలు ఛీకొడుతున్నారు**

**బాధితుడి కుటుంబాన్ని ఎందుకు పరామర్శించరు?**



11

# భోగాపురం సర్వం సిద్ధం

**-- రేపే ప్రధాని చేతులమీదుగా ప్రారంభోత్సవం --**



- 2,703 ఎకరాల విస్తీర్ణం..రూ.4,727 కోట్ల వ్యయం
- ప్రధాన ఆకర్షణగా నిలవనున్న 3,800 మీటర్ల రన్‌వే
- 25 వేల మెట్రిక్ టన్నుల కార్గో టెర్మినల్ అభివృద్ధి
- సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా కళాకృతులు
- తొలి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణ సామర్థ్యం
- 500 ఎకరాల్లో ఏవియేషన్ హబ్.. 136 ఎకరాల్లో ఎడ్యుసిటీ
- ఉత్తరాంధ్ర తీరం ప్రతిబింబించేలా 'ఫ్లయింగ్ ఫిష్' నమూనా
- ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక రంగాలకు గ్రోత్ ఇంజిన్

3

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో మరో మైలురాయి ఆవిష్కృతం కానుంది. విజయనగరం జిల్లా భోగాపురంలో రూ. 4,727 కోట్ల వ్యయంతో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే నెల నుంచి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతోంది. ఆగస్టు 1న విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ భోగాపురం వస్తున్నారు. ప్రారంభోత్సవానికి అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు ఈ ప్రాజెక్ట్ కీలకం కావడంతో ఈ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.



## భోగాపురం విమానాశ్రయ ప్రారంభానికి పక్కా ఏర్పాట్లు

**- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం**

ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా జరగనున్న ఆగస్టు 1న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ఎలాంటిలోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మంత్రులు, ఉన్నతాధికారులతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఏర్పాట్లపై సమీక్షించారు.

2

## ఆపదలో ఉన్నవారికి సాయం.. అందులోనే సంతృప్తి

- ఎన్టీఆర్ ట్రస్ట్‌తో 29 ఏళ్లుగా ప్రజాసేవ
- కుప్పం ప్రజల ప్రేమాభిమానాలే మా కుటుంబానికి బలం
- 'స్వయం ఉపాధికి చేయూత' కార్యక్రమంలో నారా భువనేశ్వరి
- నాలుగు రోజుల పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న భువనమ్మ

8





## గ్లోబల్ ఇన్వెస్టర్ల తొలి ఎంపిక ఆంధ్రప్రదేశ్


- గత ప్రభుత్వంలో పెట్టుబడిదారుల విశ్వాసం కోల్పోయింది
- చంద్రబాబు బ్రాండ్‌తో వారిలో నమ్మకం పెంపొందించాం
- త్వరలో రాష్ట్రం నుంచి విదేశాలకు క్లీన్ ఎనర్జీ ఎగుమతులు
- పరిశ్రమలు తేవడం మా వంతు..కష్టపడటం యువత బాధ్యత
- టాటా అంటే నమ్మకం..వారితో మాకు అనుబంధం ఉంది
- టాటా రెన్యువబుల్ ఎనర్జీ శంకుస్థాపన సభలో మంత్రి లోకేష్
- రూ.5,350 కోట్లతో సీమలో క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు శ్రీకారం

5

## జగన్‌రెడ్డి క్రిమినల్ మైండ్‌సెట్!

**- బాధితులని వదిలేసి నిందితులకు పరామర్శ**

**- ఆయన తీరు అత్యంత హేయంగా ఉంది**



అమరావతి(చైతన్యరథం): మనస్సాక్షి ఉన్న ఏ నాయకుడైనా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బీసీ సోదరుడు దాన య్య కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలుస్తారు.. కానీ హిట్ అండ్ రన్ కేసులో ఒక మనిషి ప్రాణాలు కోల్పోయిన ఘటనలో మృతుని కుటుంబాన్ని విస్మరించిన తీరు హేయమని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. నిందితుల కుటుంబాన్ని పరామ ర్శించడానికి వెళ్లిన జగన్‌రెడ్డి తీరు అమానవీయ ప్రవర్తనకు నిదర్శనం. ప్రపంచ రాజకీయ చరిత్రలోనే బాధింఛతులను వదిలేసి నిందితులకు అండగా నిలిచే రాజకీయం చేయడం బహుశా ఆయనకే చెల్లింది. ఇది పరామర్శ కాదు.. నేర మనస్తత్వానికి పరాకాష్ట అని అభివర్ణించారు.

## సభ్యత మరిచిన గొడ్డలి పార్టీ

**- జగన్‌రెడ్డి పర్యటనలో అసభ్య ప్రవర్తన**

**- మహిళా ఎస్సైను చుట్టుముట్టి...**





శ్రీకాకుళం (చైతన్యరథం): మహిళలపై గొడ్డలిపార్టీ ఆగడాలు మితిమీరుతున్నాయి.. ఒక మహిళా ఎస్సై అని కూడా చూడకుండా ఆమె పట్ల ప్రవర్తించిన తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జగన్‌రెడ్డి శ్రీకాకుళం పర్యటనలో ఈ ఘటన చోటుచేసుకుంది. శ్రీకాకుళం కొత్తరోడ్డు కూడలి వద్ద బందోబస్తు విధుల్లో ఉన్న బూర్జ మహిళా ఎస్సై ప్రవల్లిక పట్ల వైసీపీ నేతలు అసభ్యంగా ప్రవర్తించారు. ఆముదాలవలస వైసీపీ ఇన్‌చార్జ్ చింతాడ రవి కుమార్, నేతలు చుట్టుముట్టి పక్కకు నెట్టేశారు. అడ్డుకున్న సీఐ సన్యాసినాయుడిని కూడా తోసుకుంటూ వెళ్లారు. మరోవైపు రిజర్వ్ కానిస్టేబుల్ సింహాచలంపై దాడి చేయడంతో ఆయనను అంబులెన్స్‌లో రిమ్స్‌కు తరలించారు. ఈ ఘటనను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఖండించారు. మహిళా ఎస్సైపై చేతులు వేసి ఇబ్బంది పెట్టడం ఏమిటి? గతంలో సీదిరి అప్పలరాజు ఇదే విధంగా వ్యవహరించారు.. బాధ్యులపై ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# భోగాపురం విమానాశ్రయ ప్రారంభానికి పక్కా ఏర్పాట్లు





- ప్రతి అంశాన్ని రెండుసార్లు పరిశీలించండి
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- మంత్రులు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్

భోగాపురం(చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరగనున్న ఆగస్టు 1న అల్లూరి సీతారామరాజు అంతర్జా తీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని ముఖ్యమం త్రి చంద్రబాబు ఆదేశించారు. మంత్రులు, ఉన్నతాధికారులతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఏర్పాట్లపై సమ గ్రంగా సమీక్ష నిర్వహించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమం చిరస్థాయిగా నిలిచిపోవాలని సూచిం చారు. విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సంబంధించి నిమిషా నికో కార్యక్రమం చొప్పున రూపొందించిన కార్యాచరణను ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు సీఎంకు వివరించారు.

అతిథుల రాకపోకలు, పార్కింగ్, భద్రత, తాగునీరు, రవాణా, మీడియా, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు.

ప్రతి ఏర్పాటును ఒకటికి రెండుసార్లు పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం మూడు వేలకుపైగా కార్లకు సరిపడే పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చే ప్రజల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అదనపు బస్సుల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు అవసరమైతే వినియోగించేందుకు రిజర్వ్ పార్కింగ్ స్థలాలను కూడా సిద్ధం చేసి నట్లు వెల్లడించారు. థింసా నృత్య ప్రదర్శన ఏర్పాట్లపై ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్ వివరించారు. సమాచార, పౌరసంబం ధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ మీడియా ఏర్పాట్ల పై, డీఐజీ గోపీనాథ్ జెట్టి భద్రత, ట్రాఫిక్, పార్కింగ్ నిర్వహణపై వివరించారు. ఈ సమీక్షలో మంత్రులు బీసీ జనార్ధన్‌రెడ్డి, గుమ్మ డి సంధ్యారాణి, కందుల దుర్గేశ్, ప్రిన్సిపల్ సెక్రటరీలు జె. శ్యామలరావు, వీరపాండ్యన్, విజయనగరం జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్‌రెడ్డి, వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్ భరత్, అశోక్ మయూర్, వివిధ బోర్డుల చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సమరశంఖం





- గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలి
- సమర్థవంతంగా డోర్ టు డోర్ కార్యక్రమం
- పనిచేసే వారికి గౌరవం..పార్టీ లైన్ దాటొద్దు
- ఆదోని టీడీపీ నేతల సమావేశంలో లోకేష్

ఆదోని(చైతన్యరథం): త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఆదోని పట్టణ, మండల టీడీపీ నేతలు పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షు డు నారా లోకేష్ కోరారు. ఆదోని మండల, పట్టణ టీడీపీ ముఖ్య నేతలతో నారా లోకేష్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చిన్న చిన్న విభేదాలను పక్కనబెట్టి కూటమి నేతలు, కార్యకర్తలను కలుపు కెళ్లాలని సూచించారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ విజయాలపై డోర్ టు డోర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. మండల, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు చురుగ్గా పనిచేయాలని సూచించారు. పనిచేసే వారిని గౌరవిస్తా.. పార్టీ లైన్ దాటి ఎవరైనా మాట్లాడితే సహించేది లేదు. ఏవైనా సమస్యలు ఉంటే ఇన్‌చార్జితో మాట్లాడండి..నాలుగు గోడల నడు మ కలసి కూర్చొని సమస్య పరిష్కరించుకోవాలి..మీడియాకి ఎక్కితే పార్టీ నష్టపోతుందని దిశానిర్దేశం చేశారు.

రెవెన్యూ, పోలీ సు సమస్యలు, జీ రామ్ జీ బిల్లుల సమస్యలపై అధికారులకు ఆదేశాలు ఇస్తాం. 2014-19 నడుమ హౌసింగ్ బిల్లుల సమస్యపై ముఖ్యమంత్రితో మాట్లాడి విడతల వారీగా చెల్లించేలా కృషి చేస్తా. కూటమి ధర్మాన్ని పాటిస్తూ కలిసికట్టుగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జోనల్ ఇన్‌చార్జి పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి, పార్లమెం టు పార్టీ అధ్యక్షురాలు కిస్టమ్మ, నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు కేశవరెడ్డి, ఆదోని పట్టణ పార్టీ అధ్యక్షుడు బి.తిమ్మప్ప, మండల పార్టీ అధ్యక్షుడు కురువ శివప్ప, జిల్లా పార్టీ ట్రెజరర్ వాల్మీకి రవి, ఆదోని టీడీపీ నాయకులు బి.కృష్ణయ్య, లక్ష్మీనారాయణ, బి.విరూపాక్షి, సజ్జాద్ హుసేన్, కొల్లా వీరేష్, రామాంజని, ఎస్.సయ్యు దుల్లా, బీపీ బస్వరాజ్, కురువ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# భోగాపురం ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు

- రేపే ప్రధాని చేతులమీదుగా ప్రారంభానికి సర్వం సిద్ధం
- 2,703 ఎకరాల విస్తీర్ణం.. రూ.4,727 కోట్ల వ్యయం
- ప్రధాన ఆకర్షణగా నిలవనున్న 3,800 మీటర్ల రన్‌వే
- 25 వేల మెట్రిక్ టన్నుల కార్గో టెర్మినల్ అభివృద్ధి
- సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా కళాకృతులు
- తొలి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణ సామర్థ్యం
- 500 ఎకరాల్లో ఏవియేషన్ హబ్..136 ఎకరాల్లో ఎడ్యుసిటీ
- ఉత్తరాంధ్ర తీరం ప్రతిబింబించేలా 'ఫ్లయింగ్ ఫిష్' నమూనా
- ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక రంగాలకు గ్రోత్ ఇంజిన్



అమరావతి (చైతన్యరథం): ఉత్తరాంధ్ర అభివృద్ధిలో మరో మైలురాయి ఆవిష్కృతం కానుంది. విజయనగరం జిల్లా భోగా పురంలో రూ.4,727 కోట్ల వ్యయంతో నిర్మించిన అల్లూరి సీతా రామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే నెల నుంచి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతోంది. ఆగస్టు ఒకటో తేదీన ఈ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ భోగాపురం వస్తున్నారు. ప్రధాని రాకకు... విమానాశ్రయ ప్రారంభోత్సవానికి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తు న్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఉత్తరాంధ్ర జిల్లాలకు ఈ ప్రాజెక్ట్ కీలకం కావడంతో ఈ ఎయిర్‌పోర్టు ప్రారం భోత్సవానికి కూటమి సర్కార్ అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. విశాఖను అంతర్జాతీయంగా అభివృద్ధి చెందిన నగరాల సరసన చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఈ నేపథ్యంలో అదేస్థాయి ప్రమాణాలతో భోగాపురం ఎయిర్ పోర్టు సిద్ధమైంది. కేవలం విమాన ప్రయాణ కేంద్రంగానే కాకుండా పరిశ్రమలు, ఉపాధి, ఎగుమతులు, నైపుణ్యాభివృద్ధి, పరిశోధనలకు కేంద్ర బిందువుగా మారేలా అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్టుకు రూపకల్పన చేశారు. దేశంలోనే అత్యంత వేగంగా పూర్తయిన గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాల్లో భోగాపురం ఒకటి. నిర్మాణం ప్రారంభమైన కేవలం 31 నెలల్లోనే పనులు పూర్తి చేయ డమే కాకుండా, మొదట నిర్ణయించిన గడువుకంటే దాదాపు ఐదు నెలల ముందే సిద్ధం చేశారు. ఉమ్మడి విశాఖపట్నం-విజయ నగ రం-శ్రీకాకుళం జిల్లాల ఆర్థికాభివృద్ధికి, పర్యాటక రంగ విస్తరణ కు, పారిశ్రామిక పెట్టుబడులకు, ఎగుమతులకు, లాజిస్టిక్స్‌కు, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల అభివృద్ధికి ఈ విమానాశ్రయం కీలక మౌలికవసతిగా మారనుంది.

## రూ.4,727 కోట్లతో అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం

జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ ద్వారా పీపీపీ విధానంలో డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (డీబీఎఫ్‌వోటీ) పద్ధతిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేశారు. మొత్తం 2,703.26 ఎకరా ల విస్తీర్ణంలో ఈ సమగ్ర ప్రాజెక్టును అభివృద్ధి చేశారు. విమానా శ్రయం-2,203 ఎకరాలు, ఏవియేషన్ హబ్ - 500 ఎకరాలు, ఏవియేషన్ యూనివర్సిటీ/ఎడ్యుసిటీ 136 ఎకరాలు కేటాయించా రు. విమానాశ్రయ పరిధిలో ఎయిర్‌సైడ్ డెవలప్‌మెంట్, సిటీ సైడ్ కమర్షియల్ డెవలప్‌మెంట్, రెసిడెన్షియల్ డెవలప్‌మెంట్, అప్రోచ్ రోడ్లు వంటి మౌలికవసతులను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేశారు. 3,800 మీటర్ల పొడవైన రన్‌వే ఈ విమానాశ్రయానికి ప్రధాన ఆకర్షణ. వైడ్‌బాడీ విమానాల కార్యకలాపాలకు అనుకూలంగా దీనిని రూపొందించారు. అంటే బోయింగ్ 777, బోయింగ్ 787 డ్రీమ్ లైనర్, ఎయిర్ బస్-ఏ330, ఎయిర్ బస్-ఏ340 వంటి భారీ ఎయిర్ క్రాఫ్టులు భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి రాకపోకలు సాగించగలవు. ఇక ఎయిర్ ఫీల్డ్ గ్రౌండ్ లైటింగ్, నావిగేషన్ ఎయిడ్స్, జచీ/టీవీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి ఆధునిక భద్రతా వ్యవస్థలు ఈ ఎయిర్ పోర్టులో అందుబాటులో ఉన్నాయి. దేశీయ, అంతర్జాతీయ విమాన కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ప్రమాణాలతో ఎయిర్‌సైడ్ మౌలిక వసతులను అభివృద్ధి చేశారు.

## భవిష్యత్‌లో 4 కోట్ల మంది ప్రయాణించేలా విస్తరణ

భోగాపురం విమానాశ్రయాన్ని భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మాడ్యులర్ విధానంలో అభివృద్ధి చేశారు. తొలి దశ లో ఏటా సుమారు 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించే సామర్థ్యం ఉంటుంది. భవిష్యత్‌లో దశలవారీ విస్తరణ ద్వారా ఈ సామర్థ్యాన్ని ఏటా 4 కోట్ల మంది ప్రయాణించేలా విస్తరించేం దుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ప్రయాణికుల రద్దీ పెరిగే కొద్దీ టెర్మినల్, ఎయిర్‌సైడ్, కమర్షియల్ మౌలిక వసతులను విస్తరించేందుకు వీలుగా ప్రాజెక్టును రూపొందించారు. భోగాపు రం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యం, వేగవంతమైన ప్రాసెసింగ్, ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంచేందుకు కాంటాక్ట్ బోర్డింగ్ బ్రిడ్జిలు, కామన్ యూజ్ పాసింజర్ ప్రాసెసింగ్ వ్యవస్థ, సెల్ఫ్ బ్యాగేజ్ డ్రాప్, సెల్ఫ్ సర్వీస్ పాసింజర్ ప్రాసెసింగ్, స్మార్ట్ సర్వైవలెన్స్,

(తరువాయి 4లో .. )








# భోగాపురం ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు

(3వ పేజీ తరువాయి.. )

యాక్సెస్ కంట్రోల్, సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ సిస్టం, ఇంటిగ్రేటెడ్ ఆపరేషనల్ కంట్రోల్ అండ్ మానిటరింగ్ వంటి ఆధునిక సదుపాయాలను ఏర్పాటు చేశారు.

## 25 వేల మెట్రిక్ టన్నుల కార్గో సామర్థ్యం

ఉత్తరాంధ్ర ఎగుమతులు, పారిశ్రామిక అభివృద్ధికి భోగాపురం విమానాశ్రయం కీలకంగా మారనుంది. ఇక్కడ ఏటా 25,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ప్రత్యేకించి కార్గో టెర్మినల్ అభివృద్ధి చేశారు. ఫార్మా, మెరైన్ ప్రొడక్ట్స్, అధిక విలువైన, పెరిష యబుల్ ఉత్పత్తుల రవాణాకు అవసరమైన టెంపరేచర్ కంట్రోల్డ్ కోల్డ్ చైన్ సదుపాయాలు కల్పించారు. దీంతో ఉత్తరాంధ్ర నుంచి దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతులు వేగవంతం కాను న్నాయి. భవిష్యత్‌లో విశాఖపట్నం పోర్టు, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లతో అనుసంధానం ద్వారా భోగాపురం తూర్పు తీరంలో కీలకమైన ఎయిర్ కార్గో, లాజిస్టిక్స్ హబ్‌గా ఎదగనుంది. భోగాపురం విమానాశ్రయం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చేలా అభివృద్ధి చేశారు. దీంట్లో భాగంగా 5 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్, ఎనర్జీ ఎఫిషియెంట్ హెచ్‌వీఏసీ వ్యవస్థ, ఎల్‌ఈడీ ఎయిర్ పోర్టు లైటింగ్, స్మార్ట్ బిల్డింగ్ మేనేజ్‌మెంట్ సిస్టం, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, వాటర్ రీ-సైక్లింగ్, మురుగునీటి శుద్ధి చేసే ప్లాంట్లు, ఇంటిగ్రేటెడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి వ్యవస్థలతో పర్యా వరణ హిత విమానాశ్రయాన్ని ఏర్పాటు అయింది.
విమానాశ్రయ నీటి అవసరాల్లో సుమారు 30 శాతం రీసైకిల్ చేసిన నీటితో తీర్చేలా ప్రణాళిక రూపొందించారు. విమానాశ్రయాన్ని లీడ్ ప్లాటినమ్ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నారు. భోగాపురం విమానాశ్రయం ఆధునిక సాంకేతికతకు ప్రతీకగా ఉండటంతో పాటు ఆంధ్రప్రదేశ్ కళా, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందించారు. ఎయిర్‌పోర్టును ఉత్తరాంధ్ర తీరం ప్రతిబింబించేలా 'ఫ్లయింగ్ ఫిష్' నమూనాలో తీర్చిదిద్దారు. టెర్మినల్ నిర్మాణానికి బంగాళాఖాతం ఆకారంలో డిజైన్ చేశారు. టెర్మినల్ పైకప్పు, సీలింగ్ డిజైన్లలో సంప్రదాయ పద్ధతులను ఉపయోగించారు. ఆధునిక ఆర్కిటెక్చర్‌ను స్థానిక సంస్కృతి, కళా సంప్రదాయాలతో మేళవించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకతను ప్రపంచానికి పరిచయం చేసేలా విమానాశ్రయాన్ని తీర్చిదిద్దారు.

## కీలక అనుమతులు లభ్యం.. కార్యకలాపాలకు సిద్ధం

విమానాశ్రయ కార్యకలాపాలకు అవసరమైన కీలక అనుమతులు పొందారు. డీజీసీఏ ఎయిరో డ్రోమ్ లైసెన్స్, వాలిడేషన్ ఫ్లైట్ క్లియరెన్స్, బీసీఏఎస్ సెక్యూర్టీ క్లియరెన్స్, పీఈఎస్‌వో అప్రూవల్, ఫైర్ సేఫ్టీ అనుమతులు ఉన్నాయి. అదేవిధంగా Operational Readiness and Airport Transfer (ORAT) కార్యక్ర మం కింద పూర్తిస్థాయి ట్రయల్స్ నిర్వహించారు. ఎయిర్‌లైన్స్, గ్రౌండ్ హ్యాండ్లర్లు, భద్రతా సంస్థలు, కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్ అధికా రులు, విమానాశ్రయ సిబ్బంది భాగస్వామ్యంతో వివిధ ప్రక్రియ లను పరీక్షించి విమానాశ్రయ కార్యకలాపాలను ప్రారంభిం చేందుకు వ్యవస్థలను సిద్ధం చేశారు. భోగాపురం విమానాశ్ర యాన్ని కేవలం ప్రయాణికుల విమానాశ్రయంగా కాకుండా సమగ్ర ఏవియేషన్ ఎకోసిస్టమ్‌గా అభివృద్ధి చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. విమానాశ్రయానికి ఆనుకుని ఏవియేషన్ హబ్ అభివృద్ధి చేయనున్నారు. ఇది భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా నెక్స్ట్ జనరేషన్, నెట్-జీరో ఫోకస్డ్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పార్క్‌గా అభివృద్ధి చేసే ప్రతిపాదన ఉంది. ఈ హబ్‌లో ఎంఆర్‌వో కేంద్రాలు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ, ఎయిర్‌క్రాఫ్ట్ అసెంబ్లీ, ఏవియేషన్ లాజిస్టిక్స్, కార్గో మౌలికవసతులు, డిజైన్, ఆర్‌అండ్‌డీ కేంద్రాలు, ఏవియేషన్ ట్రైనింగ్ అకాడమీలు, స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలు, ఇన్నోవేషన్ కేంద్రాలు వంటి వాటిని అభివృద్ధి చేయనున్నారు. ఈ ఏవియేషన్ హబ్ ద్వారా సుమారు రూ.20,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకు న్నారు. పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితే 60,000కు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలు, 1.20 లక్షలకు పైగా పరోక్ష ఉద్యోగాలు కల్పించే సామర్థ్యం ఉందని అంచనా.

## ఏవియేషన్ ఎడ్యుసిటీతో మరిన్ని అవకాశాలు

విమానాశ్రయానికి అనుబంధంగా జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి చేయనున్నారు. ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్స్, ఎమర్జింగ్ టెక్నాలజీల రంగాల్లో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఇన్నోవేషన్‌కు ఇది కేంద్రంగా మారనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు రూ.3,000-5,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం, దాదాపు 9,000 మంది విద్యార్థులు, ఏటా 4,000 మంది ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ పార్టిసి పెంట్లకు అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఉంది. అంతర్జాతీయ, జాతీయ విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమల భాగ స్వామ్యంతో ఏవియేషన్ రంగానికి అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయడమే లక్ష్యం. భోగాపురం విమానాశ్రయ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక భాగస్వామిగా నిలిచింది. భూమి సమీకరణ, నీటి సరఫరా, విద్యుత్, రహదా రులు తదితర మౌలికవసతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.1,582.97 కోట్లు వెచ్చించింది. భూసేకరణ -రూ.944.40 కోట్లు, నీటి సరఫరా -రూ.75 కోట్లు, విద్యుత్ సరఫరా -రూ.97.31 కోట్లు, ఫండెడ్ వర్క్స్ -రూ.134.55 కోట్లు, కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధి -రూ.301.46 కోట్లు, రహదారి కనెక్టివిటీ -రూ.3.25 కోట్లు, ఇరిగేషన్ కెనాల్ పనులు-రూ.27కోట్లు ఖర్చు చేశారు. విమానాశ్రయానికి అనుసంధానంగా అప్రోచ్ రోడ్లు, మెయిన్ యాక్సెస్ రోడ్లు, ఇతర కనెక్టివిటీ మౌలిక వసతుల ను కూడా అభివృద్ధి చేశారు. ఉత్తరాంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలతో పాటు కోస్తా ప్రాంతం, పొరుగు రాష్ట్రాల ప్రాంతాలకు కూడా విమానయాన కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది.

## ఉత్తరాంధ్ర ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే ప్రాజెక్టు

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంతో ఉత్తరాంధ్రలో కొత్త ఆర్థిక అవకాశాలు తెరుచుకోనున్నాయి. పర్యా టకం, హాస్పిటాలిటీ, లాజిస్టిక్స్, గిడ్డంగులు, ఎగుమతులు, ఫార్మా, మెరైన్ ఉత్పత్తులు, ఐటీ, ఏరోస్పేస్, డిఫెన్స్, తయారీ రంగాలకు ఇది కొత్త ఊతం ఇవ్వనుంది. అరకు, లంబసింగి, విశాఖ తీర ప్రాంతం, విజయనగరం, శ్రీకాకుళం వంటి ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి ఇది దోహదపడనుంది. విమానాశ్రయం చుట్టూ ఏవియేషన్ హబ్, ఏవియేషన్ యూనివర్సిటీ, కార్గో, లాజిస్టిక్స్, MRO, ఏరోస్పేస్, డిఫెన్స్ పరిశ్రమలు అభివృద్ధి చెందడం ద్వారా విశాఖపట్నం-భోగాపురం గ్రోత్ కారిడార్ భవిష్యత్‌లో దేశంలోని కీలక ఆర్థిక, పారిశ్రామిక కారిడార్లలో ఒకటిగా ఎదిగే అవకాశం ఉంది.

## గత ప్రభుత్వం వల్లే ఆలస్యం

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి 2019 ఫిబ్రవరి 14న ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత విమానాశ్రయ ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియలో ఆలస్యం చోటు చేసుకుంది. 2014-2019 మధ్య కాలంలో భూసేకరణ తదితర ప్రక్రియలను అప్పటి ప్రభుత్వం దాదాపు పూర్తి చేసింది. 2024లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భోగాపురం అంతర్జాతీయ విమానా శ్రయ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు, అనుమతులు, మౌలికవసతులు, రహదారి కనెక్టివిటీ, విద్యుత్, నీటి సరఫరా తదితర అంశాలపై ప్రభుత్వం సమన్వయంతో చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికా రులకు స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించారు. ఫలితంగా నిర్మాణ పనులు వేగం పుంజుకుని సుమారు 31 నెలల్లోనే విమానాశ్రయ నిర్మాణం పూర్తి చేయడం సాధ్యమైంది. నిర్దేశించిన షెడ్యూల్ కంటే సుమారు 5 నెలల ముందుగానే నిర్మాణాన్ని పూర్తి కావడం చూస్తే.. ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులను పరుగులు పెట్టించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఏ స్థాయిలో దృష్టి సారించిందో అర్థం చేసుకో వచ్చు. మరోవైపు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తిని చాటేలా ప్రతిరూపాన్ని, విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తు న్నారు. అలాగే భోగాపురం ఎయిర్‌పోర్టు కోసం భూములిచ్చిన రైతులకు తొలి విమాన ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నారు.

## ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి ప్రస్థానం

2015 ఫిబ్రవరి 19- బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్ షోలో చంద్రబాబు నాయుడు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్ర యాన్ని ప్రకటించారు
2015 ఫిబ్రవరి 25-జీవో నెం.63 ద్వారా గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ కోసం ప్రత్యేక ఎస్‌పీవీ ఏర్పాటు
2016 జనవరి 7- కేంద్ర విమానయాన శాఖ నుంచి సైట్ క్లియరెన్స్
2016 అక్టోబర్ 7- కేంద్రం నుంచి ఇన్-ప్రిన్సిపల్ అప్రూవల్
2017 ఆగస్టు 14-పర్యావరణ అనుమతులు
2019 ఫిబ్రవరి 14-చంద్రబాబు చేతులమీదుగా ఫౌండేషన్ స్టోన్
2024 - కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి, నిర్మాణ పనులకు వేగంగా అనుమతులు. సుమారు 31 నెలల్లోనే విమానాశ్రయ నిర్మాణం పూర్తి
ఆగస్టు 1, 2026- ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం





చైతన్యరథం




# గ్లోబల్ ఇన్వెస్టర్ల తొలి ఎంపిక ఆంధ్రప్రదేశ్

- గత ప్రభుత్వంలో పెట్టుబడిదారుల విశ్వాసం కోల్పోయింది
- చంద్రబాబు బ్రాండ్‌తో వారిలో నమ్మకం పెంపొందించాం
- త్వరలో రాష్ట్రం నుంచి విదేశాలకు క్లీన్ ఎనర్జీ ఎగుమతులు
- పరిశ్రమలు తేవడం మా వంతు.. కష్టపడటం యువత బాధ్యత
- టాటా అంటే నమ్మకం..వారితో మాకు అనుబంధం ఉంది
- టాటా రెన్యువబుల్ ఎనర్జీ శంకుస్థాపన సభలో మంత్రి లోకేష్
- రూ.5,350 కోట్లతో సీమలో క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు శ్రీకారం




పత్తికొండ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు గ్లోబల్ ఇన్వెస్టర్ల తొలి ఎంపికగా మారిందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బ్రూక్‌ఫీల్డ్, బ్లాక్‌స్టోన్, బ్లాక్‌రాక్, ఈక్యూటీ, టీపీజీ వంటి గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్‌లు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయి.. టాటా పవర్, సుజ్లాన్, రెన్యూ, ప్రీమియర్ ఎనర్జీస్, ఏసీఎంఈ, వారీ వంటి ప్రముఖ భారతీయ కంపెనీలు ఇక్కడ విస్తరిస్తున్నా యని వెల్లడించారు. పత్తికొండ సమీపంలోని హోసూరులో టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.5,350 కోట్లతో అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఏర్పాటు చేయబోయే 800 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు గురువారం మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఒక్క ఏడాదిలోనే రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 400% పెరిగిందని, ఇది రాష్ట్ర విశ్వసనీయతను పునరుద్ధరించడం వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు.

**పెట్టుబడిదారుల్లో నమ్మకం పెంపొందించాం**

రాష్ట్రంలో 2024 జూన్‌లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు, పునరుత్పాదక ఇంధన రంగం పూర్తిగా అస్తవ్యస్తం గా ఉండేది. అంతకుముందు ఐదేళ్లలో కనీసం ఒక్క మెగావాట్ సామర్థ్యం గల ప్రధాన రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు కూడా ప్రారం భించలేదు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేశారు. పెట్టుబడిదారుల్లో విశ్వాసం దెబ్బతింది. ప్రపంచంలోని అనేక అతిపెద్ద ఇన్‌ఫ్రా, క్లైమేట్ ఫండ్స్ ఆంధ్రప్రదేశ్‌ను బ్లాక్ లిస్ట్‌లో చేర్చాయి. ఒకసారి దెబ్బతిన్న విశ్వాసాన్ని పునరుద్ధరిం చడం రాత్రికి రాత్రే సాధ్యం కాదు. సీఎం చంద్రబాబు నాయక త్వంలో పెట్టుబడిదారుల్లో మళ్లీ నమ్మకాన్ని పెంపొందిస్తూ వచ్చా మని వివరించారు.

**ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో తొలి అడుగు**

ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ -2024ను ప్రవేశపెట్టి విస్తృతమై న విజన్‌తో 160 గిగావాట్ల క్లీన్ ఎనర్జీ సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. సోలార్ మాడ్యూల్స్, సెల్స్ నుంచి బ్యాటరీలు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, ట్రాన్స్‌మిషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పోర్ట్స్, స్టోరేజీ సిస్టమ్స్..ప్రపంచస్థాయి తయారీ వరకు మొత్తం క్లీన్ ఎనర్జీ సప్లయ్ చైన్‌ను ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిం చాలని అనుకున్నాం. ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఇంధనాన్ని వినియోగిం చుకోవడమే కాకుండా క్లీన్ ఎనర్జీ టెక్నాలజీలకు గ్లోబల్ ప్రొడ్యూ సర్‌గా మారాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు.

**టాటా రెన్యువబుల్ ప్రాజెక్ట్.. మా విజన్‌కు నిదర్శనం**

టాటా రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ రూ.5,750 కోట్ల పెట్టుబడితో పత్తికొండలో 400 మెగావాట్ల సౌర విద్యుత్‌ను, అనంతపురం జిల్లా కనేకల్లులో 400 మెగావాట్ల పవన విద్యుత్‌తో కలిపి 800 మెగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టుగా అవతరించ బోతోంది. ఈ ఒక్క ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో దాదాపు 4,000 ఉద్యోగాలను కల్పిస్తుంది. 3,400 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో గల ఈ ప్రాజెక్టు ద్వారా 1,100 పైగా రైతు కుటుంబాలకు

(తరువాయి 6లో.. )








# గ్లోబల్ ఇన్వెస్టర్ల తొలి ఎంపిక ఆంధ్రప్రదేశ్

(5వ పేజీ తరువాయి.. )

దాదాపు మూడుదశాబ్దాల పాటు స్థిరమైన కౌలు ఆదాయాన్ని అంది స్తుంది. ఈ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌పై, మా పరిపాలనపై ఉన్న విశ్వా సానికి ప్రతీక అని పేర్కొన్నారు.

### టాటా గ్రూప్‌తో మాకు ప్రత్యేకమైన అనుబంధం

టాటా గ్రూప్‌తో మాకు దశాబ్దాల తరబడి అనుబంధం ఉంది. చంద్రబాబు హైదరాబాద్‌లో 'హైటెక్ సిటీ'ని నిర్మిస్తున్నప్పుడు ఆయన దార్శనికతను నమ్మిన మొట్టమొదటి సంస్థలలో టీసీఎస్ ఒకటి. ఆ నమ్మకంతో కూడిన అనుబంధం నేటికీ కొనసాగు తోంది. 2024లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేను టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్‌ను కలిసి ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించడానికి ఆంధ్రప్రదేశ్ భిన్నంగా ఏమి చేయాలి అని అడిగాను. "వేగంపై దృష్టి పెట్టండి. పెట్టుబడిదారు లకు ప్రోత్సాహకాల కంటే జాప్యం వల్ల కలిగే నష్టమే ఎక్కువ అని ఆయన చెప్పారు. మా ప్రభుత్వ విధానం కూడా సింపిల్, స్పీడ్, స్టెబిలిటీలో వేగం భాగం అయింది. శంకుస్థాపన నుంచి ప్రారం భోత్సవం వరకు ప్రభుత్వం మద్దతుగా నిలబడుతుందనే విశ్వాసం మేము పెట్టుబడిదారులకు కల్పిస్తున్నామని చెప్పారు.

### స్వచ్ఛ ఇంధనం ఎగుమతి చేస్తాం

భారతదేశంలోనే అత్యంత పొడవైన తీరప్రాంతం, సమృద్ధిగా పునరుత్పాదక వనరులు, ప్రపంచస్థాయి ఓడరేవులు ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఎగుమతులకు భారతదేశపు ముఖద్వారంగా మారడానికి మాకు అవకాశం కల్పి స్తున్నాయి. అతి త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి అయ్యే స్వచ్ఛమైన ఇంధనాన్ని తీసుకువెళ్లే ఓడలు యూరప్, జపాన్, కొరియా, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు ప్రయాణిస్తాయి. క్లీన్ మాలిక్యులస్, గ్రీన్ ఫ్యూయల్స్, సాంకేతికతలను ఎగుమతులూ ఏపీ నుంచి చేసే స్థాయికి చేరతాయని వివరించారు.

### సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కలిసి పనిచేయాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఐఐటి తిరుపతి, యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ (ఆస్ట్రేలియా) సహకారంతో సోలార్ మ్యాను ఫ్యాక్చరింగ్, రెన్యువబుల్ ఎనర్జీ టెక్నాలజీల కోసం ఏర్పాటు చేస్తు న్న ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కలిసి పనిచేయాలని టాటా పవర్‌ను ఆహ్వానిస్తున్నాం. మనం కలిస్తే భారతదేశపు స్వచ్ఛ ఇంధ న భవిష్యత్తును నిర్మించే ఇంజనీర్లు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, పారిశ్రామికవేత్తలను తయారుచేయగలం. టాటా రెన్యువబుల్ ఎనర్జీ కార్యరూపం దాల్చడానికి కృషిచేసిన ప్రతిఒక్క రికీ అభినందనలు తెలిపారు.

### సుజ్లాన్‌కు ప్రత్యేక అభినందనలు

దశాబ్దాలుగా భారతదేశ పవన శక్తి రంగంలో సుజ్లాన్ అగ్రగామి పాత్ర పోషిస్తున్న సుజ్లాన్ పవన శక్తి ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగం కావడం ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన లక్ష్యాలకు గొప్ప బలాన్ని చేకూరుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కోసం అవసరమైన విండ్ టర్బైన్‌లను అనంతపురంలోనే సుజ్లాన్ ఏర్పాటు చేసిన కేంద్రంలో తయారుకావడం ఏపీలో సమగ్ర పారిశ్రామిక వ్యవస్థ అభివృద్ధికి మరో నిదర్శనం. విండ్ టర్బైన్‌ల తయారీ, నిర్వహణలో యువత కు నైపుణ్య శిక్షణనిచ్చే కేంద్రాలను కూడా ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో దీర్ఘకాలిక భాగస్వామిగా నిలిచినం దుకు సుజ్లాన్ యాజమాన్యం, బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

### వజ్రాల నేల..బంగారంలాంటి ప్రజలు

అశోకుడు పాలించిన గొప్ప నేల పత్తికొండ. పత్తికొండలో యువశక్తి అదిరిపోయింది. బంగారు గనులు ఉన్న ప్రాంతం ఇది, బంగారం లాంటి ప్రజలు ఉన్న నేల ఇది. జొన్నగిరి గోల్డ్ ఇప్పుడు ఏపీకే బ్రాండ్. పత్తికొండ బంగారం గురించి ఇప్పుడు ప్రపంచం మొత్తం మాట్లాడుతుంది. ఈ నేలలో వజ్రాలు దొరుకుతాయి, వజ్రాల లాంటి యువకులు ఇక్కడ ఉన్నారు. పెరవలి రంగనాథ స్వామి ఆలయం, పత్తికొండ సాయిబాబా ఆలయం ఉన్న పుణ్య భూమి పత్తికొండ అని పేర్కొన్నారు.

### కర్నూలు ప్రజల అభిమానం మరువలేను

ఉమ్మడి కర్నూలు జిల్లా అంటే నాకు ఇష్టం. నేను పాదయాత్రలో వచ్చినప్పుడు ప్రజలు చూపిన ప్రేమ ఎప్పటికీ మర్చిపోలేను. నేను 45 రోజులు, 14 నియోజకవర్గాల్లో పాదయాత్ర చేశాను. నాకు కర్నూలు జిల్లా ప్రజల సమస్యలు తెలుసు..కష్టాలు, వలసలూ చూశాను. నేను పత్తికొండ వచ్చినప్పుడు అప్పటి ప్రభుత్వం నన్ను అడ్డుకోవడానికి 1000 మంది పోలీసులను పంపింది. పత్తికొండ ప్రజలు నాకు మద్దతుగా నిలిచారు. అందుకే మీ రుణం తీర్చుకుం టున్నా. ఉమ్మడి కర్నూలు జిల్లా అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నా. గౌరవ ముఖ్యమంత్రి, తాను, మంత్రి టీజీ భరత్ ప్రపంచం మొత్తం తిరిగి రాష్ట్రానికి అనేక కంపెనీలు తీసుకొస్తున్నాం. కర్నూలు జిల్లా కు కూడా అనేక పరిశ్రమలు రాబోతున్నాయి. పరిశ్రమలు తీసుకు రావడం మా బాధ్యత. కానీ కష్టపడి పనిచేయాల్సిన బాధ్యత యువకులపై ఉంది. కష్టం, ప్రతిభ రెండూ ఉండాలి. అప్పుడే కంపెనీల కు నమ్మకం కలుగుతుందని తెలిపారు.



### ఇండస్ట్రీ కనెక్ట్‌తో నైపుణ్యాభివృద్ధి

నాకు ఒక వింత పరిస్థితి ఎదురవుతోంది. మేము కంపెనీ పెట్టడానికి సిద్ధంగా ఉన్నాం. మీ దగ్గర స్కిల్ ఉన్న యూత్ ఉన్నా రా అని కొంతమంది పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారు. అందు కే ఇప్పుడు ఐటీఐలని ఇండస్ట్రీతో కనెక్ట్ చేస్తున్నాం. ఒక్కో ఐటీఐని ఒక్కో కంపెనీకి అటాచ్ చేస్తున్నాం. ఇండస్ట్రీకి కావాల్సిన విధంగా యూత్‌ని సిద్ధం చేస్తున్నాం. మొన్నే శ్రీసిటీలో యూనివర్సిటీని ప్రారంభించాను. ఇది ఇండియాలోనే నేర్చుకోండి – సంపాదిం చండి– గ్రాడ్యుయేట్ అవ్వండి మోడల్‌లో నిర్వహించే తొలి యూనివర్సిటీ. మూడు నెలలు క్లాస్ రూమ్, 8 నెలలు ఇండస్ట్రీలో వర్క్. చదువుకుంటూనే సంపాదిస్తారు. చదువు పూర్తయ్యేసరికి ఉద్యోగానికి కావాల్సిన నైపుణ్యాలు సంపాదిస్తారని గుర్తుచేశారు.

### దేశానికి నాయకత్వం వహించే ఏపీని నిర్మిద్దాం

'టాటా' అనే పేరు ఎల్లప్పుడూ నమ్మకం, నిజాయితీ, దేశ నిర్మా ణం, ఆవిష్కరణలకు మారుపేరుగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్‌తో టాటా బంధం చాలా బలీయమైనది. ప్రభుత్వం, పారిశ్రామిక రంగం, రైతులు, ప్రజలు.. కలిసి క్లీన్ ఎనర్జీ, పరస్పర విశ్వాసం, భాగస్వామ్య స్ఫూర్తితో కూడిన సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నాం. భారతదేశానికి దిశానిర్దేశం చేసే ఆంధ్రప్రదేశ్‌ను, స్వచ్ఛ ఇంధన రంగంలో ప్రపంచానికే నాయకత్వం వహించే భారతదేశాన్ని మనం కలిసి నిర్మిద్దామని లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో టాటా పవర్ సీఈవో, ఎండీ ప్రవీణ్ సిన్హా, టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ సీఈవో, ఎండీ సంజయ్ బంగా, సుజలాన్ వైస్‌చైర్మన్ గిరీష్ తంతి, భారీ పరిశ్రమల మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కె.ఇ.శ్యామ్‌బాబు, జిల్లా కలెక్టర్ ఎ.సిరి, టాటా పవర్, సుజ్లాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.








# పత్తికొండలో లోకేష్‌కు ఘన స్వాగతం

పత్తికొండ పర్యటనకు వచ్చిన టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌బాబు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అభిమానులు జై తెలుగు దేశం నినాదాలతో హోరెత్తించారు. జానపద కళా ప్రదర్శనలతో భారీ ర్యాలీతో ఆత్మీయ స్వాగతం పలికారు. అంతకుముందు ఆదోని నియోజకవర్గం సాదాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు కర ణం రాజశేఖర్ ఆధ్వర్యంలో గజమాలతో లోకేష్‌ను సత్కరించారు. విరుపాపురంలో కార్యకర్తల సందడి మధ్య లోకేష్ పర్యటన కొనసాగింది.





















## ఆపదలో ఉన్నవారికి సాయం..

# అందులోనే సంతృప్తి

- ఎన్టీఆర్ ట్రస్ట్‌తో 29 ఏళ్లుగా ప్రజాసేవ
- కుప్పం ప్రజల ప్రేమాభిమానాలే మా కుటుంబానికి బలం
- 'స్వయం ఉపాధికి చేయూత' కార్యక్రమంలో నారా భువనేశ్వరి
- నాలుగు రోజుల పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న భువనమ్మ



కుప్పం (చైతన్యరథం): ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి సాయం చేయడంలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌లో 29 ఏళ్లుగా తన ప్రయాణం ప్రజాసేవకే అంకితమైందని తెలిపారు. కుప్పం ప్రజలు తమ కుటుంబంపై చూపిస్తున్న ప్రేమాభిమానాలే తమకు కొండంత బలమని చెప్పారు. కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఆమె పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, వినికిడి సమస్య ఉన్న పలువురికి మిషన్లు అందజేశారు.

**మహిళలు ధైర్యంగా ముందడుగు వేయాలి**

కుప్పంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'స్వయం ఉపాధికి చేయూత' కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబం సంతోషంగా ఉండాలంటే అది మహిళల చేతిలోనే ఉంటుందని చెప్పారు. ఏమీ తెలీదు.. చేయలేను అని భయపడకుండా ధైర్యంగా ముందడుగు వేస్తే మహిళలు అనుకున్న లక్ష్యాలను సాధించగలరని భువనేశ్వరి సూచించారు. చంద్రబాబు ప్రోత్సాహంతో తాను వ్యాపార రంగంలోకి అడుగుపెట్టానని భువనేశ్వరి తెలిపారు. మహిళలకు ఉపాధి అవకాశాలు, ఆర్థిక చేయూత కల్పించాలనే లక్ష్యంతో కుప్పంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేశామని చెప్పారు. కుప్పం మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ కల్పించేందుకు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యాలయంలో 'స్త్రీ శక్తి హస్తకళా స్టోర్' ఏర్పాటు చేశామని తెలిపారు. అక్కడి విక్రయాల ద్వారా వచ్చే లాభాన్ని తిరిగి మహిళలకే అందిస్తున్నామని భువనేశ్వరి చెప్పారు.

**టీం వర్క్‌తోనే విజయం**

ఏ రంగంలోనైనా విజయాన్ని సాధించాలంటే సమష్టి కృషి, టీం వర్క్ ఎంతో కీలకమని భువనేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌కు దాతలు అందిస్తున్న సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేమని పేర్కొన్నారు. కృష్ణాజిల్లా చల్లపల్లి ఎన్టీఆర్ స్కూల్ తన హృదయానికి ఎంతో దగ్గరగా ఉంటుందని చెప్పారు. ఆ స్కూల్ ద్వారా అనాథ పిల్లలకు విద్యను అందిస్తున్నందుకు ఎంతో సంతృప్తిగా ఉందన్నారు.

**కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ**

మొదట కుప్పం హెచ్‌పీ రోడ్డులోని శ్రీ సాయిబాబా ఆలయంలో భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొత్తపేటలోని శ్రీ ప్రసన్న పెద్దపల్లి గంగమ్మ ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారికి పూజలు చేశారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన టీడీపీ కార్యకర్తలు అన్వర్ బాషా, చిన్ని నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శాంతిపురం మండలం కడపల్లిలోని తన నివాసంలో భువనేశ్వరి స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు వివరించిన సమస్యలను శ్రద్ధగా విన్న ఆమె, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి అండగా నిలవడమే తమ కుటుంబం ఎప్పటి నుంచో పాటిస్తున్న సేవా స్ఫూర్తి అని పేర్కొన్నారు.











## ఆలయాల్లో భువనమ్మ పూజలు..

### కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ

ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కుప్పం నియోజకరవర్గ పర్యటనలో నాలుగోరోజు గురువారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కుప్పం హెచ్‌పీ రోడ్డులోని శ్రీసాయి బాబా ఆలయంలో పూజలు చేశారు. అనంతరం కొత్తపేటలోని శ్రీ ప్రసన్న పెద్దపల్లి గంగమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన టీడీపీ కార్యకర్తలు అన్వార్ బాషా, చిన్ని నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించారు.





## ఆపన్నులకు భువనమ్మ భరోసా

ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గ పర్యటనలో నాలుగోరోజు గురువారం శాంతిపురం మండలం కడపల్లిలోని తన నివాసంలో స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి ఒక్కరి సమస్యను సావధానంగా ఆలకించిన భువనమ్మ పరిష్కారానికి హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు పరిష్కరించటంతో పాటు, వారికి అన్ని విధాలా అండగా ఉండటమే తమ కుటుంబ విధానమని చెప్పారు.







# నాలుగోరోజూ జోరుగా 'ఇంటింటికీ తెలుగుదేశం'

- రాష్ట్రవ్యాప్తంగా నాలుగురోజుల్లో 9.00 లక్షల ఇళ్లను సందర్శించిన పార్టీ శ్రేణులు
- ఉత్తమ పనితీరు కనబరుస్తున్న కార్యకర్తలకు మంత్రి నారా లోకేష్ అభినందనలు
- ఎస్ఎంఎస్‌లు, ఫోన్ కాల్స్ ద్వారా స్ఫూర్తి నింపుతున్న యువనేత



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం-2026" కార్యక్రమం గురువారం నాలుగో రోజు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగింది. టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి, కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

నాలుగో రోజు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.80 లక్షల ఇళ్లను టీడీపీ శ్రేణులు సందర్శించగా.. మొత్తం నాలుగు రోజుల్లో 9.00 లక్షల ఇళ్లను సందర్శించి పథకాల అమలును తెలియజేశారు. ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన తదితర అంశాలపై కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి "ఇంటింటికీ తెలుగుదేశం-2026" కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలను మంత్రి నారా లోకేష్ ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్నారు. ఉత్తమ పనితీరు కనబరుస్తున్న వారికి వ్యక్తిగతంగా ఎస్ఎంఎస్ సందేశాలు పంపడంతో పాటు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి అభినందనలు తెలియజేస్తున్నారు. దీంతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొంది.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు ఉండటం, రాష్ట్రం లోని కొన్ని ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా కొద్ది చోట్ల "ఇంటింటికి తెలుగుదేశం-2026" కార్యక్రమం నిర్వహించలేక పోయారు. అయినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించాయి. రానున్న రోజుల్లోనూ ఇదే ఉత్సాహంతో కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహిస్తూ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులు, శ్రేణులకు మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

## నౌకాదళంలోకి 'ఐఎన్ఎస్ నిపుణ్'

**హెచ్ఎస్ఎల్ మరో చారిత్రక ఘనత - ఆత్మనిర్భర్ భారత్‌లో చారిత్రక మైలురాయి**



విశాఖపట్నం (చైతన్యరథం): నగరంలోని హిందూస్థాన్ షిప్‌యార్డ్ మరో ప్రతిష్ఠాత్మక విజయాన్ని నమోదు చేసుకుంది. నౌకాదళానికి అత్యాధునిక 'ఐఎన్ఎస్ నిపుణ్' నౌకను హిందూస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ అందజేసింది. దీంతో సముద్రగర్భ వ్యూహాత్మక సామర్థ్యానికి మరింత బలం పెరగనుంది. ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్య సాధనలో మరో చారిత్రక మైలురాయిని చేరుకుంది. హెచ్ఎస్ఎల్ నిర్మించిన డైవింగ్ సపోర్ట్ వెస్సెల్ ఇది. ఈ నౌకను ఇండియన్ రిజిస్టర్ ఆఫ్ షిప్పింగ్ వర్గీకరణ నిబంధనలకు అనుగుణంగా రూపొందించి నిర్మించింది. నిపుణ్ అనేది సంస్కృత పదం. ఓ నిర్దిష్ట రంగంలో నిపుణులు, సమర్థుడు, బాగా ప్రావీణ్యం కలవాడు అని అర్థం. ఈ పేరుకు తగినట్లు అత్యంత ప్రత్యేకతలు.. ఈ నౌక సొంతం. లోతైన సముద్రంలో డైవ్ కార్యకలాపాలు, రెస్క్యూ ఆపరేషన్లు చేపట్టగల సామర్థ్యాన్ని ఐఎన్ఎస్ నిపుణ్ కలిగి ఉంది. ఈ నౌకలో అత్యాధునిక డైవ్ పరికరాలను ఏర్పాటు చేశారు. ఇది డీప్ సీ శాచురేషన్ డైవింగ్ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. అందుకోసం ఓ వైపు డైవింగ్ స్టేజీను ఏర్పాటు చేశారు. అలాగే జలాంతర్గామిలో అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు సిబ్బందిని తరలించడానికి, ఈ నౌక డీప్ సబ్ మెరైన్ రెస్క్యూ వెస్సెల్ (డీఎస్ఆర్‌వీ)కు మదర్ షిప్‌గా కూడా పని చేస్తుంది. దాదాపు 75 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో దీనిని రూపొందించారు. స్వదేశీ నౌకా నిర్మాణ దిశగా భారత నౌకాదళం సాగిస్తున్న ప్రయాణంలో ఐఎన్ఎస్ నిపుణ్‌ను నౌకాదళానికి అప్పగించడం మరో మైలురాయి.

## విశాఖ రైల్వేస్టేషన్‌కు రూ.229 కోట్లు

**కోచింగ్ యార్డు ఆధునికీకరణకు చర్యలు**




అమరావతి(చైతన్యరథం): దేశంలో అత్యధిక రద్దీతో కూడిన రైల్వేస్టేషన్లలో ఒకటైన విశాఖపట్నంలో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు మెరుగుపరచడానికి రూ.229 కోట్లు కేటాయిస్తున్నట్లు రైల్వేశాఖ వెల్లడించింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ నిధులతో విశాఖపట్నం కోచింగ్ యార్డ్‌ను ఆధునీకరిస్తారు. అదనపు లైన్లు, ప్లాట్‌ఫామ్‌లు నిర్మిస్తారు. ఈ స్టేషన్ నుంచి రోజువారీగా నడుస్తున్న 113 రైళ్ల ద్వారా 80 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పుడున్న కోచింగ్ యార్డ్ స్వరూపం వల్ల ప్లాట్ ఫామ్‌ల లభ్యత తగ్గుతోంది. దానివల్ల నిర్వహణాపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రైళ్ల క్రాసింగ్‌కు తగిన స్థలం లేక సిగ్నళ్ల దగ్గర ఎక్కువ సమయం నిలిపాల్సి వస్తోంది. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని యార్డ్ స్వరూపాన్ని పునరుద్ధరించే పనులు మొదలుపెట్టనున్నారు. ఇందులో భాగంగా లూప్‌లైన్లు తొలగించనున్నారు. ఇప్పుడున్న ప్లాట్‌ఫామ్‌లను విస్తరిస్తారు. మరో ఆరు ప్లాట్‌ఫామ్‌లను అదనంగా నిర్మించి ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు కల్పించనున్నారు. ఇందులో భాగంగా కొత్తగా ఆరు రైల్వేలైన్లు కూడా నిర్మిస్తారు. విస్తరించిన ప్లాట్‌ఫామ్‌లపై ప్రయాణికులు సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంపులు, లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేస్తారు.

## పెద్దపులి సంచారంతో ఏజెన్సీలో హై అలర్ట్



తూర్పుగోదావరి (చైతన్యరథం): జిల్లాలో పెద్దపులి సంచారం తీవ్ర కలకలం రేపింది. దీంతో ఏజెన్సీ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. పెద్దపులి తూర్పుగోదావరి నుంచి ఏలూరు జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి చేరుకోవడంతో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. గోపాలపురం మండలం నుంచి కొయ్యలగూడెం మండలం పరిధిలోని మంగపతిదేవిపేట, మెత్తప్పు గూడెం అటవీ ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. రేడియో కాలర్ సిగ్నల్స్ ఆధారంగా పులి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్న అధికారులు, దాని జాడ కోసం ప్రత్యేక బృందాలతో అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. రేడియో కాలర్ సిగ్నల్ ప్రకారం.. పులి కేవలం 100 మీటర్ల పరిధి లోనే ఉన్నట్లు గుర్తించినప్పటికీ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. వర్షం తగ్గిన వెంటనే పులి సంచారాన్ని మరింత స్పష్టంగా ట్రాక్ చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. పులి సంచారం నేపథ్యంలో ఏజెన్సీ పరిసర గ్రామాల ప్రజలను అటవీ శాఖ అప్రమత్తం చేసింది.

ప్రజలు ఒంటరిగా అటవీ ప్రాంతాల్లోకి వెళ్లవద్దని, ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పొలాల్లో ఉన్న పశువులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, పులి కనిపించినా లేదా దాని అడుగుజాడలు గుర్తించినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

## లిక్కర్ స్కామ్‌లో బెయిల్‌కు నిరాకరణ

**- నిందితుడికి సుప్రీంకోర్టులో చుక్కెదురు**



ఢిల్లీ: ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులోని ప్రధాన నిందితుల్లో ఒకరైన ఏ9 ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డికి బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నిరాకరించింది. వెంటనే దర్యాప్తు సంస్థల ముందు లొంగిపోవాలని ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులోని ఇతర నిందితులకు ఇచ్చిన సడలింపులు లేదా ఉత్తర్వులను కిరణ్‌కుమార్‌రెడ్డికి వర్తింపజేయలేమని ధర్మాసనం తేల్చి చెప్పింది. మద్యం కుంభకోణంలో వచ్చిన నిధులను, నగదును వేర్వేరు మార్గాలకు చేర్చడంలో ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డి అత్యంత కీలకపాత్ర పోషించారని పోలీసుల విచారణలో తేలింది. అందుకే ఈ కేసులో ఆయన పాత్ర ఇతర నిందితుల కంటే భిన్నమైనదని, సమాజంపై ప్రభావం చూపేంత తీవ్రమైనదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో నిజాలను బయటకు తీసేందుకు అతడిని కస్టడీలోకి తీసుకుని విచారించాల్సిన అవసరం ఉందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ముందుగా దర్యాప్తు సంస్థల ముందు లొంగిపోయి కస్టోడియల్ విచారణకు పూర్తిగా సహకరించాల్సి ఉంటుందని సూచించింది. లొంగిపోయిన తర్వాతే చట్టప్రకారం కింది కోర్టుల్లో రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా ఆయన పెట్టుకునే రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌ను కూడా చట్టబద్ధంగా వ్యతిరేకించే హక్కు దర్యాప్తు సంస్థలకు ఉంటుందని కోర్టు వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్‌ను నిరాకరించడంతో ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డి అరెస్ట్‌కు లేదా లొంగుబాటుకు మార్గం సుగమమైంది.

# బాధితులను వదిలి, నేరగాళ్లకు అండగా నిలుస్తారా?

- సీదిరి అప్పలరాజుకు జగన్ పరామర్శపై మంత్రి కొలుసు పార్థసారథి మండిపాటు
- పేదల ప్రాణాలకు గొడ్డలి పార్టీలో విలువ లేదా..
- మహిళా ఇన్‌స్పెక్టర్‌పై వైసీపీ మూకల దౌర్జన్యం సిగ్గుచేటు
- ప్రధాని పర్యటనపై ప్రజల దృష్టి మళ్లించేందుకే కపట నాటకాలు
- బెదిరింపు రాజకీయాలను ప్రజలు సహించరు




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు మంచి భవిష్యత్తును, ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా వేగంగా అడుగులు వేస్తోందని గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా యువత నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పించేలా రాష్ట్రంలో ఎంతో సంతోషకరమైన వాతావరణం నెలకొందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధిపై విస్తృతంగా చర్చ జరుగుతుంటే, ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి పాలలో విషపు చుక్క కలిపినట్లు ప్రజల దృష్టిని మరల్చేందుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎంత మంచి పేరున్న వారైనా, ఎంతటి గొప్ప కుటుంబానికి చెందిన యువకులైనా సరే.. వైఎస్సార్‌సీపీలో గుర్తింపు పొందాలన్నా, జగన్ దృష్టిలో పడాలన్నా నేర, రౌడీ రాజకీయాలు చేయాల్సిన స్థితికి ఆ పార్టీ సంస్కృతి దిగజారిందని ధ్వజమెత్తారు. రౌడీయిజాన్ని పోషించడం, చట్టాలను ఉల్లంఘించడం, దౌర్జన్యాలు చేయడం, గంజాయి మూకలను పెంచి పోషించడమే అర్హతలుగా మారిపోయాయి. వైఎస్సార్‌సీపీ కార్యకర్తల్లోనే కాకుండా సామాన్య ప్రజల్లో కూడా ఇదే అభిప్రాయం బలంగా ముద్రపడిపోయింది. ఇటువంటి దిగజారుడు రాజకీయాల వల్ల రాబోయే తరాల యువత భవిష్యత్తు ఏమవుతుందో అని ఆలోచిస్తే చాలా బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరుతో చేస్తున్న పర్యటనల వెనుక ఉన్న నిజ స్వరూపాన్ని ప్రజలంతా గమనించాలని మంత్రి పార్థసారథి విజ్ఞప్తి చేశారు.

## నిందితుడికి పరామర్శలా?

సొంతంగా కనీసం ఐదు గొర్రెలు కూడా లేని దానయ్య అనే ఒక అత్యంత పేద గొర్రెల కాపరి ప్రమాదానికి గురై ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంటే, వృత్తిరీత్యా డాక్టరైన మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు సీదిరి అప్పలరాజు కనీసం ప్రాథమిక చికిత్స చేయించి ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయలేదు. ప్రమాదానికి కారణమైన తన కొడుకుని కాపాడుకోవడానికి కొద్ది సమయంలోనే సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారు. సీసీ కెమెరా ఆధారాలు, ప్రత్యక్ష సాక్ష్యాల బట్టి పోలీసులు ఆయనపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని అరెస్ట్ చేశారు. పేద గొర్రెల కాపరి దానయ్య మరణిస్తే ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని సోషల్ మీడియాలో యాదవ, బీసీ సంఘాలు, ప్రజలు కోడై కూస్తున్నా జగన్ పట్టించుకోలేదు. ఆ పేద కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటారేమో అని అందరూ భావిస్తే.. దారుణానికి కారణమై, సాక్ష్యాలు తారుమారు చేసిన నిందితుడిని పరామర్శించడానికి జగన్ వెళ్లడం సిగ్గుచేటు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని, పేదవారి ప్రాణాలను తీసిన వారిని వెనకేసుకు రావడమే జగన్మోహన్ రెడ్డి నైజమని, ఇటువంటి నేరపూరిత రాజకీయాలను ప్రజలందరూ గమనించి తగిన బుద్ధి చెప్పాలని హెచ్చరించారు.

## పేదవాడి ప్రాణానికి విలువ లేదా..

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న అరాచక, అప్రజాస్వామిక విధానాలపై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మీడియాలో కుల రాజకీయాలను రెచ్చగొడుతూ ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని, పేదవాడి ప్రాణాల కంటే నేరస్థులకు కొమ్ముకాయడమే వైఎస్సార్‌సీపీ నైజమని ఆయన విమర్శించారు. జగన్ శ్రీకాకుళం పర్యటన నేపథ్యంలో 'సాక్షి' పత్రికలో ఒక వర్గాన్ని రెచ్చగొట్టేలా కథనాలు రాయడంపై మంత్రి మండిపడ్డారు. అక్కడ వాహనం ఢీకొని చనిపోయింది గొర్రెల కాపరి అయినా, మత్స్యకారుడైనా, కల్లు గీత కార్మికుడైనా లేదా మరొకరైనా.. ఒక పేదవాడి ప్రాణం పోయిందనేది ఇక్కడ అసలు అంశం. కానీ వైఎస్సార్‌సీపీ నాయకులు ఆ పేదవాడి ప్రాణానికి ఇస్తున్న విలువ ఏమిటో ప్రజలంతా గమనించాలి. ఘటనలో బాధితుడిని వదిలేసి, తప్పు చేసిన వారిని కాపాడేందుకు ప్రయత్నించిన నిందితుడిని పరామర్శించడానికి వెళ్లడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి నైతిక విలువలను ప్రశ్నిస్తూ.. సొంత సోదరి వైఎస్ షర్మిల అనారోగ్యంతో ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకుంటే వెళ్లి పలకరించడానికి మనసు రాని జగన్మోహన్ రెడ్డికి, ఒక పేదవాడి మరణానికి కారణమైన వ్యక్తిని పరామర్శించడానికి మాత్రం అంత దూరం వెళ్లడానికి సమయం, మనసు ఎలా వచ్చాయని మంత్రి నిలదీశారు.

## మహిళా ఇన్‌స్పెక్టర్‌పై దౌర్జన్యమా?

మరో 48 గంటల్లో దేశ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలో ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వస్తున్నారని, అటువంటి సమయంలో ఆ ప్రాంతంలో కఠినమైన భద్రతా నిబంధనలు ఉంటాయని తెలిసినా జగన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని తెలిపారు. ప్రతిపక్షాల కార్యక్రమాలను అణచివేయాలనే ఆలోచన కూటమి ప్రభుత్వానికి లేదని, అందుకే ప్రధాని పర్యటన భద్రతా నిబంధనలకు లోబడి 8 వాహనాలకు అనుమతి ఇచ్చామని చెప్పారు. జగన్ పర్యటనలో భద్రతా విధుల్లో ఉన్న ఒక మహిళా సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)పై వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు దౌర్జన్యానికి దిగడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. "టీవీ విజువల్స్ చూస్తే గుండె తరుక్కుపోతుంది. విధులు నిర్వర్తిస్తున్న మహిళా అధికారిణిని ఏకాకిని చేసి, వైఎస్సార్‌సీపీ మూకలు పిడిగుద్దులు కురిపిస్తుంటే ఆమె తనను తాను రక్షించుకోవడానికి తల దించుకుని, చేతులు నెత్తిపై పెట్టుకుని నడవాల్సిన పరిస్థితి తెచ్చారు. రక్షణ కల్పించే పోలీసులపైనే ఇలా దాడి చేయడం వైఎస్సార్‌సీపీ నేర ప్రవృత్తికి నిదర్శనం. ఇలా చట్టాలను తొంగలో తొక్కి, మహిళా అధికారులపై దౌర్జన్యాలు చేసే పార్టీకి ప్రజాస్వామ్యంలో ఉండే అర్హత ఉందా?" అని ప్రజలను ఆలోచించాలని కోరారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని, చట్టబద్ధ పాలనను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇటువంటి అరాచక శక్తులను ప్రజలు ఎప్పటికీ క్షమించరని మంత్రి స్పష్టం చేశారు.

## చట్టప్రకారం కఠినచర్యలు

వైఎస్సార్‌సీపీ తీరుపై మంత్రి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. తమ పిల్లలు ఎక్కడ దారి తప్పుతారోనని, ఏ నేరాల్లో ఇరుక్కుంటారోనని వైఎస్సార్‌సీపీ కార్యక్రమాలకు వెళ్లే యువకుల తల్లిదండ్రులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. రాజకీయాల పేరుతో యువత భవిష్యత్తును నాశనం చేసే ఇటువంటి దిగజారుడు చర్యలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తక్షణమే మానుకోవాలని హితవు పలికారు. మహాభారతంలోని దుశ్శాసన పర్వాన్ని ఈరోజు వైఎస్సార్‌సీపీ నాయకులు పునరావృతం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. పోలీస్ అధికారి అని కూడా చూడకుండా ఒక మహిళపై ఈ స్థాయిలో దౌర్జన్యం చేయడం చూస్తుంటే, వైఎస్సార్‌సీపీకి మహిళల పట్ల ఉన్న నైజం స్పష్టమవుతోంది. ప్రజల ప్రాణాలు, మానమర్యాదలు కాపాడాల్సిన పోలీసులే తమను తాము కాపాడుకోవాల్సిన పరిస్థితిని తీసుకురావడం అరాచకత్వానికి అద్దం పడుతోంది. పరామర్శల పేరుతో జగన్మోహన్ రెడ్డి 'రప్పా రప్పా ఆడించేస్తాం', 'తొక్కేస్తాం' అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, రాష్ట్రంలో ఒక రకమైన భయానక వాతావరణాన్ని సృష్టించడానికేనని మంత్రి ఆరోపించారు. ప్రజలను భయపెట్టి తిరిగి అధికారంలోకి రాగలమని జగన్ భావిస్తున్నారని, కానీ ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇటువంటి బెదిరింపులను సహించరని, తగిన సమయంలో గట్టి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ర్యాలీ పేరుతో బ్యారికేడ్లను ధ్వంసం చేయడం, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎలాంటి రాజకీయ కక్షసాధింపులకు లేదా వివక్షకు తావులేకుండా పారదర్శకంగా పనిచేస్తుంది. చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకున్నా, బ్యారికేడ్లు తోసేసి విధ్వంసం సృష్టించినా, మహిళా ఎస్ఐ పై 'దుశ్శాసన పర్వానికి' ఒడిగట్టి దౌర్జన్యం చేసిన ప్రతి ఒక్కరిపై చట్టప్రకారం అత్యంత కఠినమైన చర్యలు ఉంటాయి అని మంత్రి కొలుసు పార్థసారథి తేల్చిచెప్పారు.

## ప్రజల దృష్టి మళ్లించేందుకే..

జగన్ చేపట్టిన 120 కిలోమీటర్ల యాత్ర వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని మంత్రి బయటపెట్టారు. "సాధారణంగా నేషనల్ హైవేపై 120 కిలోమీటర్ల దూరాన్ని గంటన్నరలో పూర్తి చేయవచ్చు. కానీ 6 గంటల పాటు రోడ్లపై ప్రయాణిస్తూ, భయాందోళనలు సృష్టించి విధ్వంసానికి యత్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనలో రూ.17,000 కోట్లకు పైగా విలువైన పవర్ గ్రిడ్, నేషనల్ హైవేస్, ఉత్తరాంధ్ర యువతకు నైపుణ్యాలు నేర్పించే 'స్కిల్ ఇన్స్టిట్యూట్', 'ఏడ్యుసిటీ', 'ఏవియేషన్ యూనివర్సిటీ' వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు. ఈ సంబరాన్ని, అభివృద్ధిపై చర్చను పక్కదారి పట్టించేందుకే జగన్ ఈ డ్రామా ఆడారని ఆరోపించారు. గంజాయి తాగి సమాజానికి కీడు చేసిన వ్యక్తులపై పోలీసులు చర్యలు తీసుకుంటే, వారికి మద్దతుగా గతంలో జగన్ ర్యాలీ నిర్వహించారు. కార్ల పూజ కోసం నిమ్మకాయలను తొక్కినట్లు.. రైతు పరామర్శ సమయంలో ఒక పేదవాడి తలకాయ పైనుంచి కారు వెళ్లినా పట్టించుకోకుండా గంటల తరబడి ర్యాలీలు నిర్వహించిన ఘనత జగన్‌ది. 18 ఏళ్లు నిండి, ప్రమాదం చేసి, అర గంటలోనే ఆధారాలు తారుమారు చేయడానికి యత్నించిన వ్యక్తిని "చిన్న పిల్లాడు" అని జగన్ పేర్కొనడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

చట్టం తన పని తాను చేసుకుపోతుందని, నేరం చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష తప్పదని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పేదవాడి ప్రాణాలకు ఎలాంటి విలువ ఇవ్వడం లేదని, ప్రమాదానికి కారణమైన నేరస్థుడిని పరామర్శించారే తప్ప చనిపోయిన గొర్రెల కాపరి దానయ్య కుటుంబాన్ని ఏ ఒక్క వైఎస్సార్‌సీపీ నాయకుడూ పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. కానీ, ఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాం. రెక్కాడితే గానీ డొక్కాడని ఆ పేద కుటుంబానికి శాశ్వత నివాసం కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వం, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ తరపున ఆ కుటుంబానికి సొంత ఇల్లు కట్టించి ఇస్తామని మంత్రి ప్రకటించారు. పేదవాడి ప్రాణానికి విలువ ఇచ్చేది కూటమి ప్రభుత్వమేనని, ప్రజలను భయపెట్టి రాజకీయాలు చేయాలనుకునే వైఎస్సార్‌సీపీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరించారు.

# నేరస్థులకు పరామర్శ పేరుతో బలప్రదర్శనలు

- నిందితులను కాపాడటమే జగన్ రాజకీయమా
- మృతుడు దానయ్య కుటుంబం కనిపించలేదా
- మహిళా పోలీసు అధికారిపై దౌర్జన్యం చేస్తారా
- 18 నెలలు జైల్లో ఉన్నావు.. నిబంధనలు తెలియవా
- సమయం ముగిశాక ములాఖత్ ఉంటుందా
- మంత్రి అచ్చెన్నాయుడు మండిపాటు

అమరావతి (చైతన్యరథం): పరామర్శ పేరుతో రాజకీయ డ్రామాలు, బలప్రదర్శనలు చేయడం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నైజంగా మారిపోయిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. నేరస్తులను పరామర్శించేందుకు యాత్రలు చేస్తూ, అదే సమయంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలతో ర్యాలీలు నిర్వహించడం ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయమన్నారు. గొడ్డలి పార్టీ వ్యవహారం రోజురోజుకూ దిగజారుతోందని, వారి బరితెగింపు, డ్రామాలు, పోకడలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఒక నేరస్థుడిని పరామర్శించేందుకు మరో నేరస్థుడు చేపట్టిన డ్రామా యాత్ర ప్రజల్లో వెగటు పుట్టించిందన్నారు. ఒక తప్పును సమర్థించేందుకు వెళ్లి, అదే దారిలో తన సైకో మూకతో మరిన్ని తప్పులు చేయించడం జగన్ రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.

వైసీపీ అంటేనే క్రిమినల్స్‌ను తయారు చేసే రాజకీయ ఫ్యాక్టరీగా మారిపోయిందని, ఆ పార్టీలో గుర్తింపు పొందాలంటే నేరాలు చేయాలి, ఫేక్ ప్రచారాలు చేయాలి, సమాజానికి నష్టం చేయాలనే పరిస్థితిని జగన్ సృష్టించారని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. శ్రీకాకుళంలో విధుల్లో ఉన్న మహిళా పోలీసులపై వైసీపీ నాయకులు ప్రవర్తించిన తీరు చూస్తే అది రాజకీయ పార్టీనా లేక రౌడీ మూకనా అనే సందేహం కలుగుతోందన్నారు. మహిళా పోలీసు అధికారిని తాకుతూ అసభ్యకరంగా ప్రవర్తించడం, దూషించడం, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై రాళ్ల దాడులు చేయడం అత్యంత హేయమైన చర్యలని ఖండించారు. జైలు నిబంధనల గురించి బాగా తెలిసి ఉండాల్సిన వ్యక్తి జగన్‌మోహన్ రెడ్డేనని మంత్రి అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. 18 నెలలు జైలులో ఉన్న వ్యక్తికి ములాఖత్‌కు నిర్ణీత సమయాలు ఉంటాయన్న కనీస అవగాహన కూడా లేదా అని ప్రశ్నించారు. నిజంగా పరామర్శించాలనే చిత్తశుద్ధి ఉంటే సరైన సమయంలో వెళ్లి ములాఖత్ చేసి సీదిరి అప్పలరాజుని కలిసేవారన్నారు. కావాలనే ఆలస్యంగా వెళ్లి ములాఖత్ జరగకుండా చేసి, దాన్నే రాజకీయంగా మలచుకోవడానికి ప్రయత్నించడం జగన్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ప్రజల సానుభూతిని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకోవడమే ఈ యాత్ర అసలు ఉద్దేశమని అచ్చెన్నాయుడు అన్నారు.

ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి తప్పు చేసి జైలులో ఉన్న వ్యక్తిని పరామర్శించేందుకు వెళ్లడం ద్వారా సమాజానికి



ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవంతో ఉత్తరాంధ్ర అంతా ఆనందోత్సాహాల్లో ఉన్న సమయంలో ఆ అభివృద్ధిని తట్టుకోలేక పరామర్శల పేరుతో డ్రామాలు చేస్తూ, అడుగడుగునా బలప్రదర్శనలు నిర్వహించి వైసీపీ అరాచక శక్తులను ప్రోత్సహించారని విమర్శించారు. జగన్ పరామర్శ యాత్రలో మరోసారి వైసీపీ నీచ రాజకీయ సంస్కృతి బయటపడిందని, కేవలం రెండు గంటల్లో పూర్తయ్యే ప్రయాణాన్ని ఎనిమిది గంటల పాటు సాగదీసి కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారిపై తీవ్ర ట్రాఫిక్ అంతరాయం కల్పించి వేలాది మంది ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని మంత్రి విమర్శించారు.

నిజంగా పరామర్శించాలనే మనసుంటే మాజీ మంత్రి సీదిరి కుమారుడి వాహనం ఢీకొని ప్రాణాలు కోల్పోయిన బీసీ వర్గానికి చెందిన నిరుపేద దానయ్య కుటుంబాన్ని పరామర్శించి ఉండాల్సిందని అన్నారు. సీదిరి కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన జగన్‌కు ఇద్దరు చిన్న పిల్లలతో దిక్కులేకుండా మిగిలిపోయిన దానయ్య కుటుంబం కనిపించలేదా అని ప్రశ్నించారు. బీసీలకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందంటూ మాట్లాడుతున్న జగన్‌కు అసలు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. అధికారంలో ఉన్న సమయంలో తోట చంద్రయ్య యాదవ్, రామయ్యపాలెం గొర్ల గోపాల్ యాదవ్, నెల్లూరులో వెంగయ్య యాదవ్ వంటి అమాయకులు ప్రాణాలు కోల్పోయినప్పుడు జగన్ ఒక్కసారైనా వారి కుటుంబాలను పరామర్శించారా, వారి పక్షాన మాట్లాడారా అని నిలదీశారు.

పోలీసు దర్యాప్తు పూర్తికాకముందే "అమాయకుడు" అంటూ నిందితులకు క్లీన్ చిట్ ఇవ్వడం ఎందుకని ప్రశ్నించిన మంత్రి, కోర్టులు, దర్యాప్తు సంస్థల కంటే జగన్ పెద్ద న్యాయమూర్తా అని నిలదీశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన దానయ్య కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలిచిందని, మంత్రులు కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్ స్వయంగా వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పడంతో పాటు ఆర్థిక సాయం అందించి, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. దేశంలో బాధితుడిని వదిలేసి నిందితుడిని పరామర్శించే ఏకైక నేతగా జగన్‌మోహన్ రెడ్డి నిలిచిపోతారు. బాధితుల కన్నీళ్ల కంటే నిందితుల రాజకీయాలకే విలువ ఇచ్చే పార్టీగా గొడ్డలి పార్టీ చరిత్రలో మిగిలిపోతుందని మంత్రి అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

---

## శ్రీకాకుళం పరామర్శ యాత్ర... జగన్‌రెడ్డి నేర మనస్థత్వానికి నిదర్శనం

- అప్పలరాజు కేసును తప్పుదోవ పట్టిస్తే కేసు పెట్టరా?
- మహిళా పోలీసు అధికారిపై వైసీపీ నేతల దౌర్జన్యం హేయం
- మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం



అమరావతి (చైతన్యరథం): చనిపోయిన వ్యక్తిని కాకుండా చంపిన వ్యక్తిని పరామర్శించేందుకు వెళ్లిన జగన్ రెడ్డి సిగ్గు పడాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. శ్రీకాకుళంలో జగన్‌రెడ్డి పరామర్శ యాత్రపై మంత్రి కొల్లు రవీంద్ర ఘాటు విమర్శలు విమర్శలు చేశారు. క్రిమినల్స్, క్రిమినల్ మైండెడ్ వ్యక్తులు ఎలా ఉంటారనేందుకు జగన్‌రెడ్డి ప్రత్యక్ష నిదర్శనం. జగన్‌రెడ్డి పరామర్శకు వెళ్లాలంటే.. కనీసం గూండా, లేదా రౌడీ అయ్యుండాలి అని నిరూపించారు. గతంలో హత్యలు, అత్యాచారాల కేసులో నిందితుడిని చిన్న పిల్లోడు అంటూ కీర్తించారు. సొంత బాబాయిని చంపిన వ్యక్తిని అమాయకుడు అంటూ వెనకేసుకొచ్చాడు. ప్రమాదంలో మరణించిన బీసీ వ్యక్తి కుటుంబ సభ్యులను గాలికి వదిలేసిన దుర్మార్గులు వైసీపీ నేతలు. హంతకులు, రౌడీలకు వంతపాడుతూ,క్లీన్ చిట్ ఇస్తున్న జగన్ రెడ్డి లాంటి క్రిమినల్స్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జగన్ రెడ్డి పరామర్శ యాత్రలో మహిళా పోలీస్ సిబ్బందిపై వైసీపీ నేతల దురుసు ప్రవర్తన వారి దుర్మార్గాలకు నిదర్శనం.పద్దెనిమిదేళ్ల కుర్రాడు తెలియక చేస్తే కేసు పెడతారా అనడం జగన్ క్రూర మనస్తత్వానికి నిదర్శనం. విద్యావంతుడు అంటున్న అప్పల రాజు కేసును తప్పుదోవ పట్టిస్తే కేసులు పెట్టకుండా సన్మానం చేయాలా? అప్పల రాజు స్టేట్‌ర్యాంకర్ అంటున్న జగన్‌రెడ్డి.. ఎన్నో కష్టాలు పడి ఉద్యోగం సాధించిన మహిళా పోలీసు అధికారిపై వైసీపీ నేతల ప్రవర్తనను సమర్థిస్తున్నారా? సామాన్య కుటుంబం నుండి వచ్చి కష్టపడి పోలీస్ ఉద్యోగం సాధించిన మహిళపై వైసీపీ నేతల అమానుష ప్రవర్తనకు జగన్ ఏం సమాధానం చెబుతారు. డ్యూటీలో ఉన్న ఆడబిడ్డకు జరిగిన అవమానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. జగన్‌కు ఆడబిడ్డలంటే ద్వేషం కాబట్టే అతని అనుచరులు మహిళలపై దాడులకు తెగపడుతున్నారు. మహిళలపై ద్వేషంతోనే తల్లి, చెల్లిని జగన్ వెళ్లగొట్టాడు. అదే ద్వేషంతో బాబాయ్ హత్య కేసులో ఇంకోచెల్లిని ఇరికించాలని చూశాడు. తన రౌడీమూక ఓ ఆడబిడ్డను అవమానిస్తే జగన్ కనీసం ఖండించలేదు. వచ్చిందే ఓచెత్త పరామర్శకు.జైలు నిబంధనల మేరకు 5గంటలకు ములాఖత్ ఉండదని తెలిసి కూడా కావాలనే ఆలస్యంగా వెళ్లటం రాజకీయ డ్రామా. దొంగలు, గూండాలు, రౌడీ షీటర్లతో ర్యాలీలు చేసి మహిళల్ని అవమానిస్తూ వేధిస్తారా? జగన్‌రెడ్డి లాంటి దుర్మార్గులు మాకు అవసరం లేదని ప్రజలు తీర్పుఇచ్చారు. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ రెడ్డిలో కనీస ఇంగితం కూడా లేకుండా పోయిందని మంత్రి రవీంద్ర విమర్శించారు.

## ఉత్తరాంధ్రకు మకుటాయమానం..'భోగాపురం'

- మంత్రి కందుల దుర్గేష్
- రేపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి
- చారిత్రాత్మక ఘట్టంలో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపు



విజయనగరం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ప్రాంత రాజకీయ, ఆర్థిక, పర్యాటక వృద్ధికి ప్రధాన చిరునామాగా మారనుందని రాష్ట్రపర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఆగస్టు 1న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరగనున్న "అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం" ప్రారంభోత్సవ ఏర్పాట్లను బుధవారం ఆయన సహచర మంత్రులతో, ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎయిర్‌పోర్ట్ లోపల ఏర్పాటు చేసిన సాంస్కృతిక కట్టడాలు, కళాకృతులను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించగా సంబంధిత వివరాలను సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జునరావు వివరించారు. అనంతరం టెర్మినల్ భవనంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం ప్రస్ఫుటించేలా చేసిన ఏర్పాట్లను మంత్రి దుర్గేష్ కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ..అభివృద్ధికి రెక్కలు వచ్చినట్లుగా, ఉత్తరాంధ్రకు గ్లోబల్ లుక్ వచ్చేలా దర్శనమిస్తున్న ఈ ఎయిర్‌పోర్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన బొబ్బిలి వీణలు, కూచిపూడి నృత్య భంగిమలు, ఏటికొప్పాక బొమ్మలు, తోలుబొమ్మలాట చిత్రాలు, కలంకారీ పెయింటింగ్స్ ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవానికి అద్దంపట్టేలా ఉంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలవాయని పేర్కొన్నారు. ప్రత్యేకించి శ్రీశైలం, తిరుమల, లేపాక్షి నంది వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, మన్యం అందాలను చాటిచెప్పే డిజిటల్ స్క్రీన్లు, వాల్ పెయింటింగ్స్‌తో ఆంధ్రా వైభవం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా ఉందని అభినందించారు.

'ఫ్లైయింగ్ ఫిష్' ఆకారంలో రూపొందించిన టెర్మినల్ డిజైన్, విద్యుద్దీపాలంకరణతో అత్యంత సుందరంగా ఉందన్నారు. అంతేగాక ఎయిర్‌పోర్టులోని ఏరో బ్రిడ్జ్, ఏరో ట్రాఫిక్ కంట్రోల్ టవర్, రన్‌వే, టాక్సీవేలు, ఏప్రాన్ ప్రాంతాలు, అప్రోచ్ రోడ్లను మంత్రి దుర్గేష్ నిశితంగా పరిశీలించారు. హైస్పీడ్ సెక్యూరిటీ స్కానింగ్, ఫాస్ట్ డిజిటల్ చెక్-ఇన్, సెల్ఫ్ బ్యాగేజ్ డ్రాప్ ఇ-గేట్స్, విశాలమైన పార్కింగ్ స్థలాలు, ఎస్కలేటర్లు, ఎలివేటర్లు వంటి ఆధునిక వసతులు ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి అనుభూతిని అందిస్తాయని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ నమూనాను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

విశాఖ రైల్వే జోన్‌తోపాటు భోగాపురం ఎయిర్‌పోర్ట్ ద్వారా కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధికి పెద్దపీట వేసిందని మంత్రి తెలిపారు. ఈ విమానాశ్రయం వల్ల ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు తరలివస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యాటకం, విమానయాన, పారిశ్రామిక రంగాలలో విపరీతమైన అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర భవిష్యత్తును మార్చే గేమ్ చేంజర్ ఈ ఎయిర్‌పోర్ట్ అని చెబుతూ.. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో ఇది కీలక భూమిక పోషిస్తూ, ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ ఇమేజ్ తీసుకొస్తుందని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.

ఈ చారిత్రాత్మక ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని.. అందుకు అనుగుణంగానే ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాని పర్యటన సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న 'థింసా' నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని వెల్లడించారు. ఆగస్టు 1న జరగనున్న ఈ చారిత్రాత్మక ఘట్టంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

# సరైన నీటి నిర్వహణతో సూపర్ ఎల్‌నినో నుంచి రక్షణ

- గోదావరి డెల్టాలోని 10.60 లక్షల ఎకరాలకు సాగు నీరందిస్తున్నాం
- సామర్లకోట, పిఠాపురం బ్రాంచ్ కెనాల్స్‌లో తక్షణం పూడిక తొలగింపు
- చివరి ఎకరం వరకు నీరు ఇచ్చేందుకు చర్యలు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



పిఠాపురం (చైతన్యరథం): సూపర్ ఎల్ నినో వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ, సరైన 'వాటర్ మేనేజ్‌మెంట్' ద్వారా గోదావరి డెల్టాలోని 10.60 లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు అందిస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సామర్లకోట, పిఠాపురం బ్రాంచ్ కెనాల్స్‌లో పూడిక, గుర్రపుడెక్క తొలగించి, చివరి ఎకరం నీరు ఇచ్చేందుకు పనులు తక్షణమే మొదలు పెడుతున్నామన్నారు.

కాకినాడ జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు గురువారం సామర్లకోటలో పిఠాపురం బ్రాంచ్ కెనాల్ జీరో పాయింట్, సామర్ల కోట, ఏలేరు కెనాల్ 2/0 రెగ్యులేటర్ ను పరిశీలించిన అనంతరం పిఠాపురం లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఇరిగేషన్ అధికారులతో ఏలేరు ఆయకట్టు కింద నీటి విడుదలకు సంబంధించి తక్షణం చేపట్టవలసిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించి తగు దిశా నిర్దేశం చేశారు.

అనంతరం విలేకరులతో మాట్లాడుతూ...సూపర్ ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ, సరైన 'వాటర్ మేనేజ్‌మెంట్' ద్వారా గోదావరి డెల్టాకు నీరందిస్తున్నామన్నారు. ఏలేరు రిజర్వాయర్‌లో నీళ్లు తగ్గిపోవడంతో, పురుషోత్తపట్నం ఎత్తి పోతల ద్వారా రోజుకు 1,400 క్యూసెక్కుల నీటిని ఏలేరు రిజర్వాయర్‌కు పంపింగ్ చేస్తున్నామని తెలిపారు. సామర్లకోట నుండి పిఠాపురం బ్రాంచ్ కెనాల్ వరకు పూడికతీత, గుర్రపు డెక్క తొలగింపు పనులకు సంబంధించి మూడు రోజుల్లో అంచనాలు పూర్తి చేసి, యుద్ధ పాతిపదికన పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. సూపర్ ఎల్ నినో ప్రభావం కారణంగా దేశంలోనే కాకుండా ప్రపంచమంతటా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనగా, భూగర్భ జలాలు అడుగంటి చుక్క నీటి కోసం తల్లడిల్లుతున్న స్థితిలోనూ కూటమి ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు, వాటర్ మేనేజ్‌మెంట్ ద్వారా పరిస్తితిని అధిగమిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఆదేశాల మేరకు స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో కలిసి కెనాల్ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు పనుల ప్రగతిపై పలు ఆదేశాలు జారీ చేశామన్నారు.

ఈ క్రమంలో ఈస్టర్న్ కెనాల్ ద్వారా సామర్లకోట వరకు వచ్చే 48కిలోమీటర్ల కాలువను ఎంత ఖర్చయినా సరే ప్రక్షాళన చేయాలని ఆదేశించామని, సామర్లకోట నుంచి ప్రారంభమయ్యే 35 కిలోమీటర్ల పీబీసీ (పిఠాపురం బ్రాంచ్ కెనాల్) పరిధిలో గుర్రపు డెక్క తొలగింపు, డీసిల్టింగ్ పనులను వెంటనే చేపట్టాలని సూచించామని వివరించారు. రాబోయే 3 రోజుల్లో అంచనాలను సిద్ధం చేసుకుని పరిపాలన అనుమతులకు పంపాలని, నిధుల మంజూరు కోసం పనులు నిలపకుండా తక్షణమే ప్రారంభిస్తామని స్పష్టంచేశారు. పిఠాపురం, పెద్దాపురం, ప్రత్తిపాడు, కాకినాడ రూరల్ ప్రాంతాల్లోని టెయిల్ ఎండ్ భూములకు నీరు అందించడమే లక్ష్యమని, పీబీసీ కెనాల్ ద్వారా దాదాపు 32,000 ఎకరాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

### నీటిని పొదుపుగా వాడుకోవాలి

అదేవిధంగా పిఠాపురం, సామర్లకోట పరిసర ప్రాంతాల్లోని డ్రెయిన్లను గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత అత్యవసర పరిస్థితుల దృష్ట్యా వెడల్పు చేసి ప్రక్షాళన చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఏలేరు రిజర్వాయర్ సామర్థ్యం 24 టిఎంసీలు కాగా, రబీ పంటలు, తాగు నీటి వినియోగం తర్వాత ప్రస్తుతం కేవలం 8 టీఎంసీల నీరు మాత్రమే ఉందని, అందులో 6 టీఎంసీలు డెడ్ స్టోరేజ్ కావడం వల్ల వినియోగానికి లభ్యంగా ఉన్నది 2 టీఎంసీలేనని తెలిపారు. అయితే విశాఖపట్నం తాగునీరు, స్టీల్ ప్లాంట్ అవసరాలకు 5 టీఎంసీలు ఇవ్వాల్సి ఉండటంతో తీవ్రలోటు కనిపిస్తోందని,దీనికి ప్రత్యామ్నాయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆనాడు నిర్మించిన పురుషోత్తపట్నం ఎత్తి పోతల పథకం నుండి వచ్చే, 3,500క్యూసెక్కులలో పుష్కర, ఎల్‌ఎమ్‌సీ అవసరాలు పోనూ, 1,400 క్యూసెక్కుల నీటిని ఏలేరు రిజర్వాయర్‌కు పంపింగ్ చేసి,కిందకు విడుదల చేస్తున్నామని చెప్పారు. జూలై నెలలో గోదావరి ఇన్-ఫ్లో గత 75 ఏళ్ల చరిత్రలో ఎన్నడూ లేనంతగా 8 వేల నుండి 10 వేల క్యూసెక్కులకు పడిపోవడంవంటి ప్రతిబంధకాలు ఉన్నప్పటికీ, లభ్యమయ్యే ప్రతి చుక్క నీటిని భద్రంగా రైతుకు చేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.రైతులు పొదుపుగా నీటిని వాడుకుంటూ వంతుల వారీ విధానానికి సహకరించాలన్నారు. అలాగే ఇరిగే షన్, అగ్రికల్చర్, రెవెన్యూ శాఖలతో పాటు నీటి సంఘాలు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ రైతు నాయకులు ఈ సంకల్పానికి సహకరించాలని, వాతావరణ అనిశ్చితి పరిస్థితుల దృష్ట్యా, రైతులు ప్రతి ఎకరానికి కూడా క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రధాని పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లతో మంత్రుల సమీక్ష
- పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు

భోగాపురం/ విజయనగరం (చైతన్యరథం): విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు శనివారం ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేస్తున్నందున ఆయన పర్యటన ఏర్పాట్లపై ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లతో మంత్రులు గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు.

మంత్రులు మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్‌రెడ్డి, కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, గుమ్మిడి సంధ్యారాణి, వంగలపూడి అనిత, కందుల దుర్గేష్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రధాని సభకు భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ, భోజన, రవాణా ఏర్పాట్లపై ఇప్పటి వరకు చేపట్టిన చర్యలపై మంత్రులు చర్చించారు. భోజన ఏర్పాట్లు, ఆహార పంపిణీ వంటి అంశాలతో పాటు, ఫుడ్ పాయింట్‌లను నిర్ణయించి, ఆయా పాయింట్ లలో జరుగుతున్న ఏర్పాట్లపై నిశితంగా సమీక్షించారు.

ఈ సమావేశంలో మంత్రులతో పాటు పాల్గొన్న ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ముత్తుముల అశోక్ రెడ్డి, లోకం నాగ మాధవి, పుత్తా చైతన్యరెడ్డి, వేగేశ్న నరేంద్రవర్మ, విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు, మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఫుడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆర్టీఐ బాధ్యతల నుండి గంగాధర్ తొలగింపు

అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో 'సమాచార హక్కు చట్టం' (ఆర్టీఐ) వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న టి.గంగాధర్‌ను ఆ బాధ్యతల నుంచి తొలగించారు. గంగాధర్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ తరపున లేదా పార్టీ పేరుతో ఆయన చేసే ఎటువంటి విన్నపాలను గానీ, ప్రతిపాదనలను గానీ ఏ హోదాలోనూ పరిగణనలోకి తీసుకోవద్దని సంబంధిత ప్రభుత్వ సంస్థలు, విభాగాలన్నింటికీ తెలియజేస్తున్నామన్నారు.

# సొంత భూమికి ఆన్‌లైన్ కష్టాలు..

# వైసీపీ నాయకుల బెదిరింపులు

- తాతల కాలం ఆస్తి.. నకిలీ పత్రాలతో కబ్జాకు యత్నం
- నకిలీ పట్టా రద్దయినా ఆగని వైసీపీ నేతల దాష్టీకం
- రీ-సర్వే రికార్డుల్లో 'గోల్‌మాల్'.. మాయమైన వారసత్వ భూమి
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల వినతులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి కొలుసు పార్థసారథి, గుంటూరు డీసీఎంఎస్ చైర్మన్ వద్రాణం హరిబాబు



అమరావతి (చైతన్యరథం): వివిధ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రం నలుమూలల నుండి మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమానికి హాజరైన ప్రజల నుండి గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, గుంటూరు డీసీఎంఎస్ చైర్మన్ వద్రాణం హరిబాబు వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషిచేశారు.

తమ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకునేందుకు కొందరు వైసీపీ నేతలు చేస్తున్న ప్రయత్నాలను నిలువరించి తమకు న్యాయం చేయాలని ఏలూరు జిల్లా టి. నరసాపురం మండలం కేతవరం గ్రామానికి చెందిన గంటా బుజ్జిబాబు అభ్యర్థించారు. తమ గ్రామంలోని సర్వే నంబర్ 222/3 లో ఉన్న 2.68 ఎకరాల భూమిలో గత 45 సంవత్సరాలుగా తమ కుటుంబం జీడిమామిడి తోటను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తోందన్నారు. అయితే, ఈ భూమిని ఆక్రమించుకునే కుట్రతో స్థానిక వైసీపీ నాయకులు తమ అనుచరులను తోటలోకి పంపి చెట్లను ధ్వంసం చేస్తున్నారు. అంతేకాకుండా ఈ భూమిని తనకు 'ఆన్‌లైన్' చేయాలని అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ, వైసీపీ నాయకులు తహశీల్దార్‌పై ఒత్తిడి తెస్తూ ఆ ప్రక్రియను అడ్డుకుంటున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

వారసత్వంగా వచ్చిన తమ ఇంటిస్థలాన్ని నకిలీ పత్రాలతో కబ్జా చేసేందుకు యత్నిస్తున్న వారి నుంచి రక్షణ కల్పించాలని గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన జాన్ బీ విజ్ఞప్తి చేశారు. మంగళగిరి పట్టణంలోని ఇందిరా నగర్‌లో 266 గజాల ఇంటి స్థలం తమ నానమ్మ నుంచి అమ్మకు, అమ్మ నుంచి 2019లో తనకు రిజిస్ట్రేషన్ ద్వారా సంక్రమించిందన్నారు. ఆ స్థలానికి సంబంధించి రెగ్యులర్‌గా పన్నులు కూడా చెల్లిస్తున్నాం. సదరు స్థలంపై ఒక వ్యక్తి బినామీ పేర్లతో కోర్టులో దావా వేశారని, అయితే ఆ కేసులో తమకే అనుకూలంగా తీర్పు వచ్చింది. అయినప్పటికీ, ఇంకా బినామీ పేర్లతో నకిలీ పత్రాలు సృష్టించి తమను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. ఈ అక్రమాలపై ఇప్పటికే పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తమ స్థలంలో నిర్మించుకున్న కాంపౌండ్ గోడను ఆ వ్యక్తి అనుచరులు కూల్చివేసి, అక్కడ ఉన్న రాళ్లను కూడా ఎత్తుకెళ్లారు. అంతేకాకుండా, ఆ స్థలం వైపు వస్తే ప్రాణాలతో తీసేస్తామని బహిరంగంగా బెదిరిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

నకిలీ పట్టాలు సృష్టించి ఇబ్బంది పెడుతున్న వైసీపీ నాయకుల నుంచి తమ భూమికి రక్షణ కల్పించాలని ఏలూరు జిల్లా టి. నరసాపురం మండలం కేతవరం గ్రామానికి చెందిన బండి మల్లేశ్వరి విజ్ఞప్తి చేశారు. తమ గ్రామంలో 2004వ సంవత్సరంలో అప్పటి శాసనసభ్యులు ఘంటా మురళి హయాంలో తమతో పాటు నలుగురికి ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందన్నారు. అయితే, ఈ భూమిని కాజేయాలనే దురుద్దేశంతో ఇద్దరు వ్యక్తులు తమ భూమికి సంబంధించి తమ చెల్లెలి పేరు మీద నకిలీ పట్టా సృష్టించారు. దీనిపై ఆర్‌డీఓ కార్యాలయంలో, సీనియర్ సివిల్ కోర్టులో దావా వేయగా, సదరు నకిలీ పట్టాను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కోర్టు, అధికారుల నుంచి తమకే అనుకూల తీర్పు వచ్చినప్పటికీ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సదరు వ్యక్తులు తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ భూమి సాగు చేసుకోకుండా అడ్డుపడ్డారు. ప్రస్తుతం కూడా తాము భూమిలోకి వెళ్తుంటే, కొందరు వైసీపీ అనుచరులకు కత్తులు ఇచ్చి తమపైకి పంపుతూ ప్రాణ బెదిరింపులకు పాల్పడుతున్నారు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

రీ సర్వేలో దొర్లిన తప్పులు సరిదిద్ది తనకు న్యాయం చేయాలని అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం మండలం పులికల్లు గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తమ గ్రామంలో తమ కుటుంబ వారసత్వ సర్వే నంబర్లలో భూ విస్తీర్ణాన్ని తగ్గించి, సంబంధం లేని వ్యక్తులకు హక్కులు కల్పించారన్నారు. సర్వే నంబర్ 88/2, 88/12 లలో ఎలాంటి హక్కులు లేని అంజనమ్మ పేరుతో, రీ-సర్వే సమయంలో ఎల్పీఎం నంబర్ 2015 కింద 29 సెంట్లు నమోదైంది. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకోని అంజనమ్మ పేరుతో ఉన్న ఎల్పీఎం నంబర్ 2015ను తక్షణమే రద్దు చేసి, రికార్డులలో తన పేరును పునరుద్ధరించాలని కోరారు.

తరతరాలుగా నివాసం ఉంటున్న తమ భూములను 22 ఏ జాబితా నుంచి తొలగించి న్యాయం చేయాలని ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామానికి చెందిన నూరి సురేష్ విజ్ఞప్తి చేశారు. తమ గ్రామంలోని సర్వే నంబర్ 801/3 పరిధిలో తమ తాతలు, తండ్రుల కాలం నుండి సుమారు 18 ఎకరాల 14 సెంట్ల విస్తీర్ణంలో నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నామన్నారు. అయితే, ఈ విస్తీర్ణంలో కేవలం 17 సెంట్ల మేర దేవస్థానానికి సంబంధించిన భూమి ఉందనే కారణంతో, మొత్తం భూమిని రెవెన్యూ అధికారులు 22 ఏ (నిషేధిత భూముల) జాబితాలో చేర్చారు. ఈ 22 ఏ నమోదు వల్ల గ్రామంలోని 300 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. పిల్లల పెళ్ళిళ్లు చేయడం కోసం, తీవ్రమైన ఆరోగ్య అత్యవసర పరిస్థితులలో ఆసుపత్రి ఖర్చుల కోసం లేదా బ్యాంకుల నుంచి రుణాలు పొందేందుకు ఈ స్థలాలపై ఎలాంటి ఆర్థిక వెసులుబాటు దొరకడం లేదని తెలిపారు. రిజిస్ట్రేషన్లు కాకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నాం. దేవస్థానం భూమికి సంబంధించిన అంశాన్ని ప్రత్యేకంగా సరిచేసి, తరతరాలుగా నివాసముంటున్న పేద కుటుంబాల నివాస స్థలాలను 22 ఏ జాబితా నుంచి మినహాయించాలని కోరారు.

తమకు చెందిన స్థలాలను సర్వేలో గ్రామకంఠం భూముల్లో చేర్చారని, దానిని సరిచేసి తమకు న్యాయం చేయాలని వైఎస్ఆర్ కడప జిల్లా కమలాపురం మండలం వసంతపురం గ్రామానికి చెందిన గుజ్జుల సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గ్రామంలో తమకు చెందిన 703-2 (5 సెంట్లు), 703-3 (2 సెంట్లు) భూములను రికార్డుల్లో గ్రామకంఠంగా మార్చేశారు. అదే విధంగా సర్వే నంబరు 707లో ఉన్న 21 సెంట్లలో తమకు రావలసిన 7 సెంట్ల భూమి నుంచి తమ పేరును తొలగించి, వేరే వ్యక్తి పేరుతో మొత్తం 21 సెంట్లు ఆన్‌లైన్‌లో ఎక్కించారు. రీ-సర్వే తర్వాత అసలు భూమి లేని వ్యక్తులకు తమ భూముల పక్కన ఎల్పీఎం నంబర్లు కేటాయించారు. తగు చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

తాము సాగు చేసుకుంటున్న భూమికి అనుభవ ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని అన్నమయ్య జిల్లా గాలివీడుకు చెందిన కే. జలీల్ బాషా విజ్ఞప్తి చేశారు. తమ గ్రామంలో సర్వే నంబర్ 1004 లో మొత్తం 44 సెంట్ల భూమి ఉందన్నారు. అందులో 12 సెంట్లు ముక్కం హెచ్.ఎన్.ఎస్ (హైవే) రోడ్డు నిర్మాణానికి పోగా, మిగిలిన 32 సెంట్ల భూమిలో గత కొన్ని సంవత్సరాలుగా తామే పంటలు పండించుకుంటూ అనుభవంలో ఉన్నాం. సదరు భూమికి సంబంధించిన 'ఎంక్రోచ్‌మెంట్ స్కెచ్ ఇవ్వాలని దరఖాస్తు చేసుకుని 3 నెలలు గడుస్తున్నా అధికారులు ఇవ్వకుండా చుట్టూ తిప్పుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. తమ స్వాధీనం, అనుభవంలో ఉన్న భూమిని వేరే ఎవరి అనుభవంలోనే ఉన్నట్లు చూపుతూ తప్పుడు సమాచారంతో ఎండార్స్‌మెంట్లు ఇస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

వ్యాపారంలో తనకు చేదోడువాదోడుగా ఉంటున్న తన పెద్ద కుమారుడిని వలలో వేసుకుని పెళ్లి పేరుతో ఒక మహిళ మోసం చేసిందని, తమకు న్యాయం చేయాలని కడపకు చెందిన పాలేటిగాండ్ల బుజ్జి విజ్ఞప్తి చేశారు. తనపెద్ద కుమారుడు (30) నాలుగు నెలల క్రితం కడపలోని సుజుకి షోరూమ్‌లో కారు కొనుగోలు చేసి, మొదటి సర్వీసింగ్ కోసం వెళ్లిన సమయంలో అక్కడ పనిచేస్తున్న ఒక మహిళతో పరిచయం ఏర్పడిందన్నారు. ఆ పరిచయంతో మాయమాటలు చెప్పి, హనీట్రాప్ తరహాలో లోబరుచుకున్న సదరు మహిళ, కుటుంబ సభ్యులకు తెలియకుండా ఈ నెల 3వ తేదీన దేవునికడప వద్ద నా కుమారుడిని దొంగ పెళ్లి చేసుకుంది. అప్పటి నుండి అతడు ఆమె చెప్పినట్లే వింటూ ఆమె వద్దే ఉంటున్నాడు. వారం రోజుల క్రితం నచ్చజెప్పి కుమారుడిని ఇంటికి తీసుకొచ్చాం. సమాచారం తెలుసుకున్న కల్పన వెంటనే ఫోన్ చేసి "నువ్వు రాకపోతే నిద్రమాత్రలు మింగి చనిపోతాను" అని తీవ్రంగా బ్లాక్‌మెయిల్ చేసింది. ఆ భయంతో తన కుమారుడు ఆమె తెచ్చిన కారులోనే మళ్లీ వెళ్లిపోయాడు. తదనంతరం సదరు మహిళ నేపథ్యం గురించి విచారించగా, ఆమెకు ఇదివరకే వివాహమైనట్లు తేలింది. కేవలం తమ ఆస్తిని కాజేసేందుకే తమ కుమారుడిని నమ్మించి, మోసపూరితంగా వలలో వేసుకుంది. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

## మచిలీపట్నం పేరుతో జలాంతర్గామి విధ్వంసక నౌక హర్షణీయం

### - మంత్రి కొల్లు రవీంద్ర




అమరావతి (చైతన్యరథం): మచిలీపట్నం పేరుతో జలాంతర్గామి విధ్వంసక నౌక నిర్మాణంపై మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. బందరు ప్రజల ఆత్మగౌరవానికి జాతీయ స్థాయిలో గుర్తింపునిచ్చినందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

గేట్ వే ఆఫ్ అమరావతిగా నిర్మితమవుతున్న 'మచిలీపట్నం పోర్టు' పేరుతో కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ సంస్థ ఓ భారీ జలాంతర్గామి విధ్వంసక నౌకను నిర్మించడం హర్షణీయం.

భారత నౌకాదళం కోసం కేంద్రం నిర్మిస్తున్న ఎనిమిది జలాంతర్గామి విధ్వంసక నౌకలలో ఒకటి మచిలీపట్నం పేరుతో నిర్మించడం ఎంతో సంతోషకరం. ఈ నౌకను తూర్పు తీరంలో సముద్ర అంతర్భాగంలో నిఘా ఉంచేందుకు, జలాంతర్గాముల విధ్వంసానికి, తక్కువ శ్రేణి సముద్ర కార్యకలాపాలకు వినియోగించనున్నారు. మచిలీపట్నం పేరును జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా భారీ యుద్ధ నౌకను నిర్మించడం బందరు ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానన్నారు.

# డీఎస్సీపై లోకేష్ సవాల్‌కు జగన్ బెంగళూరు పరార్

- ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ఎద్దేవా
- పకడ్బందీగా, లోపరహితంగా మెగా డీఎస్సీ నియామకాలు
- తప్పుడు ఆరోపణలతో బురదజల్లుతున్న వైసీపీ
- విద్యారంగంలో మంత్రి లోకేష్ విప్లవాత్మక సంస్కరణలు



అమరావతి (చైతన్యరథం): డీఎస్సీ నిర్వహణపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్‌కు సమాధానం చెప్పే ధైర్యం లేక గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి బెంగళూరు పారిపోయారని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ అని తప్పుడు ప్రచారం చేస్తూ, విఫలమైన ర్యాలీలపై ట్వీట్లు చేయడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులను తీవ్రంగా దగా చేసిన ఏకైక ద్రోహి జగన్ మాత్రమేనని దుయ్యబట్టారు. 2019 ఎన్నికల్లో 2.30 లక్షల ఉద్యోగాలు, 23 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని, సీపీఎస్ రద్దు చేస్తామని నమ్మించి నిరుద్యోగులను, ఉపాధ్యాయులను ఘోరంగా దగా చేసిన చరిత్ర జగన్‌దేనని దుయ్యబట్టారు.

2024 ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందు వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన 6,100 పోస్టుల డీఎస్సీ నోటిఫికేషన్‌లో తప్పుల వలన అభ్యర్థులు కోర్టుకు వెళ్లడం వల్లే రద్దయిందని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. ఇది వైసీపీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకంతో మెగా డీఎస్సీకి శ్రీకారం చుట్టిందని తెలిపారు. వైసీపీ వేయించిన 200 పైచిలుకు కోర్టు కేసులను చట్టబద్ధంగా పరిష్కరిస్తూ, ఎస్సీ వర్గీకరణ ఆటంకాలను అధిగమించి కేవలం 146 రోజుల్లోనే పకడ్బందీగా నోటిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేశామని చెప్పారు. 16,347 పోస్టుల భర్తీ ప్రక్రియతో ఏకంగా 15,941 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు లభించాయని, నేడు వారంతా సంతోషంగా విధుల్లో చేరి జీతాలు పొందుతున్నారని వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలో నిర్వహించిన 15 డీఎస్సీలలో 11 డీఎస్సీలను నిర్వహించిన ఏకైక ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు.

### మంత్రి లోకేష్ విప్లవాత్మక సంస్కరణలు

విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చారని వేపాడ చిరంజీవి కొనియాడారు. మోడల్ స్కూల్స్, 'వన్ క్లాస్-వన్ టీచర్' విధానం, మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ప్రవేశపెట్టి విద్యా రంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారని చెప్పారు. విద్యారంగాన్ని రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఆర్భాటపు ప్రచారాలకు పోకుండా విదేశీ పర్యటనల ద్వారా గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టీసీఎస్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలను రాష్ట్రానికి రప్పించారన్నారు. అందుకు భిన్నంగా జగన్ తన ఐదేళ్ల పాలనలో ప్రచార పిచ్చితో చివరకు కోడిగుడ్లపైనా తన ఫోటోలు వేయించుకున్నారని, ఉపాధ్యాయులను మద్యం షాపుల వద్ద నిలబెట్టి అవమానించారని మండిపడ్డారు.

### బురదజల్లే యత్నమే..

డీఎస్సీ, క్రీడా కోటాపై వైసీపీ చేస్తున్న ఆరోపణలన్నీ కేవలం బురదజల్లే యత్నాల్లో భాగమేనని తోసిపుచ్చారు. ఒకే ప్రెస్ మీట్‌లో మెరిట్ లిస్టు లేదని చెబుతూనే, మరోపక్క అదే మెరిట్ లిస్టులోని మొదటి ర్యాంకర్ పేరు చదివిన జగన్‌కు కనీస అవగాహన కూడా లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ క్రీడా నిబంధనల ప్రకారం ఉన్న 65 ఆటలలో 40వ క్రీడ అయిన 'బ్రిడ్జ్ గేమ్'ను చేర్చామని, అయితే దీని ద్వారా ఏ ఒక్కరికీ డీఎస్సీలో ఉద్యోగం రాలేదు. పేకాటకు, బ్రిడ్జ్ గేమ్‌కు తేడా తెలియని వైసీపీ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. గోల్డ్ మెడలిస్ట్ దుర్గయ్య దరఖాస్తు సమయంలో సర్టిఫికెట్ జత చేయకపోవడం వల్లే ఉద్యోగం రాలేదని, హైకోర్టు కూడా అతనికి మొట్టికాయలు వేసిందని స్పష్టం చేశారు. రోశయ్య అనే వ్యక్తి ప్రలోభాలపై శాప్ ముందే హెచ్చరికలు జారీ చేసిందని వివరించారు. స్పోర్ట్స్ కోటాలో ఇచ్చిన 382 ఉద్యోగాలలో కమ్మ-9, రెడ్డి-10, కాపు-16, ఎస్సీ, ఎస్టీలకు అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగిందని, 2019లో వైసీపీ హయాంలో జీవో 74 ద్వారా పాఠశాల స్థాయి క్రీడాకారులకు నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగాలిచ్చిన చరిత్రను గుర్తుచేశారు. పేపర్ లీక్ ఆరోపణలు అబద్ధమని, ఆన్‌లైన్ విధానంలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించామని తెలిపారు.

# జగన్ బాటలోనే గొడ్డలి పార్టీ నేతల అరాచకాలు

- అధికారంపోయినా తగ్గని రౌడీయిజం, అక్రమ దందాలు
- దళిత వ్యాపారి కిడ్నాప్ దారుణం
- మాజీ ఎమ్మెల్యే ముస్తఫా, ఆయన కొడుకును వెంటనే అరెస్ట్ చేయాలి
- నేరస్థుడు సీదిరి అప్పలరాజుకు జగన్ పరామర్శ దేనికి సంకేతం
- ఏపీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి

అమరావతి (చైతన్యరథం): అధికారంలో ఉన్న ఐదేళ్లు ఏ విధంగా దోచుకో, పంచుకో, తినుకో అని విర్రవీగారో... ఈ రోజు అధికారం పోయినా వైసీపీ నాయకుల గొడ్డలి పోటు రౌడీయిజం, అహంకారం కొంచెం కూడా తగ్గలేదని ఏపీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి తీవ్రంగా మండిపడ్డారు. దళిత వ్యాపారిని కిడ్నాప్ చేయించి, దాడి చేసిన గుంటూరు ఈస్ట్ మాజీ వైసీపీ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, ఆయన కొడుకు బషీర్ తీరును ఎండగట్టారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. నూజివీడుకు చెందిన దళిత కుటుంబానికి చెందిన అభి అనే యువకుడు, వ్యాపారంలో భాగంగా లారీలో పొగాకు బేళ్లను తీసుకెళుతుంటే ముస్తఫా కుమారుడు బషీర్ అడ్డుకుని రౌడీయిజం చేయడం దారుణమని విమర్శించారు. ఒక దళిత యువకుడు సొంతంగా వ్యాపారం చేసుకుని ఎదగడం వైసీపీ నాయకులకు గిట్టడం లేదనడానికి ఈ ఘటన నిదర్శనం. అభిని, లారీ డ్రైవర్‌ను అడ్డగించి, తమ ప్రైవేట్ వసతి గృహానికి తీసుకెళ్లి దారుణంగా బెదిరించి దాడి చేశారు. 2019-24 మధ్య సాగిన 'రాజా రెడ్డి రాజ్యాంగం' అలవాట్లు ఇంకా పోలేదనడానికి ఇదే సాక్ష్యం. మూడు దాడులు, ఆరు కిడ్నాప్‌ల మాదిరిగా వైసీపీ నేతలు బరితెగిస్తున్నారు. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి, కనీసం ప్రతిపక్ష హోదాకూడా ఇవ్వకపోయినా జగన్‌మోహన్ రెడ్డికి, ఆయన పార్టీ నాయకులకు బుద్ధి రాలేదు. పార్టీ అధినేతగా ఉండి జగన్మోహన్‌రెడ్డి ఏం చేస్తున్నారు? గుడ్డి గుర్రానికి పళ్ళు తోముతున్నారా? అని శ్రీదేవి నిలదీశారు.

ఎన్డీఏ కూటమి పాలనలో చట్టానికి ఎవరూ చుట్టాలు కారు. ఘటన జరిగిన వెంటనే మన పోలీసులు తక్షణమే స్పందించి, అందులో ప్రమేయం ఉన్న ఐదుగురిని అరెస్ట్ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రజల ప్రాణాలకు, స్వేచ్ఛకు పరిపూర్ణ రక్షణ ఉంటుంది. తప్పు చేసిన వాడు ఎంతటి వాడైనా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. బాధితులకు ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ఇలాంటి రౌడీ మూకల ఆటలను అణిచివేస్తామని ఉండవల్లి శ్రీదేవి హెచ్చరించారు.

### జగన్ దారిలోనే..

వైఎస్సార్‌సీపీ హయాంలో'అధికారమే ఆయుధం... అరాచకమే ఆచరణ'గా పాలన సాగించారు. 'యథా రాజా తథా ప్రజ' అన్నట్లు జగన్మోహన్‌రెడ్డి వైఖరితోనే కింద ఉన్న క్యాడర్, నాయకులు కూడా నేరాలకు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఉండవల్లి శ్రీదేవి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో దాదాపు 59 వేల మంది దళితులపై దాడులు జర్గా, 191మంది దళితులు హత్యకు గురయ్యారు. మామగా అండగా ఉంటానంటూ ఎన్నికలు ముందు మాయ మాటలు చెప్పిన జగన్.. తీరా అధికారంలోకి వచ్చాక దళితులపైనే దమనకాండ సాగించారని విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి, డోర్ డెలివరీ చేసినా ఆయనకు జగన్ పక్కన పెట్టుకుని సన్మానాలు చేశారు. కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను తీవ్ర మానసిక, భౌతిక వేధింపులకు గురిచేసి ఆయన చావుకు కారణమయ్యారు. చీరాల కిరణ్, కావలి కరుణాకర్, అనిత రాణి, గుంటూరు బీటెక్ విద్యార్థిని రమ్య హత్యలు, పలమనేరు మిస్బా, నంద్యాల అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్యల వెనుక ఉన్నది వైసీపీ నాయకుల దౌర్జన్యాలే. సొంత బాబాయి వివేకానంద రెడ్డిని దారుణంగా నరికి చంపారని, మెదడు బయటకు వచ్చేలా దారుణానికి ఒడిగట్టారని జగన్ సొంత చెల్లి షర్మిల బహిరంగంగా చెప్పలేదా అని శ్రీదేవి ప్రశ్నించారు.

### నేరస్థులకు పరామర్శలా?

మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతికి కారణమైన తన కొడుకు ఆరవ్ వర్మని కాపాడటానికి తన అనుచరుడు సిద్ధార్థ్‌ను బలిపశువును చేశారని, పోలీసులను బెదిరిస్తూ తీవ్ర హంగామా సృష్టించారని విమర్శించారు. తప్పుడు సాక్ష్యాలతో నిందితులను తారుమారు చేసిన కేసులో అరెస్టయిన అప్పలరాజును పరామర్శించేందుకు జగన్‌రెడ్డి జైలుకు వెళ్లటం దేనికి సంకేతం. గతంలో జగన్మోహన్‌రెడ్డి కాన్వాయ్ కారు కింద పడి సింగయ్య అనే వ్యక్తి నడిరోడ్డుపై పడిపోతే... కనీసం ఆస్పత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేయకుండా, పక్కకు నెట్టేసి వెళ్ళిపోయిన ఘనత వైసీపీ నాయకత్వానిది. నేడు సీదిరి



అప్పలరాజు కొడుకు ఆరవ్ వర్మ కారు ప్రమాదంలో ఇద్దరు పిల్లల తండ్రి, గొర్రెల కాపరి అయిన దానయ్యను ఢీకొడితే, ఆయన చావుబతుకుల మధ్య కొట్లాడుతుంటే... ఆయనను రోడ్డుపైనే వదిలేసి, తన కొడుక్కి మాత్రం ఫస్ట్ ఎయిడ్ ఇప్పించి కేసును వేరే వ్యక్తి(సిద్ధార్థ్) మీదికినెట్టేసి దర్జాగా నాటకాలు ఆడారు. అదేవిధంగా ఇంతకుముందు మరియమ్మ హత్య కేసులో మూలకారకుడైన నందిగాం సురేష్‌ను "ది గ్రేట్ నందిగాం సురేష్" అని సంబోధిస్తూ వైసీపీ నాయకత్వం నేరస్తులను వెనుకేసుకొచ్చిందని ఆరోపించారు. హత్యలు, కిడ్నాప్‌లు, దాడులు చేసే సంస్కృతి ఉన్నందుకే ప్రజలు వైసీపీని'గొడ్డలి పార్టీ'అని పిలుస్తున్నారు. ఈ దౌర్జన్యాలు, ఫ్యాక్షన్ రాజకీయాలన్నింటినీ గమనించే ప్రజలు వైసీపీకి సరైన గుణపాఠం చెప్పారని స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో చట్టం అందరికీ సమానమేనని, నేరం చేసిన వారు ఎంతటి వారైనా వదిలేదే లేదని, ప్రజల ప్రాణాలకు, స్వేచ్ఛకు తమ ప్రభుత్వం సంపూర్ణ రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. ఒక కొడుకు ఎలా ఉండకూడదో, ఒక అన్న ఎలా ఉండకూడదో, ఒక నాయకుడు ఎలా ఉండకూడదో చెప్పడానికి జగన్మోహన్‌రెడ్డి ఒక కేస్ స్టడీ. ఒక రాజకీయ నాయకుడు ఎంత అరాచకంగా మారకూడదో చెప్పడానికి జగన్ జీవితమే ఒక ఉదాహరణ అని శ్రీదేవి అన్నారు.

### అంతులేని ముస్తఫా అక్రమాలు

గుంటూరు ఈస్ట్ వైసీపీ మాజీఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా అక్రమాలు, ఆయన కుటుంబ ఫ్యాక్షన్ రాజకీయాలు తాజా కిడ్నాప్‌తో బయటపడ్డాయి. తాడికొండవాసిగా ముస్తఫా గత చరిత్ర, ఆయన ఎదుగుదల వెనుకఉన్న అక్రమార్జనల గురించి తనకు మొత్తం తెలుసునని ఉండవల్లి శ్రీదేవి ధ్వజమెత్తారు. ఒకప్పుడు తాడికొండలో ఐస్‌ఫ్రూట్స్ అమ్ముకునే వ్యక్తిగా జీవితం ప్రారంభించిన ముస్తఫా, ఆ తర్వాత సర్పంచ్‌గా, ఎమ్మెల్యేగా మారి ఏ విధంగా అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారో ప్రజలందరికీ తెలుసు. ఆయన తయారుచేసే హెర్బల్ ఆయిల్స్, సోప్స్‌లో ప్రమాదకర రసాయనాలు, సింథటిక్ మెటీరియల్స్ వాడటం వల్ల గుంటూరులో చాలా మందికి స్కిన్ అలర్జీలు వచ్చి,జుట్టు ఊడిపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రజల ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టి అక్రమంగా కోట్లు సంపాదించారు. ముస్తఫా అక్రమార్జన, హవాలా వ్యాపారాలపై ఆయన సోదరుడు కర్ము, అల్లుడు షబ్బీర్ ఇళ్ళు, ఆఫీసులపై ఐటీ దాడులు జరిగిన విషయం వాస్తవం కాదా? అక్రమ సంపాదనలో తాడేపల్లి ప్యాలెస్‌కు వాటాలు పంపిణీ చేసి, కేసుల నుంచి తప్పించుకోవడానికే తన కుమార్తె నూరి ఫాతిమాకి టికెట్ ఇప్పించి సుద్దపూసలా మాట్లాడారు. ఒకవేళ తమ అక్రమాలు బయటపడితే అమెరికా పారిపోవడానికి ఆయన కుమార్తె,అల్లుడు గ్రీన్ కార్డ్ కూడా సిద్ధం చేసుకున్నారు. ప్లాన్'ఏ',ప్లాన్ 'బి'లతో ప్రజలను మోసం చేయడమే వీరి నైజం. నూజివీడుకు చెందిన దళితుడైన అభి అనే యువకుడు, సూరిబాబు కుటుంబం వ్యాపారం చేసుకుంటుంటే ఓర్చుకోలేక ముస్తఫా కొడుకు బషీర్, అల్లుడు షబ్బీర్, తమ్ముడు కర్ము కలిసి కిడ్నాప్‌నకు పాల్పడ్డారు. వ్యాపార లావాదేవీలు ఉంటే కోర్టులు, పోలీస్ స్టేషన్లకు వెళ్లాలి తప్ప, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ప్రైవేట్ వసతి గృహంలో పెట్టి దాడులుచేస్తారా? ముస్తఫా స్వయంగా పోలీసులకు ఫోన్‌చేసి బెదిరించిన కాల్‌రికార్డులు కూడా ఉన్నాయి. వైసీపీ హయాంలో అలవాటైన రౌడీయిజం, బెదిరింపులను ఇంకా వీడలేదు. దళిత యువకుడిపై దాడి చేసి, కిడ్నాప్‌నకు కుట్ర పన్నిన సూత్రధారులు మహమ్మద్ ముస్తఫా, ఆయన కుమారుడు బషీర్‌లపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ సహా కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేసి, వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో చట్ట నిబంధనలు కఠినంగా అమలవుతాయని, ఫాస్ట్ ట్రాక్‌లో బాధితులకు న్యాయం చేస్తారని, ఎంతటి వారైనా సరే రౌడీయిజం చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

అదే విధంగా గుంటూరులో వైసీపీ ఎమ్మెల్సీ అనుచరుల తీరు ఎంత దిగజారిపోయిందంటే... ఎక్కడైనా శుభకార్యాల్లో వస్తువులు, బంగారు గొలుసులు పోతే "ఎమ్మెల్సీ అనుచరులు ఎవరైనా వచ్చారా చూడండి" అని ప్రజలు భయపడే పరిస్థితి తీసుకొచ్చారు. కార్లలో వెళ్తూ పక్కనే ఉన్న మేకలు, గొర్రెలను ఎత్తుకెళ్లే వీధి రౌడీల స్థాయికి దిగజారి ప్రవర్తించడం వైసీపీ సంస్కృతికి అద్దం పడుతోంది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో పోలీసులు అత్యంత వేగంగా, పారదర్శకంగా పనిచేస్తూ ప్రతి ఒక్కరికీ న్యాయం అందిస్తారని ఉండవల్లి శ్రీదేవి స్పష్టం చేశారు.



# భోగాపురం... ఉత్తరాంధ్ర ఆకాశ ద్వారం

### ఎర్ర బస్సు నుంచి ఎయిర్ బస్ దాకా - భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం

### ఉత్తరాంధ్ర ఉజ్వల భవిష్యత్తుకు నాంది- ప్రధాని మోదీ చేతులమీదుగా రేపు జాతికి అంకితం

రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం సాకారమవుతోంది. భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని రేపు భారత ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదు.. ఉత్తరాంధ్ర భవిష్యత్తుకు దిక్సూచి. విశాఖ కేంద్రంగా పెద్ద ఎత్తున వెలసిన ఐటీ పార్కులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, డేటా సెంటర్లతో ఈ ప్రాంత ముఖచిత్రం ఇప్పుడిప్పుడే మారుతోంది. ఇప్పుడు కొత్తగా అందుబాటులోకి వస్తున్న విమానాశ్రయం ఈ ప్రాంత అభివృద్ధికి మరింత చోదక శక్తిలా పని చేస్తుంది.

## టీడీపీ హయాంలోనే భూ సేకరణ

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో గ్రోత్ ఇంజిన్ మారనున్న భోగాపురం విమానాశ్రయం నిర్మాణంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం, ఇప్పటి ఎన్డీయే కూటమి కృషిని ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ మరిచిపోరు. నిజానికి విశాఖలో ఓ విమానాశ్రయం ఉన్నప్పటికీ అది ఇండియన్ నేవీ ఆధీనంలో ఉంది. దీంతో రన్‌వే విస్తరణ, అంతర్జాతీయ విమాన రాకపోకలపై ఆంక్షలు... ఇలా అనేక అడ్డంకులు కలుగుతున్నాయి. అందుకే ఉత్తరాంధ్రలో సొంత విమానాశ్రయ నిర్మాణం అవసరంగా మారింది. రాష్ట్ర విభజన అనంతరం సీఎంగా ఉన్న నారా చంద్రబాబునాయుడు దూర దృష్టితో 2015లో భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి అంకురార్పణ చేశారు. జీవో నెం.63 జారీ చేసి విమానాశ్రయ నిర్మాణానికి ప్రత్యేక సంస్థ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత సైటు గుర్తింపు నుంచి పర్యావరణ అనుమతులు తీసుకురావడం వరకు చకచకా చేశారు. 2016లో జీవో నెం.64 జారీ చేసి రైతులకు పెద్ద ఎత్తున పరిహారం ఇప్పించారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా సుమారు 2,502 ఎకరాలు భూ సమీకరణ చేయడం చారిత్రాత్మక విజయం. చివరికి అన్ని అడ్డంకులను అధిగమించి 2019 ఫిబ్రవరి 14న విమానాశ్రయ నిర్మాణ పనులకు చంద్రబాబునాయుడు భూమి పూజ చేశారు.




## విమానాశ్రయ భూములపై జగన్ కత్తెర

అనంతరం జరిగిన ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం కావడంతో విమానాశ్రయ అభివృద్ధి పనులు మందగించాయి. అంతే కాకుండా 500 ఎకరాల భూమిని తగ్గించి ఉత్తరాంధ్ర ప్రజల ఆశలపై నీళ్లు చల్లారు. ఐదేళ్ల నిర్లక్ష్యంతో ఈ ప్రాంతం అడవిని తలపించేలా చేశారు. ఆ తర్వాత ఎన్నికలు దగ్గర పడటంతో 2023 మే 3న జగన్ మరలా భూమి పూజకు సిద్ధమయ్యారు. 2014-19 మధ్య ఎయిర్ పోర్టు భూసేకరణపై టీడీపీ ప్రభుత్వం రూ.750 కోట్లు ఖర్చు చేస్తే 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.203 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందంటే విమానాశ్రయ నిర్మాణంపై వైసీపీ చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు. సరిగ్గా ఏడాది తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పనులు మళ్లీ పురుడుపోసుకున్నాయి. కేంద్ర ప్రభుత్వ సాయంతో నిర్మాణ పనులు పరుగులు పెట్టించి ఇవాళ పూర్తి చేశారు. ఈ ఏడాది జనవరి 4న ఎయిర్‌బస్ ఎ320 విమానంతో ట్రయల్ రన్ పూర్తి చేశారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు ఎంతో ఉదారంగా 150 ఎకరాల భూమి ఇవ్వడానికి ముందుకు రాగా.. జీఎంఆర్, మాన్సాస్ సంస్థలు సంయుక్తంగా ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీని నిర్మిస్తుండటం అభినందనీయం.

కరెంట్ అనాలిసిస్

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

ఎన్.నీలం నాయుడు, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

## ఎర్ర బస్సే రాని ఊరికి ఎయిర్ బస్

2014-19 మధ్య ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి భోగాపురం విమానాశ్రయానికి అడుగడుగునా అడ్డుపడ్డారు. భూములు ఇచ్చిన రైతుల వద్దకు వెళ్లి ఎర్రబస్సు రాని ఊరికి ఎయిర్ బస్సు అవసరమా అని హేళనగా మాట్లాడి ఉత్తరాంధ్రుల మనోభావాలను దెబ్బతీశారు. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా సంపాదించిన 150 ఎకరాలు ఎక్కడ కోల్పోతానని రైతుల భూములు ఇవ్వకుండా అడ్డుపడ్డారు. తీరా అధికారంలో వచ్చిన తర్వాత నాలుగేళ్లు ఈ వైపే కన్నెత్తిచూడని జగన్.. ఎన్నికల స్ట్రాటజీలో భాగంగా 2023లో శంకుస్థాపన చేసి మమ అనిపించారు. అంతే కాకుండా సుమారు 500 ఎకరాలను రియల్ స్టేట్ వ్యాపారం కోసం సొంత నాయకులకు కట్టబెట్టాడు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ భూములను వెనక్కి తీసుకుని అభివృద్ధి పనులను పరుగులు పెట్టించి నేడు ప్రారంభానికి సిద్ధం చేసింది.

ఇన్ని అవాంతరాల నడుమ నిర్మాణం పూర్తి చేసుకున్న విమానాశ్రయం శనివారం ప్రధాని నరేంద్రమోదీ చేతులమీదుగా ప్రారంభం కానుంది. విశాఖ నగరానికి 45 కి.మీ., విజయనగరానికి కేవలం 20 కి.మీ. దూరంలో కలకత్తా-చెన్నై జాతీయ రహదారి(ఎన్‌హెచ్-16)కి, అటు తీర ప్రాంతానికి దగ్గరగా ఉన్న ఈ విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర రూపు రేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. విశాఖ నుంచి శ్రీకాకుళం వరకు ఎకో సిస్టమ్ అభివృద్ధి చెంది పెద్ద ఎత్తున రెస్టారెంట్లు, హోటళ్లు రానున్నాయి. తాపీలు, పలుగు, గడ్డపారతో పక్క రాష్ట్రాలకు పెద్ద ఎత్తున వెళ్లే కూలీలకు ఇక్కడే పని దొరుకుతుంది. భూమి ధరలకు రెక్కలు వచ్చి రైతుల ఆశలు చిగురిస్తాయి. పెట్టుబడిదారుల కన్ను ఈ ప్రాంతంపై పడి అనేక పరిశ్రమలకు అడ్డగా మారుతుంది. దీంతో యువతకు ఇక్కడే పెద్ద ఎత్తున ఉపాధి దొరికి వలసలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది.








# కూటమి ప్రభుత్వంతోనే అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం

- రోడ్లెక్కి సాధించేది శూన్యం
- తప్పుడు మాటలు విని ధర్నాలు, ఆందోళనలు వద్దు
- తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జీ అనంతలక్ష్మి



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనంతలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి యూనియన్ తరపున ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో హౌస్ మ్యాపింగ్‌లో అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేయడం వల్ల ఐదేళ్లపాటు అంగన్‌వాడీ కుటుంబాలు ఏ సంక్షేమ పథకానికి నోచుకోక తీవ్రంగా నష్టపోయాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.10,000, పట్టణ ప్రాంతాల్లో రూ.12,000 ఆదాయ పరిమితి నిబంధన వల్ల ఎంతోమందికి సంక్షేమ పథకాలు అందలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా యూనియన్ తరపున దఫదఫాలుగా ముఖ్యమంత్రిని, విద్యాశాఖ మంత్రిని కలిసి అంగన్‌వాడీల ఆవేదనను వివరించాం. ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు కూడా సంక్షేమ పథకాలను అందించాలని విన్నవించాం. మా వినతిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, ఈరోజు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా అంగన్‌వాడీలందరికీ సంక్షేమ పథకాలు వర్తించేలా నిర్ణయం తీసుకున్నారు. కొన్ని పెద్ద సంఘాలు అని చెప్పుకునే నాయకులు సంక్షేమ పథకాలు వస్తే జీతాలు పెరగవంటూ అంగన్‌వాడీలను తప్పుదోవ పట్టించారు. జిల్లాల్లో మేము సమావేశాలు పెట్టినప్పుడు మాపై గొడవలకు దిగి, ఆందోళనల బాట పట్టించారు. జీతాల పెంపు పేరుతో సంక్షేమ పథకాలను వద్దని చెప్పడం వల్ల అంగన్‌వాడీలకు ఎంత పెద్ద నష్టం జరుగుతుందో ఆ సంఘాల నాయకులు ఇప్పటికైనా ఆలోచించాలి. స్వప్రయోజనాల కోసం సాధారణ అంగన్‌వాడీలను రోడ్డుక్కించిన వారు ఈ రోజు లబ్ధి పొందుతున్న అంగన్‌వాడీలకు ఏమని సమాధానం చెప్తారు? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే అంగన్‌వాడీల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోంది. ఇప్పటికే మట్టి ఖర్చుల (అంత్యక్రియల నిర్వహణ) జీవో విడుదల చేయడం, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మినీ అంగన్‌వాడీల సమస్యపై సానుకూలంగా స్పందించడం ఇందుకు నిదర్శనం. అంగన్‌వాడీ ఉద్యోగులకు సంబంధించిన ప్రతి సమస్యను అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వరుసగా పరిష్కరించుకోవడానికి తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జి. అనంతలక్ష్మి స్పష్టం చేశారు.

### గ్రాట్యుటీతో ఆర్థిక భరోసా

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా, మెయిన్ అంగన్‌వాడీలుగా మారిన సెంటర్లలో కొత్తగా ఆయా (హెల్పర్) పోస్టులను కూడా మంజూరు చేసి భర్తీ చేస్తోంది. గ్రాట్యుటీకి సంబంధించి స్పష్టమైన జీవో ఇవ్వడమే కాకుండా, దానికి బడ్జెట్ కేటాయించి నిధులను సైతం విడుదల చేశారు. 2025 తర్వాత రిటైర్ అయ్యే ప్రతి ఒక్కరికీ ఇది వర్తిస్తుంది. గతంలో రిటైర్ అయినప్పుడు నామమాత్రపు మొత్తంతో బయటకు వెళ్లాల్సి వచ్చేది. కానీ ఈ రోజు సీనియారిటీ ఆధారంగా దాదాపు రూ.2,80,000 వరకు గ్రాట్యుటీ సొమ్ము అందుకుంటూ గౌరవప్రదంగా రిటైర్ అవుతున్నారు. ఇది అంగన్‌వాడీలకు దక్కిన నిజమైన ఆర్థిక భరోసా. గతంలో యాప్స్ వాడటం, డిజిటల్ వర్క్ చేయడం ఫోన్ల సమస్యల వల్ల చాలా ఇబ్బందిగా ఉండేది. కానీ ఇప్పుడు ప్రభుత్వం ఆధునిక 5 జీ ఫోన్లను అందజేయడంతో పని వేగంగా, సులభంగా జరుగుతోంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులను సైతం గణనీయంగా మెరుగుపరిచారు. రోడ్లెక్కి ఆందోళనలు చేస్తేనే సమస్యలు తీరుతాయని కొందరు నాయకులు అంగన్‌వాడీలను తప్పుదోవ పట్టిస్తున్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సాధించిన ఈ మార్పులన్నీ రోడ్డెక్కినందువల్ల కాలేదు, తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ చొరవతో, ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను నేరుగా తీసుకెళ్లడం వల్లే సాధ్యమయ్యాయి. తల్లికి వందనం పథకం వర్తింపు వెనుక కూడా మా యూనియన్ సుదీర్ఘ పోరాటం, కృషి ఉన్నాయి. అంగన్‌వాడీ వర్కర్లకు, ప్రభుత్వానికి మధ్య ఒక బలమైన వారధిలా తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ పనిచేస్తోందని, రాబోయే రోజుల్లో కూడా మిగిలిన ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అనంతలక్ష్మి తెలిపారు.

### మాట నిలబెట్టుకున్న నాయకుడు చంద్రబాబు

మా పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు అంగన్‌వాడీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం వల్లే ప్రతి సమస్యకు పరిష్కారం లభించింది. రోడ్లెక్కడం వల్లనో, సమ్మెల పేరుతో జీతాల్లో కోత విధించుకోవటం వల్లనో ఈ జీవోలు రాలేదు. 2000వ సంవత్సరం నుంచి కొన్ని సంఘాలు అవే డిమాండ్లతో రోడ్డెక్కినా ఒక్క డిమాండ్ కూడా నెరవేరలేదనే విషయాన్ని అంగన్‌వాడీ అక్కాచెల్లెళ్లు ఆలోచించాలి. గతంలో అంగన్‌వాడీల జీతాలను రూ.4,200 నుంచి రూ.7,000కి, ఆ తర్వాత రూ. 10,500కి పెంచింది నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వమే. ఆనాడు జీతాలు పెరిగినప్పుడు 'రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు పోతాయేమో' అని టీచర్లు భయపడితే... 'మీకేమీ కాకుండా నేను చూసుకుంటాను' అని మాట ఇచ్చి నిలబెట్టుకున్న నాయకుడు ఆయన. ఆ మాట ప్రకారమే సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అందించారు. గతంలో జీతాలు పెరిగింది కూడా తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ నాయకత్వం ముఖ్యమంత్రిని కలవడం వల్లే తప్ప, రోడ్లమీదకి రావడం వల్ల కాదు. ఇప్పుడు కూడా జీతాల పెంపుతో సహా మిగిలిన సమస్యలపై త్వరలోనే శుభవార్త వింటాం. మేము ఇప్పటికే పలుమార్లు ముఖ్యమంత్రిని కలిసి స్పష్టమైన విజ్ఞప్తులు అందించాం. ఎవరివో తప్పుడు మాటలు నమ్మి ధర్నాలు, ఆందోళనల బాట పట్టి కష్టపడి సంపాదించుకునే జీతాలకు కట్ చేయించుకోవద్దు. ప్రజల్లో అంగన్‌వాడీల గౌరవాన్ని తగ్గించుకోవద్దు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో మాట్లాడి మార్గం సుగమం చేసే బాధ్యత తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ తీసుకుంటుందని అనంతలక్ష్మి స్పష్టం చేశారు.

# అంగన్వాడీల అభ్యుదయానికి కూటమి ప్రభుత్వ అండ

- తప్పుదారి పట్టిస్తున్న కొన్ని సంఘాలు
- రాజకీయం కోసమే నేడు ధర్నాలకు పిలుపు
- సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ప్రభుత్వం
- సీఎం చంద్రబాబు హయాంలోనే న్యాయం
- తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లి లక్ష్మీ నరసమ్మ



అమరావతి (చైతన్యరథం): యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు 'తల్లికి వందనం' పథకంతో పాటు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లి లక్ష్మీ నరసమ్మ హర్షం వ్యక్తం చేశారు. గతంలో మంత్రి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర సందర్భంగా తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ తరఫున అంగన్‌వాడీల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లాం.. ఆనాడు అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు వర్తింపజేసి న్యాయం చేస్తామని ఆయన ఇచ్చిన హామీని ఈ రోజు ఆచరణలో చూపించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. 'తల్లికి వందనం' పథకంతో పాటు ఇతర సంక్షేమ పథకాలను కూడా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు వర్తింపజేస్తూ జీవో జారీ చేయడం అంగన్‌వాడీ కుటుంబాల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అంగన్‌వాడీల దశాబ్దాల కష్టాలను గుర్తించి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్‌కి మా యూనియన్ తరపున, రాష్ట్రంలో ఉన్న అంగన్‌వాడీ సోదరీమణులందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం. గతంలో కేవలం 33,000 మందికి మాత్రమే సంక్షేమ పథకాలు అందుతుండగా, మా యూనియన్ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులను కలిసి చేసిన నిరంతర రిప్రజెంటేషన్ల వల్ల నేడు అదనంగా మరో 17,000 మంది అంగన్‌వాడీలకు లబ్ధి చేకూరనుంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే అంగన్‌వాడీల వేతనం రూ.11,500 మాత్రమే. కానీ, గత ప్రభుత్వం నిరంకుశంగా అంగన్‌వాడీలను 'ప్రభుత్వ ఉద్యోగులు'గా హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో నమోదు చేయడంతో బీపీఎల్ పరిధిలోని పేద అంగన్‌వాడీలు పథకాలకు అనర్హులుగా మిగిలిపోయారు. ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చిన జీవో ఆ అన్యాయానికి సరైన సమాధానం ఇచ్చింది. పెద్ద సంఘాలమని చెప్పుకునే కొందరు నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలు, ఉనికి కోసం అంగన్‌వాడీలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ప్రభుత్వ విధులను నిరంతరం వ్యతిరేకించాలని చెబుతూ కార్యకర్తలను సమాజంలో పలుచన చేస్తున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలంతా ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నాం. ఇటీవల మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో జరిగిన చర్చల్లో కొన్ని సంఘాల నాయకులు "మాకు సంక్షేమ పథకాలు వద్దు, జీతాలే ముఖ్యం" అని చెప్పారు. కానీ మేము మాత్రం తొలినుంచీ "మాకు సంక్షేమ పథకాలు కావాలి... దాంతో పాటు వేతన పెంపుదల కూడా జరగాలి" అనే స్పష్టమైన మాటకే కట్టుబడి ఉన్నాం. అదే మాటపై నిలబడి ఈ రోజు సంక్షేమ పథకాలను సాధించుకున్నాం. ఉత్తర్వులు జారీ చేయడమే కాకుండా, అంగన్‌వాడీల వేతన పెంపు అంశం కూడా ముఖ్యమంత్రి దృష్టికి ఉంది. అంగన్‌వాడీలకు మేలు చేయడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. ప్రతి కార్యకర్త ఈ సత్యాన్ని గ్రహించాలని లక్ష్మీ నరసమ్మ కోరారు.

### ధర్నాల పేరుతో రాజకీయం

రోడ్డెక్కి ధర్నాలు చేస్తేనే సమస్యలు తీరతాయనుకుంటే, గత ప్రభుత్వంలో 5 ఏళ్లపాటు పెద్ద సంఘాలు సాధించిందేమిటి? 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె అని చెప్పుకుంటున్న నాయకులను మేము సూటిగా అడుగుతున్నాం. ఏ ఒక్క హామీ నెరవేరిందని రాత్రికి రాత్రే టెంట్లు ఎత్తేశారు? ఆనాడు నిరంకుశంగా 'ఎస్మా' ప్రయోగించి ఉద్యోగాలు తీసేస్తామని బెదిరించినా నోరు మెదపని వారు... నేడు ధర్నాల పేరుతో రాజకీయం చేస్తున్నారు. కూటమి నాయకులు అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీలకు మంచి చేస్తామని చెప్పిన మాటపై కట్టుబడి ఉన్నారు. అందులో భాగంగానే మట్టి ఖర్చులకు సంబంధించిన జీవో, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ జీవో, మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చడం, అంగన్‌వాడీ కేంద్రాల మౌలిక వసతుల అభివృద్ధి వంటి నిర్ణయాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టో రూపకల్పన సమయంలో చంద్రబాబుని కలిసి "మా వేతనాలు పెంచాలని మేనిఫెస్టోలో పెట్టండి" అని అడిగే ధైర్యం ఈ పెద్ద సంఘాలు ఎందుకు చేయలేకపోయాయి? గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రిని కనీసం కలవలేకపోయిన వీరు, నేడు మేము సీఎం దగ్గరకు వెళ్లి మాట్లాడదాం అని ఎన్నిసార్లు కోరినా కలిసి రావడానికి దాటవేస్తున్నారని లక్ష్మీ నరసమ్మ తప్పుబట్టారు.

### స్వార్థ రాజకీయాలకు బలికావొద్దు

లెఫ్ట్ పార్టీలు పాలించిన రాష్ట్రాల్లో అంగన్‌వాడీలకు రూ.26,000 జీతం ఎందుకు ఇప్పించలేకపోయారో సమాధానం చెప్పాలి. 35 ఏళ్లపాటు కమ్యూనిస్టులు పాలించిన వెస్ట్ బెంగాల్‌లోనే కాదు, కేరళలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే వేతనాలు పెరిగాయి. మీరు పరిపాలించే రాష్ట్రాల్లోనే సమస్యలు పరిష్కరించలేనివారు, ఇక్కడ అంగన్‌వాడీలను రోడ్లపైకి తెచ్చి ఏం సాధిద్దామని చూస్తున్నారు? రోడ్డెక్కితేనే సమస్యలు తీరవు... ప్రభుత్వంతో చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమవుతుంది. ముఖ్యమంత్రి దగ్గరకు వస్తే మేము స్వయంగా తీసుకెళ్తాం అని చెబుతున్నా ఈ సంఘాల నాయకులు దాటవేస్తున్నారు. బయట మాత్రం "సీఎం, మంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదు" అని అబద్ధాలు చెప్తూ, జులై 31న ధర్నాలకు పిలుపివ్వడం సిగ్గుచేటు. అంగన్‌వాడీ కార్యకర్తలను రెచ్చగొట్టి రోడ్లపై కూర్చోబెట్టడం, తద్వారా వారి జీతాల్లో కోతలు పడేలా చేయడం, కొత్త యాప్‌ల నిబంధనలు తెప్పించడం తప్ప ఈ పెద్ద సంఘాలు సాధించిందేమీ లేదు. గతంలో నిర్వహించిన 42 రోజుల సమ్మె వల్ల కార్యకర్తలకు ఏం మేలు జరిగిందో నాయకులు సూటిగా సమాధానం చెప్పాలి. అంగన్‌వాడీల సంక్షేమం, అభివృద్ధి ఒక్క నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మన సమస్యల పట్ల అత్యంత సానుకూలంగా ఉన్నారు. వేతన పెంపు అంశాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోంది, త్వరలోనే శుభవార్త వస్తుంది. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొని మీ జీతాలు, ఉద్యోగాలు ప్రమాదంలో పడేసుకోవద్దు. విపక్ష నాయకుల స్వార్థ రాజకీయాలకు బలికావద్దు. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటూ మన యూనియన్‌ను బలోపేతం చేయాలని కోరుతున్నామని లక్ష్మీ నరసమ్మ అన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తిచేసుకున్న ఈ సందర్భంగా ప్రజల్లో ఒక స్పష్టమైన భావన కనిపిస్తోంది. కొన్ని స్థానిక సమస్యలు ఉన్నప్పటికీ రాష్ట్రం సరైన దిశలో పయనిస్తోందనే విశ్వాసం పెరిగింది. "మా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుంది... ప్రభుత్వం మా గురించి ఆలోచిస్తోంది..." అనే నమ్మకం ప్రజల్లో బలపడింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచీ పేదవాడికి సొంతింటి కలను నిజం చేయడాన్ని సామాజిక బాధ్యతగా భావించింది. ఎన్టీఆర్ పక్కా గృహాల ఉద్యమంతో ప్రారంభమైన ఆ సంకల్పాన్ని చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నేటి అవసరాలకు అనుగుణంగా మరింత విస్తరించింది.

ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదు... అది ఒక కుటుంబానికి భద్రత, గౌరవం, భవిష్యత్తు. అదే లక్ష్యంతో ప్రభుత్వం రెండేళ్లుగా నిరంతరంగా పనిచేస్తోంది.

2 ఏళ్ల నమ్మకం
అభివృద్ధి, సంక్షేమం

# పేదల సొంతింటి కల సాకారం


దేశంలో పేదలకు స్లాబ్ ఇళ్ల నిర్మాణానికి నాంది పలికింది ఎన్టీఆర్ ప్రభుత్వం. ఆ సంక్షేమ తత్వాన్నే కొనసాగిస్తూ 2014–19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం ఎన్టీఆర్ హౌసింగ్ ద్వారా లక్షలాది కుటుంబాలకు గృహాలు నిర్మించింది. ఆ కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో 10 లక్షల ఇళ్లకు అనుమతులు ఇచ్చి 8.04 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసింది. కేంద్ర పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తన వంతు నిధులను సమృద్ధిగా వెచ్చించింది. ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్, పీఎంఏవై, హుదూద్ హౌసింగ్ వంటి పథకాల ద్వారా యూనిట్ ఖర్చును పెంచి పేదలకు ఆర్థిక భారం తగ్గించింది. ఎస్సీ, ఎస్టీ, పీవీటీజీ కుటుంబాలకు అదనపు ఆర్థిక సహాయం అందించడం ద్వారా సామాజిక న్యాయాన్ని కూడా అమలు చేసింది.

## వైసీపీ హయాంలో నిలిచిపోయిన లక్షలాది ఇళ్ల నిర్మాణం

ప్రజాస్వామ్యంలో ఒక ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాన్ని తదుపరి ప్రభుత్వం పూర్తి చేయడం పరిపాలనా బాధ్యత. కానీ 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించింది. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న 4.73 లక్షల ఇళ్లను రద్దు చేయడం, దాదాపు 2.73 లక్షల పూర్తయిన ఇళ్లకు చెల్లించాల్సిన రూ.991 కోట్ల బిల్లులను నిలిపివేయడం వల్ల లక్షలాది పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయి. స్లాబ్ వరకు నిర్మించిన ఇళ్లు, లింటెల్ దశలో ఉన్న ఇళ్లు, ఇటుక పనులు పూర్తయిన ఇళ్లు సంవత్సరాల తరబడి అలాగే ఉండిపోయాయి. ఎన్నో కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోయాయి. వేలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం పంపిన వేల కోట్ల గృహ నిర్మాణ నిధులు ఇతర అవసరాలకు మళ్లించడం వల్ల రాష్ట్రానికి అపకీర్తి కూడా వచ్చింది.

## పేదవాడి పరిస్థితిని అర్థం చేసుకున్న ప్రభుత్వం

గృహ నిర్మాణ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబ నాయుడు ఒక కీలక ప్రశ్న వేశారు. "15లక్షల ఇళ్లకు అనుమతులు ఉంటే ఇంకా




ఎందుకు లక్షల మంది కట్టుకోలేకపోతున్నారు?" అధికారుల విశ్లేషణలో స్పష్టమైన విషయం బయటపడింది. ఆర్థికంగా కొంత బలంగా ఉన్నవారు ఇప్పటికే ఇళ్లు పూర్తి చేసుకున్నారు. మిగిలిన వారిలో ఎక్కువ మంది అత్యంత పేద కుటుంబాలే. దీంతో ప్రభుత్వం వెంటనే అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది.

- ఎస్సీలకు అదనపు సహాయం
- ఎస్టీలకు అధిక సహాయం
- పీవీటీజీలకు ప్రత్యేక ప్రోత్సాహం
- అనంతరం బీసీలకు కూడా అదనపు సాయం
- రాయచోటి కార్యక్రమంలో మైనారిటీ కుటుంబాలకు కూడా రూ.50 వేల అదనపు సహాయం...ఈ నిర్ణయాల వల్లే వేలాది కుటుంబాలు మళ్లీ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించగలిగాయి.

## గతం నుంచి భిన్నమైన పాలనా తత్వం

గత ప్రభుత్వం "ఇది మా పథకం కాదు" అనే భావనతో వ్యవహరించింది. ప్రస్తుత ప్రభుత్వం మాత్రం "ఇది ప్రభుత్వ పథకం కాదు... పేదవాడి ఇల్లు" అనే దృక్పథంతో ముందుకెళ్తోంది. ఎవరు ప్రారంభించారన్నది కాదు... పేదవాడికి ఇల్లు పూర్తికావడమే ముఖ్యమని భావించి లక్షలాది పెండింగ్ ఇళ్లను పూర్తి చేస్తోంది. ఇదే కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది.



### రెండేళ్లలో నిలిచిపోయిన ఇళ్లకు కొత్త జీవం

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న తొలి నిర్ణయాల్లో ఒకటి "ఏ పేదవాడూ నష్టపోకూడదు" అన్నదే. గత ప్రభుత్వం ప్రారంభించిన ఇళ్లు కాబట్టి వాటిని వదిలేయకుండా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. దాని ఫలితంగా కేవలం రెండేళ్లలోనే 4.50 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందించారు. గతంలో ఐదేళ్లలో నిర్మించిన ఇళ్లతో పోలిస్తే రెండేళ్లలోనే భారీ పురోగతి సాధించడం గృహ నిర్మాణ శాఖ చిత్తశుద్ధికి నిదర్శనం. ప్రస్తుతం మరో 4 లక్షలకు పైగా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. వాటిని కూడా పూర్తిచేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది.



## కేంద్రంతో సమన్వయం... మరోసారి గృహ నిర్మాణానికి ఊపిరి

2024తో ముగియాల్సిన కేంద్ర గృహ నిర్మాణ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో చర్చించి 2026 డిసెంబరు వరకు పొడిగించగలిగింది. దీంతో లక్షలాది పెండింగు ఇళ్లకు మరో అవకాశం లభించింది. ఇప్పటికే పీఎంఏవై 2.0 కింద 87వేల ఇళ్లకు అనుమతులు లభించగా, గ్రామీణ ప్రాంతాల్లో 10.44 లక్షల దరఖాస్తులు స్వీకరించారు. పరిశీలన అనంతరం సుమారు 9 లక్షల మంది అర్హుల జాబితాను కేంద్రానికి పంపించారు. దశలవారీగా కొత్త ఇళ్ల మంజూరు ప్రారంభం కానుంది.

## పేదవాడిపై భారం తగ్గించిన కొత్త ఆర్థిక నమూనా

ప్రస్తుతం ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు వేర్వేరు యూనిట్ ఖర్చులను అమలు చేస్తోంది.

- పట్టణాల్లో రూ.2.50 లక్షల వరకు
- గ్రామీణ ప్రాంతాల్లో రూ.2.39 లక్షల వరకు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాటు మనరేగా కన్వర్జెన్స్, వడ్డీ లేని రుణ సౌకర్యం

**కూటమి రెండేళ్ల పాలనలో గృహ విప్లవం**

**రాజకీయాలకు అతీతంగా నిలిచిపోయిన ఇళ్లకు కొత్త జీవం**

**లక్షలాది కుటుంబాలకు ఊరట**

కూడా అందిస్తోంది. రుణంపై వడ్డీని కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. ఇది పేద కుటుంబాలపై పడే ఆర్థిక భారం గణనీయంగా తగ్గిస్తోంది.

## నివాసయోగ్య కాలనీలపై ప్రత్యేక దృష్టి

ఇల్లు ఇవ్వడమే కాదు... అక్కడ జీవించేందుకు అవసరమైన వాతావరణం కూడా ఉండాలనే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఉపాధి కేంద్రాలకు దూరంగా ఉన్న కాలనీలపై సమీక్షలు నిర్వహిస్తోంది. వినియోగంలో లేని ప్లాట్లను సమీకరించి అవసరమైన వారికి పెద్ద స్థలాలుగా ఇవ్వాలన్న ప్రతిపాదనను పరిశీలిస్తోంది. ఇది కేవలం ఇళ్ల నిర్మాణం కాదు... స్థిరమైన జీవన విధానానికి పునాది వేయాలనే ప్రయత్నం.

## ఎన్టీఆర్-పీఎంఏవై నగర్... కొత్త గుర్తింపు

కేంద్ర నిధులతో నిర్మించిన కాలనీలకు సరైన గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం "ఎన్టీఆర్–పీఎంఏవై నగర్" పేరును ప్రవేశపెట్టింది. అదే సమయంలో గతంలో జరిగిన అక్రమాలపై విచారణలు నిర్వహించి, అవినీతికి పాల్పడిన వారిపై పోలీసు కేసులు నమోదు చేయడంతో పాటు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు ప్రారంభించింది.

## చిత్తశుద్ధికి నిదర్శనం- బడ్జెట్ కంటే ఎక్కువ ఖర్చు

2014–19 కాలంలో గృహ నిర్మాణానికి కేటాయించిన బడ్జెట్ రూ.8,235 కోట్లు కాగా ప్రభుత్వం రూ.10,190 కోట్లు ఖర్చు పెట్టింది. బడ్జెట్ కంటే ఎక్కువ నిధులు వెచ్చించి పేదవాడి ఇల్లు పూర్తి చేయాలనే సంకల్పం చూపింది.ఇదే పాలనా చిత్తశుద్ధి. ఇదే నేడు మరోసారి కూటమి ప్రభుత్వంలో కనిపిస్తోంది.

## ప్రతి పేదవాడి సొంతింటి కలే ప్రభుత్వ లక్ష్యం

కూటమి ప్రభుత్వం గృహ నిర్మాణాన్ని కేవలం ఒక సంక్షేమ పథకంగా కాకుండా, సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారతకు పునాదిగా చూస్తోంది. నిలిచిపోయిన ఇళ్లకు జీవం పోయడం, కొత్త ఇళ్లకు అనుమతులు ఇవ్వడం, అదనపు ఆర్థిక సహాయం అందించడం, కేంద్రంతో సమన్వయం సాధించడం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించడం–ఈ రెండేళ్లలో గృహ నిర్మాణ శాఖ సాధించిన విజయాలకు నిదర్శనాలు.

"ప్రతి అర్హ పేద కుటుంబానికి సొంతిల్లు" అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం... నమ్మకాన్ని నిలబెట్టే పాలనకు, పేదవాడి జీవితాన్ని మార్చే సంకల్పానికి ప్రతీకగా నిలుస్తోంది.

శశికుమార్
తెలుగుదేశం సైనికుడు



## భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి తరలిరండి

**●నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పిలుపు**



శృంగవరపుకోట (చైతన్యరథం): భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి మరియు ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు ఎస్.కోట నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున ప్రజలు, అభిమానులు తరలిరావాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో భాగస్వామ్యమయ్యేందుకు నియోజకవర్గం నుంచి సుమారు 6 వేల మందికి పైగా ప్రజలు హాజరవుతారని ఆమె అంచనా వేశారు. సభకు హాజరై తిరుగు ప్రయాణమయ్యే నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక భోజన సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జామి మండలం, కోరుకొండ సైనిక్ స్కూల్ ఎదురుగా ఉన్న 'చావిడి లేఅవుట్‌లో ఈ భారీ భోజన ఏర్పాట్లను నిర్వహించనున్నారు. ఈ క్రమంలో కోరుకొండ సమీపంలో చేపడుతున్న భోజన వసతి ఏర్పాట్లను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నేరుగా పరిశీలించారు. ఆమెతో పాటు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ పొట్నూరు రత్నాజీ కూడా పాల్గొని ఏర్పాట్లను సమీక్షించారు. పర్యటనకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

## విశాఖలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గణబాబు



విశాఖపట్నం (చైతన్యరథం): 90వ వార్డు శ్రీనివాస్‌నగర్‌లో గురువారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గణబాబు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే స్వయంగా వెళ్లి, వారికి పెన్షన్లను అందజేశారు. వృద్ధులు, అవ్వాతాతలతో మాట్లాడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, ఆయన బాజీ జంక్షన్‌లోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి, అక్కడ అందుతున్న భోజన వసతులను పరిశీలించారు. క్యాంటీన్‌లో ఆహార నాణ్యతను తనిఖీ చేసిన గణబాబు... అక్కడే లబ్ధిదారులతో కలిసి కూర్చుని అల్పాహారం చేశారు. నిరుపేద ఆకలి తీర్చడమే ఈ క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమవతి, ఏపీయుఅఫ్ఐడిసి డైరెక్టర్ అంగ ప్రశాంతి, మాజీ కార్పొరేటర్ బొమ్మిడి రమణ, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అపర్ణ ప్రసాద్, వార్డు అధ్యక్షుడు అరుణ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటనపై జోనల్ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడి సమీక్ష



గాజువాక (చైతన్యరథం): ఆగస్టు ఒకటిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ రానున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తుంది. ఈ నేపథ్యంలో గాజువాక నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సభకు తరలించాలని అధికార పార్టీ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా గాజువాక జోనల్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి పరిశీలకులుగా వచ్చిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు, మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తదితరులు పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ... భోగాపురం విమానాశ్రయం రాకతో ఉత్తరాంధ్ర ఖ్యాతి మరింత పెరిగిందన్నారు. అన్ని జిల్లాల నుంచి ఈ ప్రాంతానికి కనెక్టివిటీ ఏర్పాటు చేస్తున్నారని అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని వైసీపీ నేతలు ప్రతి అంశాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సభకు గాజువాక ప్రాంతం నుంచి 5 వేల మందిని తరలిస్తున్నామని వీరందరికీ ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు దగ్గరుండి చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శేషాద్రి, నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మద్దతుకు తగ్గట్టే సంక్షేమ పాలన

**●ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా కురుపాం మండలం తోటగూడ గ్రామంలో గురువారం నాడు “ఇంటింటికి తెలుగుదేశం” కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధిపై అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు చేరాయని తెలిపారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీశక్తి, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ, ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా క్యాంటీన్లు వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. గ్రామంలో తాము సందర్శించిన ప్రతి ఇంటిలోనూ రెండు లేదా మూడు ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందినట్లు ప్రజలే స్వయంగా తెలిపారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన భారీ మెజారిటీకి తగ్గట్టుగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని, రాష్ట్రంలోని ప్రతి వర్గానికి సమానంగా సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**●కరపత్రాలు పంపిణీ చేసిన రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్,ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**



రంపచోడవరం (చైతన్యరథం): ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి పాలన సాగుతుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. గంగవరం మండలం పాత గంగవరం గ్రామంలో గురువారం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి సౌజన్యంలో రెండేళ్ళ నమ్మకం, సంక్షేమం అభివృద్ధిపై “ఇంటింటికీ తెలుగుదేశం” కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు పార్టీ శ్రేణులు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె ప్రతీ ఇంటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. దేశం గర్వించేలా అమరావతిని ఎకనామిక్ రీజియన్‌గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదే అన్నారు. అలాగే మేనిఫెస్టోలో ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మాట ఇచ్చిన ప్రకారం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు పెంచి అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లు పేర్కొన్నారు. 269 అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు చేసి రూ.5లకే భోజనం అందిస్తున్న చరిత్ర మన కూటమి ప్రభుత్వానిదన్నారు. గృహిణులకు సంవత్సరానికి దీపం పథకం ద్వారా అందించే 3 గ్యాస్ సిలిండర్‌లు రాయితీలపై చైతన్యం చేశారు. గత ప్రభుత్వం అమ్మఒడి పథకం ద్వారా ఒక ఇంట్లో చదువుకునే అందరికీ అమలు చేస్తామన్న జగన్ కేవలం ఒక విద్యార్థికి మాత్రమే అమలు చేయడం సిగ్గుచేటన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కుటుంబంలో అందరి పిల్లలకు తల్లికి వందనం పూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. చేనేతలకు, నాయి బ్రాహ్మణులకు ఉచితం విద్యుత్ అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. రైతన్న కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా, వగైరా అవసరమైన ఎరువులు సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా అంద జేస్తున్నామన్నారు. అలాగే రైతులకు వారి వ్యవసాయ పనులు పెట్టుబడులకు అందజేసే అన్నదాత సుఖీభవ – PM కిసాన్ పథకం ద్వారా ఎలాంటి తారతమ్యం లేకుండా నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవే కాకుండా అభివృద్ధిని కూడా పారదర్శకంగా అత్యంత వేగంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కన్నా మెరుగైన పాలన అందిస్తున్న విధానాలపై చైతన్యం చేశారు. అలాగే సంక్షేమ పథకాలకు అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి ఆయా సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## భేషుగ్గా ఏపీలో సంక్షేమ పథకాలు : ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. గురువారం ఉదయం భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో చదువుకుంటున్న పిల్లలందరికీ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. ఓవైపు ఆర్థిక సమస్యలు వెంటాడుతున్న సీఎం చంద్రబాబు రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కర్రోతు సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లతో పేదలకు ఆర్థిక భరోసా : ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరి



పాడేరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు ఆర్థికంగా ఆసరాగా నిలుస్తున్నాయని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. పాడేరు మేజర్ పంచాయతీ సుండ్రుపుట్టులో గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా పెన్షన్‌దారులతో కూటమి ప్రభుత్వంపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఓ వృద్ధురాలికి పెన్షన్ రాలేదంటూ ఈశ్వరి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఉన్న కార్డులో ఇప్పటికే ఒకరికి పెన్షన్ ఉండడంతో మరొకరికి వచ్చే అవకాశం లేదన్న విషయాన్ని ఆమెకు వివరించి తదుపరి ఏం చేయాలన్న దానిపై అవగాహన కల్పించారు. మరొక వీధిలో తాగునీటి సమస్యను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. సమస్య పరిష్కరణ కృషి చేస్తారని భరోసా ఇచ్చారు. పెన్షన్లు ఇచ్చేటప్పుడు అధికారులు గాని రాజకీయ నాయకులు గాని ఎవరైనా డబ్బులు తీసుకుంటున్నారా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. తమ వద్ద ఎవరూ రూపాయి కూడా అడగలేదని లబ్ధిదారులు ఈశ్వరికి తెలియజేశారు. పెన్షన్ల పంపిణీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ... పేద ప్రజల సంతోషమే ప్రభుత్వ సంతోషంగా పాలన సాగిస్తుందన్నారు.

## గుడివాడలో ఇంటింటికి తెలుగుదేశం... పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు తెలుగుదేశం పార్టీ చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమం గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం చేశారు. నందివాడ మండలం అరిపిరాల గ్రామంలో గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి నాయకులు పాల్గొన్నారు. కూటమి శ్రేణులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగిన ఎమ్మెల్యే రాము, ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ముద్రించిన ప్రచార కరపత్రాలను ప్రజలకు అందజేశారు. పథకాల సమాచారంతో పాటు ప్రభుత్వ పనితీరును కూడా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ప్రతి ఇంటిని సందర్శించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

## లీగల్ నోటీసులు వచ్చినా క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదు: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే లీగల్ నోటీసులు పంపారంటూ జరుగుతున్న ప్రచారంపై ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఘాటుగా స్పందించారు. తనకు ఇప్పటివరకు ఎలాంటి లీగల్ నోటీసులు అందలేదని, ఒకవేళ అందినా క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ అక్రమాలకు పాల్పడలేదని, అక్రమ మట్టి తవ్వకాలు చేయలేదని, చందాలు వసూలు చేసి రాజకీయాలు చేయలేదని పేర్కొన్నారు. గన్నవరాన్ని దోచుకుని, అభివృద్ధిని అడ్డుకున్నవారే ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గన్నవరం నియోజకవర్గంతోనే తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని, ఈ ఏడాది నవంబర్ 17 నాటికి రాజకీయాల్లోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తవుతుందని యార్లగడ్డ తెలిపారు. నియోజకవర్గ రాజకీయాలపై తనకు పూర్తి అవగాహన ఉందని, తనకు ఎవరూ రాజకీయ పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధే తన రాజకీయ లక్ష్యమని స్పష్టం చేశారు. పోలవరం కాలువ పనులకు సంబంధించి గతంలో జరిగిన అవకతవకలు, అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రసాదంపాడులోని తన కార్యాలయంలో రైతుల కోసం ఉచితంగా మోటార్లు అందించిన విషయాన్ని గుర్తుచేశారు. దానంగా ఇచ్చిన వస్తువులను తిరిగి తీసుకెళ్లిన మాజీ ఎమ్మెల్యే అనంతరం వాటిపైనే రాజకీయ వివాదాలు సృష్టించడం హాస్యాస్పదమని విమర్శలు గుప్పించారు. మోటార్ల తరలింపు వ్యవహారంపై సంబంధిత నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. తనపై ఆరోపణలు చేసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నవారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని యార్లగడ్డ అన్నారు. లీగల్ నోటీసుల పంపితే భయపడే వ్యక్తిని కాదని, నిజాలు బయటపెట్టేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగానే ఉంటానని స్పష్టం చేశారు. రాజకీయ విమర్శలకు రాజకీయంగానే సమాధానం ఇస్తానని, అసత్య ప్రచారాలు, బెదిరింపుల రాజకీయాలు గన్నవరం ప్రజల వద్ద సాగవని ఆయన వ్యాఖ్యానించారు.

## చరిత్ర సృష్టించే వేడుకకు గరివిడి నుంచి భారీ స్పందన : దేవినేని ఉమా

**●రెండేళ్ల కూటమి అభివృద్ధి సంక్షేమం ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం**



గరివిడి (చైతన్యరథం): భోగాపురంలో ఆగస్టు 1న జరగనున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని చారిత్రాత్మక విజయంగా నిలపాలని టీడిపి నేతలు అన్నారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గంలోని గరివిడి మండలం శేరిపేట గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో మాజీ మంత్రి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావుతో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గరివిడి మండలం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు ప్రారంభోత్సవానికి హాజరయ్యేలా చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. ప్రజల రవాణా, వాహనాల పార్కింగ్, భోజన సదుపాయాలు, మండలాల వారీ సమన్వయం తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ప్రతి కార్యకర్త ఒక సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వర్తించి, ప్రతి గ్రామం నుంచి ప్రజలు ఉత్సాహంగా పాల్గొనేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలవనుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంతీయ అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, పర్యాటక రంగ విస్తరణ, ఉపాధి అవకాశాల పెరుగుదలకు కొత్త ఊపు లభిస్తుందని తెలిపారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక ప్రారంభోత్సవాన్ని ప్రజల భాగస్వామ్యంతో ఘనవిజయం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ఇంటింటికీ కూటమి ప్రభుత్వ విజయాలు తెలియజేయాలి : జ్యోతుల నవీన్



కాకినాడ (చైతన్యరథం): కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, కర్రి పద్మశ్రీ హాజరయ్యారు. కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాథ్, చుండ్రు వెంకన్న చౌదరితో పాటు కార్యనిర్వాహక కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, ఆఫీస్ సెక్రటరీ, కార్యదర్శులు తదితర జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, నాయకుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల భవిష్యత్ కార్యాచరణపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి, వాటి అమలు తీరుపై సమావేశంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత రెండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని, అమలవుతున్న డెవలప్‌మెంట్ మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలనే అంశంపై నాయకులు, కార్యకర్తలు తమ అమూల్యమైన ప్రజాభిప్రాయాలను, సూచనలను పంచుకున్నారు. ఈ పథకాలపై ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని సమావేశంలో దిశానిర్దేశం చేసుకున్నారు. ప్రజా సంక్షేమం, జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు మరియు కార్యకర్తలకు సంబంధించిన పలు కీలక అంశాలపై సమావేశంలో నాయకులు ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించారు. అనంతరం ఈ తీర్మానాలను జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ద్వారా పార్టీ అధిష్టానానికి పంపించారు. ముఖ్యంగా, క్షేత్రస్థాయిలో ప్రజల, కార్యకర్తల అభిప్రాయాలతో కూడిన ఈ తీర్మానాలను తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ పార్టీ ప్రెసిడెంట్ లోకేష్ దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లనున్నారు.

## రాజ్యసభలో వైవీ సుబ్బారెడ్డి అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టిన ఎంపీ సానా సతీష్ బాబు



కాకినాడ (చైతన్యరథం): రాజ్యసభలో పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు–2026పై చర్చ సందర్భంగా వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ అంశాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడానికి ప్రయత్నించగా, టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా "గొడ్డలి పార్టీ నేతలు అబద్ధాలతో సభను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు" అంటూ సానా సతీష్ బాబు వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. డీఎస్సీలో అక్రమాలంటూ వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించే ప్రయత్నం చేసిన ప్రతిసారి రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ పలుమార్లు ఆయనను నిలువరించారు. చర్చకు సంబంధం లేని రాష్ట్ర ప్రభుత్వ అంశాలను ప్రస్తావించవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలపై సానా సతీష్ బాబు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో టీడీపీ, వైఎస్సార్‌సీపీ సభ్యుల మధ్య సభలో వాగ్వాదం చోటుచేసుకుంది. చివరగా డీఎస్సీపై వైవీ సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలు సభా రికార్డులోకి వెళ్లవని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ స్పష్టం చేస్తూ హెచ్చరించారు.

## మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి నివాసంలో టీడీపీ నేతల ఆత్మీయ విందు

**●పార్టీ బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాలపై కీలక చర్చలు**

**●హాజరైన జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు**



కాకినాడ (చైతన్యరథం): కాకినాడ రూరల్ పరిధిలోని వలసపాకలలో ఉన్న మాజీ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి నివాసంలో జిల్లా పార్టీ నేతల ఆత్మీయ విందు కార్యక్రమం జరిగింది. టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌ల సమన్వయంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమ్మేళనం కేవలం విందుకే పరిమితం కాకుండా పార్టీ భవిష్యత్ కార్యాచరణకు వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా నాయకులంతా ఒకచోట చేరి జిల్లాలో పార్టీ బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా గత రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లడం, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులు తదితర కీలక అంశాలపై నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. నాయకుల మధ్య సమన్వయం పెంచేందుకు రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఇటువంటి ఆత్మీయ సమావేశాలు మరిన్ని నిర్వహిస్తామని పార్టీ జిల్లా అధ్యక్షులు నవీన్ సహా ఇతర నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ ఆత్మీయ విందు కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, కర్రి పద్మశ్రీ, కాకినాడ రూరల్ ఇన్‌ఛార్జ్ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జోరువానలోనూ ప్రగతిని వివరిస్తూ..

**● గుంటూరు తూర్పులో పండుగలా మన ఇంటికి -మన నసీర్**

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇంటింటికీ రెండేళ్ల పాలన–ఇంటింటి ప్రచారంలో భారంగా స్థానిక వసంతరాయపురంలో మన ఇంటికి–మన నసీర్ కార్యక్రమం జోరువానలోనూ కొనసాగింది. గత ఐదేళ్లలో కనీసం రోడ్లకు కూడా నోచుకోని తమ ప్రాంతానికి అభివృద్ధి ఫలాలు తీసుకొచ్చిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావుకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. జోరు వానలోనూ ఎమ్మెల్యే నసీర్ ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి పాలన ప్రగతి గురించి వివరించారు. ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాల గురించి అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ఎవరికైనా సంక్షేమ పథకాలు అందడం లేదా? ఈ ప్రాంతంలో ఏవైనా అభివృద్ధికి సంబంధించిన సమస్యలు ఉన్నాయా ? విద్యుత్, మంచి నీటి సరఫరా, శానిటేషన్ వంటి అంశాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయా? వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలను పాఠశాలలకు పంపిస్తున్నారా ? తల్లికి వందనం అందరికీ అందిందా? ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయి? వంటి విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 'ఇంటింటికీ కూటమి ప్రభుత్వం' పండుగలా కొనసాగుతోందన్నారు.

## దేవదాయ కమిషనర్ కె.రామచంద్రమోహన్‌ని కలిసిన అర్చక జేఏసీ



అమరావతి (చైతన్యరథం): గురువారం గొల్లపూడి కమిషనర్ కార్యాలయంలో అర్చక జేఏసీ బృందం కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. అపరిష్కృతంగా ఉన్న అర్చక సమస్యలు వంశపారంపర్య హక్కు 439 జీవో త్వరితగతిన అమలు, వేతన అర్చకులకు 65వ పేస్కేల్ అమలు, వెల్ఫేర్ స్కీమ్ 100% అమలు పరచాలని డిమాండ్ చేశారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో ట్రాకింగ్ ఏర్పాటు చెయటం, కనీస వేతనం రూ.15 వేలు అందరికి అమలు పరవడం పరచటం, ఈనాం భూములు వివరాలు రెవిన్యూ రికార్డ్స్‌లో పొందుపరిచటానికి చర్యలు చేపట్టాలని కోరారు. అర్చక జేఏసీ వినతి పత్రంపై కమిషనర్ స్పందిస్తూ త్వరలో ఈ సమస్యలు పరిష్కారం కోసం సర్కులర్లు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్‌ని కలిసిన వారిలో జేఏసీ నాయకులు మురమళ్ళ రాంబాబు, ఎం.ఏ.శేషచార్యులు, జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి, ఖండవిల్లి కిరణ్ కుమార్, పత్రి అనిల్ కుమార్, ఏడిద శాయి మనోజ్, ఉదయగిరి లక్ష్మి నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే రెండేళ్ల విజయాలను ఇంటింటికీ తీసుకెళ్లండి

**●వైసీపీ విషప్రచారాన్ని ప్రజల్లోనే తిప్పికొట్టండి: ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గురువారం పార్టీ నేతలతో సమావేశం నిర్వహించి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో నిర్వహిస్తున్న '2 ఏళ్ల అభివృద్ధి- సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. కుటుంబ సాధికార సమితి సభ్యుల నుంచి పార్టీ అన్ని స్థాయిల నాయకుల వరకు ప్రతి ఒక్కరూ ప్రజల వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సూచించారు. రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చర్యలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వంపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజల్లోనే తిప్పికొట్టాలని, వాస్తవాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. గతంలో రాష్ట్రాన్ని అరాచక పాలనతో వెనక్కి నెట్టిన వైసీపీ నేతలు ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్త కష్టాన్ని చంద్రబాబునాయుడు గుర్తిస్తున్నారని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అసెంబ్లీ కమిటీ, క్లస్టర్ స్థాయి నుంచి సాధారణ కార్యకర్త వరకు అందరి పనితీరును మై టీడీపీ యాప్ ద్వారా పనితీరును గుర్తిస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కష్టపడి పనిచేసే వారికి పొలిట్‌బ్యూరో వంటి అత్యున్నత బాధ్యతలు కూడా దక్కే అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. అరాచకవాదులకు మద్దతుగా నిలుస్తున్న వైసీపీ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వ విజయాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

## దేశానికే ఆదర్శంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం



ఉయ్యూరు (చైతన్యరథం): దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు వై.వి.బి.రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. గురువారం ఉయ్యూరు మున్సిపాలిటీ, 7 వార్డులో ఉయ్యూరు టౌన్ పార్టీ అధ్యక్షులు జంపాన గురునాథరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కునపరెడ్డి వాసుల ఆధ్వర్యంలో జరిగిన డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి రాజేంద్రప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు రూ.4000, వికలాంగులకు రూ.6000 అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని, గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్‌రెడ్డి రూ.2వేలుగా పెన్షన్ రూ.3 వేలు పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని, కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాత్రం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే రూ.4 వేలు పెన్షన్ అందిస్తున్నారని అన్నారు.

## శాంతిభద్రతలు.. సంక్షేమం.. మౌలిక వసతులపై కూటమి ప్రభుత్వమే ఆదర్శం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రెండేళ్లలోనే నియోజకవర్గానికి రూ.7 కోట్ల సీఎంఆర్ఎఫ్ సాయం.. 9 వేల కొత్త రేషన్ కార్డులు... 34,040 మంది తల్లులకు 'తల్లికి వందనం'... 800 మందికి కొత్త పెన్షన్లు... 130 మందిపై రౌడీషీట్లు... 79 మంది పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు... 185 మంది రిక్షా కార్మికుల జీతాల పెంపు... అలాగే 3, 4 డివిజన్లలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు. 3, 4 డివిజన్లలో నిర్వహించిన "మన వార్డులో – మన ఆదిరెడ్డి" కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా అధికారులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఆయన, అనంతరం కూటమి నాయకులు, కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వ పాలనపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల జెండా మోసిన నాయకులు, కార్యకర్తలే ప్రధాన కారణమన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే ఐక్యతతో వార్డు స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు కలిసి పనిచేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సమన్వయంతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. ఈ అభివృద్ధి ప్రజలకు చేరేలా కూటమి శ్రేణులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## ఉత్తరాంధ్ర ప్రగతి అధ్యాయంలో నూతన శకం... గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు



దాచేపల్లి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "2 ఏళ్ల నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి ఇంటింటి ప్రచారం కార్యక్రమం" ద్వారా దాచేపల్లి టౌన్‌లోని ఇరికేపల్లి గ్రామం నందు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి, ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి, రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వం గురజాల నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని మరియు సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం ఇప్పటి వరకు గ్రామం నందు చేసిన మరియు చేయబోయే 1.65 కోట్ల రూపాయల వివిధ అభివృద్ధి పనుల గురించి ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఇరికేపల్లి గ్రామం నందు గుంటూరు-పొందుగల హైవే రోడ్డు నుండి ఇరికేపల్లి గ్రామం వరకు రూ.ఒక కోటి రెండు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న తారు రోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు.

## ఉత్తరాంధ్ర ప్రగతి అధ్యాయంలో నూతన శకం... గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు

**●కూటమి శ్రేణులు సమన్వయం, ఐక్యతతో భోగాపురం వేడుకలు చరిత్రలో నిలవాలి**

**●విజయనగరంలో మోదీ పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ప్రత్తిపాటి, కోటంరెడ్డి**



చిలకలూరిపేట / విజయనగరం దేశాధినేత, ఎన్డీయే సారథి ప్రధాని మోదీ ఉత్తరాంధ్ర పర్యటన విజయవంతం మనందరి బాధ్యతని, ఎక్కడా ఎలాంటి లోపం తలెత్తకుండా కూటమి శ్రేణులు సమన్వయం, ముందుచూపుతో ప్రతి కార్యక్రమాన్ని కనివినీ ఎరుగని విధంగా విజయవంతం చేయాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆగస్ట్ 1న అంగరంగ వైభవంగా జరగనున్న భోగాపురం అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవ ఏర్పాట్ల పర్యవేక్షణ, పరిశీలనలో భాగంగా ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం విజయనగరం నుంచి సభా ప్రాంగణానికి వెళ్లే మార్గంలో కూటమిశ్రేణులు ప్రజలకోసం చేసిన భోజన, వసతి ఏర్పాట్లను టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఏర్పాట్ల పరిశీలన అనంతరం ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూసుకోవాలని, స్థానిక నాయకులకు సూచన చేసిన ప్రత్తిపాటి.... అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రధాని పర్యటన విజయవంతాన్ని కూటమిప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ప్రగతి అధ్యాయంలో నూతన శకానికి బీజం పడనుందని ప్రత్తిపాటి చెప్పారు. దాకమర్రి (వర్ధన్ హిల్స్), ముద్దాడపేట (భూమాత లే ఔట్), వద్ద మోదీ కార్యక్రమానికి విచ్చేసే ప్రజలకోసం ప్రత్యేక భోజన, వసతి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ఇంటింటికి సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



పెడన (చైతన్యరథం): గూడూరు మండలం, మల్లవోలు గ్రామంలో నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించకముందే ప్రతి ఇంట్లో ప్రజలే తమ కుటుంబానికి అందిన సంక్షేమ ఫలాలను గర్వంగా ప్రస్తావించడం కూటమి ప్రభుత్వంపై వారికి ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ప్రజల నుంచి లభిస్తున్న విశేష ఆదరణ తమపై మరింత బాధ్యతను పెంచుతోందని పేర్కొన్నారు. ఈ ప్రచారం కేవలం ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడానికే కాకుండా, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని ప్రాధాన్య క్రమంలో పరిష్కరించేందుకు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత అభివృద్ధి, మరింత సంక్షేమం అందించే దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు




ముత్తుకూరు (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్లే నాయకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడేనని, ప్రజలకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం, దొరువులపాళెం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన సందర్భంగా ఆయన వైసీపీ నాయకులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుంగే కంపెనీ సీఎస్ఆర్ నిధులతో రూ.43 లక్షల వ్యయంతో దొరువులపాళెం హైస్కూల్‌లో డిజిటల్ ల్యాబ్‌కు శంకుస్థాపన, రూ.38 లక్షలతో బ్రహ్మదేవంలో కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ ప్రారంభం చేసి విద్యార్థులకు ఆధునిక విద్యా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చారు.సీఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతుంటే, వైసీపీ నాయకులు మాత్రం విమర్శలకే పరిమితమయ్యారని మండిపడ్డారు. గత రెండేళ్లలో రైతులకు రూ.1.40 కోట్ల విలువైన వ్యవసాయ పరికరాలు, బ్రహ్మదేవంలో రూ.2.93 కోట్లతో తాగునీటి పథకాలు, రూ.49 లక్షలతో సీసీ రోడ్లు, విలేజ్ హెల్త్ క్లినిక్, అలాగే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా వంటి పథకాల ద్వారా కోట్లాది రూపాయల లబ్ధి అందిందని వివరించారు.వైసీపీ పాలనలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, కేవలం "బటన్ నొక్కుడు"కే పరిమితమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయగా, ఒక్క టీచర్ ఉద్యోగం కూడా ఇవ్వని వైసీపీ నేతలు ఇప్పుడు అసూయతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం, రాష్ట్రానికి భారీ పరిశ్రమలు, లక్షల కోట్ల పెట్టుబడులు రావడం వైసీపీకి ఓర్వలేని విషయమైందన్నారు. యువమంత్రి నారా లోకేష్ దేశ, విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక బ్రాండ్‌గా నిలిచారని కొనియాడారు.



## మాది పారదర్శక పాలన : ఎమ్మెల్యే కోట్ల

డోన్ (చైతన్యరథం): టీడీపీ ప్రభుత్వం సంక్షేమ, పథకాలు, అభివృద్ధి చేస్తూ పారదర్శక పాలన అందిస్తోందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 3వ వార్డులో ఇంటింటికీ టీడీపీ నిర్వహించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ నరేష్ రెడ్డి, డీఈ రఘు, ఏఈ సురేష్, టీఈ రాఘవేంద్ర గౌడు, సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, శేషఫణిగౌడు, కోట్రికే హరికిషణ్, సంధు వెంకటరమణ, చనుగొండ్ల శ్రీరాములు, సుధీష్, చిట్యాల మద్దయ్యగౌడు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## యాజమాన్య పద్ధతులతో లాభసాటి దిగుబడులు

కర్నూలు (చైతన్యరథం): ఎల్‌నినో ప్రభావం కారణంగా రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి లాభసాటి దిగుబడులు పొందాలని జిల్లా వ్యవసాయ అధికారులు వెంకటేశ్వర్లు, అధికారి గంగాధర్ రైతులకు సూచించారు. అలగనూరులో బుధవారం ఆర్‌పీఎల్‌పై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నంద్యాల వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి శాస్త్రవేత్తలు మంజునాథ్, రవిప్రకాశ్ రెడ్డి, సతీష్ గౌడు, ఏవో పీరునాయక్, వ్యవసాయ సిబ్బంది పాలొన్నారు.

గడివేముల: వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు దూరంగా ఉండి తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. గ్రంధివేముల రైతులకు ప్రత్యామ్నామ పంటల సాగు, పంట బీమాపై అవగాహన కల్పించారు. అధికారి గంగాధర్, శాస్త్రవేత్తలు మంజునా?థ్, ప్రకాష్ రెడ్డి, సతీష్ బాబు, మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజల్లోకి రెండేళ్ల సంక్షేమాభివృద్ధి

మడకశిర (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా నాయుడు, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు , మాజీ శాసన మండలి సభ్యులు, రాష్ట్ర టి.డి.పి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పిలుపు మేరకు రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం పేరిట డోర్ టు డోర్ కార్యక్రమం లో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఈ రెండేళ్లలో చేసిన ఇచ్చిన సంక్షేమ అభివృద్ధి ప్రజలు తెలియజేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మడకశిర అబ్జర్వర్ సుధాకర్, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి , సత్యసాయి జిల్లా లీగల్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ , రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చెర్మన్ లక్ష్మీ నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కల్లుమర్రి నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా కస్టర్ కన్వీనర్ రంగే గౌడ్, మురళి బాబు గౌడనహల్లి పంచాయతీ అధ్యక్షులు యూనిట్,బూత్ కన్వీనర్ ఫీల్డ్ అసిస్టెంట్ డీలర్ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాలొన్నారు.



# అన్నదాతలను ఆదుకుంటాం



## ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

సంగం, మర్రిపాడు (చైతన్యరథం):

సంగం మండలం మర్రిపాడు గ్రామ సమీపంలోని కావలి కాలువపై దెబ్బతిన్న సైఫన్‌ను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులుగుంట మధుమోహన్ రెడ్డి , జలదంకి మండల కన్వీనర్ మునగాల తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు ఒంటేరు జయచంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పూనూరు భాస్కర్ రెడ్డి, పమిడి రవికుమార్ చౌదరి, పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు మాట్లాడుతూ, రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు సైఫన్ దెబ్బతిన్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమస్యను అత్యవసరంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. సైఫన్ దెబ్బతినడంతో సాగునీటి సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున, మరమ్మతు పనులను అత్యంత వేగవంతంగా చేపట్టి నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు నీటి కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ చర్యలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. వ్యవసాయమే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని పేర్కొన్న ఎమ్మెల్యే, రైతన్నల ప్రయోజనాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సాగునీటి వసతుల అభివృద్ధి, నీటిపారుదల వ్యవస్థల బలోపేతం, దెబ్బతిన్న నిర్మాణాల పునరుద్ధరణ వంటి అంశాల్లో ప్రభుత్వం రాజీ పడబోదని స్పష్టం చేశారు.ౖతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సైఫన్ పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి సాగునీటి సరఫరాను యథావిధిగా పునరుద్ధరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు.

రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

# పరిశ్రమల 'సామాజిక బాధ్యత'తో అభివృద్ధి




పెనుకొండ (చైతన్యరథం): పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి, అభివృద్ధితో పాటు వాటి ద్వారా వచ్చే కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రుల భవనాలు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం వంటి మౌలిక వసతుల కల్పన సాధ్యమవుతుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. పెనుకొండ నియోజక వర్గంలో రూ.36 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అంగన్‌వాడీ, ఆసుపత్రు భవనాలు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషితో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ ఆర్డీవో కార్యాలయంలో గురువారం కియా, కూటమి ప్రభుత్వం మధ్య రూ.12 కోట్లతో ఐటీఐ కళాశాల నిర్మాణానికి ఎంవోయూ కుదిరింది. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి, ఉపాధి లభిస్తుందన్నారు. అదే సమయంలో ఆయా పరిశ్రమలు తమ సామాజిక బాధ్యతగా స్థానికంగా ఉన్న గ్రామాల అభివృద్ధి సీఎస్ఆర్ నిధులు అందజేస్తాయన్నారు. ఈ నిధుల రాకతో గ్రామాల్లో రోడ్లు, సీసీ డ్రైనేజీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఓవర్ హెడ్ ట్యాంకులు వంటి నిర్మాణాలు చేపట్టే వీలు కలుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషితో రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పరిశ్రమలు తరలొస్తున్నాయని మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు.

### రూ.12 కోట్లతో ఐటీఐ కళాశాల నిర్మాణం

పెనుకొండలో కియా పరిశ్రమ ఏర్పాటుతో లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని మంత్రి సవిత తెలిపారు. కియా కార్ల తయారీ పరిశ్రమకు నైపుణ్యం కలిగిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో అవసరముందన్నారు. ఈ నేపథ్యంలో పెనుకొండలో ఐటీఐ కళాశాల ఏర్పాటును మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లగానే ఆయన అంగీకరించారన్నారు. కియా పరిశ్రమతో మాట్లాడి రూ.12 కోట్ల సీఎస్ఆర్ నిధులు సమీకరించామన్నారు. ఈ మేరకు కియా సంస్థ యాజమాన్యం, కూటమి ప్రభుత్వం మధ్య ఎంవోయూ కుదిరిందన్నారు. రెండు ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఐటీఐ కళాశాల భవనాన్ని వచ్చే విద్య సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకొస్తామని, త్వరలో ఈ భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

### రూ.36 కోట్ల సీఎస్ఆర్ నిధులతో మౌలిక వసతుల కల్పన

పెనుకొండ నియోజక వర్గంలో రూ.36 కోట్ల సీఎస్ఆర్ నిధులతో మౌలిక వసతులు కల్పిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. కియా, బెల్ సంస్థల నుంచి సీఎస్ఆర్ నిధులు సమీకరిస్తున్నామన్నారు. ఇందులో పెద్ద మొత్తంలో కియా యాజమాన్యం సీఎస్ఆర్ నిధులు అందిస్తోందన్నారు. ఈ నిధులతో రోడ్లు, సీసీ డ్రైనేజీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఓవర్ హెడ్ ట్యాంకులు వంటి నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. కియా పరిశ్రమ ఏర్పాటుతో ఏటా ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో రూ.3,600 కోట్లు ఆదాయం లభిస్తోందన్నారు. అనంతరం మంత్రి సవిత సమక్షంలో జరిగిన ఒప్పందంలో కియా సీఈవో తెహాన్ కిమ్, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కియా సీనియర్అడ్వైజర్ జంగ్ హో, లైజనింగ్ ఆఫీసర్ సోమశేఖర్ రెడ్డి, ఆర్డీవో ఆనంద కుమార్ అధికారులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ సిబ్బంది పిల్లలకు 'తల్లికి వందనం'

# సీఎం చంద్రబాబుకు పాలాభిషేకం

కదిరి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సిబ్బంది పిల్లలకు కూడా 'తల్లికి వందనం'లి పథకాన్ని వర్తింపజేస్తూ తీసుకున్న నిర్ణయంపై శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో అంగన్వాడీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు తరలివచ్చి, కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం తమ సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదని, ప్రస్తుతం తమ కుటుంబాలకు కూడా ఉపయోగపడేలా 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేయడం పట్ల ప్రభుత్వం పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ, అంగన్వాడీ కార్యకర్తలు అడగకముందే వారి పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేసిన గొప్ప మనసున్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జీతాలు పెంచాలని డిమాండ్ చేసిన అంగన్వాడీ కార్యకర్తలపై లాఠీచార్జ్ జరిగిన విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ అమలు చేసిన ఘనత కూడా చంద్రబాబు నాయుడిదేనని పేర్కొన్నారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రతి వర్గానికి న్యాయం చేసే దిశగా నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనా విధానం, ప్రజల పట్ల ఉన్న గొప్ప మనసును ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# మంత్రి లోకేష్ గురించి మాట్లాడితే ఖబడ్దార్ : ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం (చైతన్యరథం): వైసీపీ నేతలను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. 47వ డివిజన్ రంగస్వామి నగర్‌లో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ గారితో కలిసి ఇంటింటికీ ఎమ్మెల్యే దగ్గుపాటి వెళ్లారు. రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశారు. తల్లికి వందనంతో పాటు పలు పథకాలపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోందన్నారు. ఏ ఇంట చూసినా కూటమి పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో పిచ్చి తుగ్లక్ పాలనతో రాష్ట్రాన్ని నాశననమయిందన్నారు. సీఎం చంద్రబాబు గారు తన అనుభవంతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టారన్నారు. సీబీఎన్ బ్రాండ్ తో మంత్రి నారా లోకేష్ 25లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారు. ఒక్క రాయలసీమలోనే లక్ష కోట్లు కేటాయించేలా ప్రణాళికలు చేశారఉమ్మడి అనంతపురం జిల్లాకు లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయిపుట్టపర్తిలో 5వ జనరేషన్ ఫైటర్ జట్లు తయారీ పరిశ్రమను తీసుకొచ్చారు. ఈ రెండేళ్లలో రూ.1290కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశాంమెగ డీఎస్సీ ద్వారా 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేశారు. ఏడాదిన్నర తర్వాత దీనిపై ఏదో జరిగిందని డైవర్షన్ పాలిటిక్స్ మొదలు పెట్టారు. ఒక అబద్ధాన్ని పదే పదే నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. గొడ్డలపార్టీకి ఇలాంటి అబద్ధాలు చెప్పడం మొదటి నుంచి అలవాటే. 30, 40ఏళ్ల అనుభవం అని చెప్పుకునే వారు కూడా ఇదే చేస్తున్నారుమంత్రి లోకేష్ గారిపై ఇష్టమొచ్చినట్టు ఆరోపణలు చేస్తే ఊరుకునేదిలేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు.





# విద్యార్థుల భవిష్యత్తుకు బాసట

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వెల్లడి

కళ్యాణదుర్గం (చైతన్యరథం): విద్యార్థుల భవిష్యత్తుకు తోడుగా ఉండి విద్యకు ప్రాధాన్యత కల్పించి వారికి మరింత ప్రోత్సాహం అందించడం కోసం సరైన రవాణా సౌకర్యం లేక పాఠశాలలకు నడుచుకుంటూ వెళ్తున్న గ్రామీణ ప్రాంతాల 9,10 తరగతి, ఇంటర్ విద్యార్థులకు కానుకగా సైకిళ్లు అందిస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. నేడు మూడవ రోజు గ్రామీణ విద్యార్థులకు ప్రోత్సాహక కానుకగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు అందిస్తున్న సైకిళ్ల పంపిణీ కుందుర్పి మండలం వడ్డేపాల్యం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించగా టీడీపీ మండల, స్థానిక నాయకులు ఎమ్ ఈ ఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో కలసి పాల్గొని సైకిళ్లు విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అందరికి అమ్మవడి అని చెప్పి తీరా అందించే సమయానికి ఒక్క ఇంట్లో ఒక్కరికే ఇచ్చి వారి చదువులను తుంగలో తొక్కాడన్నారు.అంతే కాకుండా కేవలం అమ్మవడి పథకం ద్వారా కేవలం 5500 కోట్లు అందించారని,కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు తల్లిదండ్రుల బాధలు తెలుసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంట్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్ చదివే విద్యార్థులు ఎంతమంది ఉంటే అందరికి తల్లికివందనం అందిస్తామని హామీ ఇచ్చి నేడు 10,190 కోట్లు కేటాయించి ప్రతి తల్లి ఖాతాకు జమ చేసి నిబద్దత చాటుకున్నారని అందులో కూడా చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న 30,000 మంది అంగన్వాడీ ఉపాధ్యాయులకు అందించి కూటమి ప్రభుత్వం గొప్ప మనసు చాటుకుందని తెలిపారు..అంతే కాకుండా గతంలో విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేసి ఉపాధ్యాయులను బ్రాంది షాపుల వద్ద ఉంచారని అన్నారు..ఎన్నికల ముందు గ్రామాలకు వెళ్లిన సందర్భంలో చాలా చోట్ల విద్యార్థులు పుస్తకాల బ్యాగులు మోసుకుని నడుచుకుంటూ రావడం చుసి బాధ కలిగి అనాడే అనుకున్నా విద్యార్థులకు ఏదో ఒక రాకంగా వారి ఇబ్బందులు తొలగించాలని నిర్ణయించుకున్నానని నేడు వారికి సైకిళ్లు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు..ప్రతి విద్యార్థి భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని, వారికి అనవసరపు పనులకు కేటాయించకుండా చదువుకునేందుకు ఎక్కువ సమయం కేటాయించి వారి బంగారు భవిష్యత్తుకు బాసటగా నిలవాలన్నారు.

## ఫుల్‌బ్రైట్ యూఎస్ స్కాలర్ అవార్డుకు
# కిలారు అరుణ ఎంపిక



**యూఎస్ఏ:** అమెరికా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందజేసే 'ఫుల్‌బ్రైట్ యూఎస్ స్కాలర్ అవార్డు'కు ఏలూరుకు చెందిన కిలారు అరుణ ఎంపికయ్యారు. యునైటెడ్ స్టేట్స్ ఇండియా ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ (USIEF) నిర్వహించే ఈ కార్యక్రమం కింద అమెరికాలోని ప్రతిభావంతులైన ప్రొఫెసర్లు, పరిశోధకులు, నిపుణులను ఎంపిక చేస్తారు. వీరికి ఇతర దేశాల్లోని అగ్రగామి పరిశోధనా సంస్థలు, నిపుణులతో కలిసి పనిచేసే అవకాశం కల్పిస్తారు. అరుణ ప్రస్తుతం అమెరికాలోని ఈస్ట్ టెనసీ స్టేట్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. భారత్–అమెరికా సంయుక్తంగా నిర్వహించే 'ఫుల్‌బ్రైట్ నెహ్రూ అకడమిక్–ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ ప్రోగ్రామ్' కింద ఆమె ఈ ఎంపికయ్యారు. ఇందులో భాగంగా ఆమె చండీగఢ్‌లోని నేషనల్ అగ్రి ఫుడ్ అండ్ బయో మ్యానుఫ్యాక్చరింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో పరిశోధనలు చేయనున్నారు. ప్రపంచస్థాయిలో ఎంతో గుర్తింపు ఉన్న ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపిక కావడం పట్ల అరుణ హర్షం వ్యక్తం చేశారు.

# ఎమిరేట్స్‌లో వైభవంగా జగన్నాథుడి రథయాత్ర

**గల్ఫ్:** సాధారణంగా భక్తులే ఆలయానికి వెళ్లి దేవుడిని దర్శించుకుంటారు కానీ సాక్షాత్తు దేవుడే భక్తుల మధ్యకు వచ్చి దివ్య దర్శనం ప్రసాదించే పవిత్ర సందర్భమే పూరీ జగన్నాథ రథయాత్ర. భక్తి, ధర్మం, సమానత్వానికి ప్రతీకగా నిర్వహించే మహోన్నత ఆధ్యాత్మిక వేడుక అయిన పూరీ జగన్నాథ రథయాత్ర దేశం వెలుపల కూడా వైభవంగా జరుగుతోంది. ఇప్పటిదాకా అమెరికా, ఐరోపాల్లో మాత్రమే వైభవంగా కదిలిన రథయాత్ర చక్రాలు ఇప్పుడు గల్ఫ్ దేశాల్లో కూడా భక్తి పారవశ్యంతో ముందుకు కదులుతున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఈసారి జరిగిన జగన్నాథ రథయాత్ర భక్తకోటి



నిరాజనం అందుకుంది. రాస్ అల్ ఖైమాలోని ప్రవాసీ సంఘం తెలుగు తరంగిణి ఇస్కాన్ సౌజన్యంతో ఇటీవల నిర్వహించిన పూరీ జగన్నాథ యాత్రలో దుబాయి, షార్జా, ఇతర ఎమిరేట్ల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పసుపు రంగు వస్త్రంతో వచ్చిన జగన్నాథుడి రథాన్ని చూసి ప్రవాసీ భక్తులు భక్తిపారవశ్యంతో ఆనందభాష్పాలు రాల్చారు. రథాల ఎత్తు, చక్రాల సంఖ్య, అలంకరణలన్నీ శాస్త్రోక్తంగా వేద పండితుల మార్గదర్శకత్వంలో జరిగినట్లుగా యాత్ర ముఖ్య నిర్వాహకుల్లో ఒకరైన తెలుగు తరంగిణి అధ్యక్షుడు వక్కలగడ్డ వెంకట సురేష్ వెల్లడించారు. కార్యక్రమంలో ఇస్కాన్ దామోదర దేశ్ యాత్రా నాయకులు శ్రీవల్లభ దాస్, సీతా చారు దేవి దాసి, మురళీ చరణ్ దాస్, పాలక జగన్నాథ ప్రభుజీ భక్తులకు ప్రవచనాలు బోధించారు. వివిధ ఎమిరేట్ల నుంచి భక్తజన సందోహంతో జగన్నాథ రథయాత్ర ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భక్తుల జయజయధ్వానాలు, హరినామ సంకీర్తనలు, గోవింద నామస్మరణలతో పరిసరాలన్నీ భక్తిమయంగా మారాయి. తెలుగు తరంగిణి ప్రతినిధులు సీహెచ్ శ్రీనివాసరావు, కిరణ్, బ్రహ్మానందరావు, కేదార్, ప్రసాద్, రవి, శివానంద్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన భార్గవి, కరిష్మా తమ వాక్చాతుర్యంతో అందర్నీ ఆకట్టుకున్నారు.







# పెన్సిల్వేనియాలో వన భోజనాల సందడి




**పార్కులో 550 మందికి పైగా తెలుగువారి కోలాహలం**

**నోరూరించిన వంటకాలు.. అలరించిన క్రీడా పోటీలు**

**53 ఏళ్ల తెలుగు ఐక్యతా స్ఫూర్తిని చాటిన వేడుక**







**ఓక్స్ (పెన్సిల్వేనియా):** తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ డెలావేర్ వ్యాలీ (TAGDV) ఆధ్వర్యంలో 'వనభోజనాలు–2026' వేడుకలు పెన్సిల్వేనియాలోని లోయర్ పెర్కియోమెన్ వ్యాలీ పార్కులో అత్యంత వైభవంగా జరిగాయి. అమెరికాలో 53 ఏళ్లుగా తెలుగు భాష, సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తున్న ఈ సంస్థ నిర్వహించిన వేడుకల్లో పెన్సిల్వేనియా, డెలావేర్, న్యూజెర్సీ రాష్ట్రాల నుంచి 550 మందికి పైగా తెలుగు కుటుంబాలు పాల్గొని అలరించాయి.

**రుచికరమైన విందు.. ఆకట్టుకున్న క్రీడలు:** ఉదయాన్నే 6.30 గంటలకే




రంగంలోకి దిగిన స్వచ్ఛంద సేవకులు (వాలంటీర్లు) పార్క్‌లోనే వేడివేడిగా పూర్తిస్థాయి భోజనాలను సిద్ధం చేశారు. స్థానిక మహిళలు (అన్నపూర్ణలు) ఇళ్ల నుంచి తెచ్చిన రకరకాల వంటకాలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భోజనాల అనంతరం చిన్నారులకు, పెద్దలకు నిర్వహించిన ఆటపాటలు, క్రీడా పోటీలు ఎంతగానో అలరించాయి. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమానికి పలు ప్రాంతీయ తెలుగు సంఘాల నాయకులతో పాటు NATS అధ్యక్షుడు మదన్ పాములపాటి, TAGDV పూర్వ అధ్యక్షులు హరినాథ్ దొడ్డపనేని, రవి పొట్లూరి, హరి బూంగతావుల, ముజీబుర్ రెహమాన్ షేక్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంఘాలన్నీ ఐక్యంగా ముందుకు సాగినప్పుడే మన సంస్కృతి మరింత బలోపేతమవుతుందని నాయకులు పేర్కొన్నారు.

సంస్థ అధ్యక్షుడు హరీష్ అన్నాబత్తుల, ఉపాధ్యక్షుడు సురేష్ బొండుగుల, కార్యదర్శి శివ అనంత, కోశాధికారి మధు బుడటి, జాయింట్ సెక్రటరీ లావా ఇనాంపూడి, జాయింట్ ట్రెజరర్ స్వాతి కొండేటిలతో పాటు ఈసీ కమిటీ సభ్యులు, వాలంటీర్లు ఈ వేడుకను విజయవంతం చేశారు. సాయంత్రం 5.30 గంటలకల్లా పార్కును శుభ్రం చేసి యథావిధిగా అప్పగించడంలో వాలంటీర్లు చూపిన క్రమశిక్షణను పలువురు అభినందించారు.







# నమ్మకం కలిగించడమే లీకేజీ నియంత్రణ బిల్లు లక్ష్యం

దేశవ్యాప్తంగా అన్ని పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీలకు అడ్డుకట్ట వేసే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పబ్లిక్ ఎగ్జామినేషన్(ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు-2026పై రాజ్యసభకు రానుంది. ఈ బిల్లును ఇప్పటికే లోక్‌సభ ఆమోదించగా ఎగువసభలో దీనిపై సుదీర్ఘ చర్చ జరగనుంది. పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించడం, ప్రశ్నపత్రాల లీకేజీలు, మోసపూరిత చర్యలు, ఇతర అక్రమాలకు పాల్పడే వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునేలా ఈ బిల్లును రూపొందించారు. ఇటీవలి కాలంలో దేశంలోని పలు పరీక్షల్లో చోటుచేసుకున్న అవకతవకల నేపథ్యంలో పరీక్షా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని కేంద్రం చెబుతోంది.




# అమాంతం బస్సుకు అడ్డుగా

# మహిళ సాహసం

పోలీస్ వ్యాన్ ముందు నిల్చుని విద్యార్థులకు మద్దతుగా నిలిచిన ఓ మహిళ దృశ్యాలు వైరల్ అయిన కొద్దిరోజులకే.. మరో వీడియో వెలుగులోకి వచ్చింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో రైతుల ఆందోళన సందర్భంగా ఓ మహిళా పోలీస్ ఆఫీసర్ చూపిన ధైర్యసాహసం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నగరంలోకి రైతులు ప్రవేశించకుండా అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన బస్సును నిరసనకారులు ముందుకు నెట్టేందుకు యత్నించగా.. ట్రాఫిక్ అండ్ క్రైమ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ) మోనికా శుక్లా బస్సుకు ఎదురుగా నిల్చుని దానిని అడ్డుకున్నారు. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఆమెను పలువురు 'భోపాల్ లేడీ సింగం'గా అభివర్ణిస్తున్నారు. సీఎం మోహన్ యాదవ్ నివాసం వైపు రైతులు భారీగా ర్యాలీగా వెళ్లేందుకు యత్నించారు. పోలీసులు అదనపు బారికేడ్లుగా పాఠశాల బస్సులను రోడ్డుపై నిలిపారు. అయితే.. నిరసనకారులు వాటిని తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు యత్నించారు. బస్సు ముందుకు కదులుతుండటాన్ని గమనించిన మోనికా.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా దానిముందు నిలబడి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఆమెను ధైర్యసాహసాల్ని చూసిన అన్నదాతలు.. చివరకు బస్సును వదిలేశారు. ఈ ఘటనపై మోనికా శుక్లా స్పందిస్తూ.. తానేమీ అసాధారణ పనేమీ చేయలేదని, విధి నిర్వహణలో భాగంగానే అలా చేశానని చెప్పారు. పరిస్థితిని అంచనా వేసి తక్షణమే నిర్ణయం తీసుకుని బస్సు ముందు నిలబడ్డానని, ఆ సమయంలో ఎలాంటి భయమూ కలగలేదన్నారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా చూడటం పోలీసుల బాధ్యత అని ఆమె తెలిపారు.

# మధ్యాహ్న భోజనంలో చికెన్ బిర్యానీ

## తమిళనాడు సీఎం విజయ్ ప్రభుత్వ నిర్ణయం



తమిళనాడు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కింద వారానికి ఒకసారి చికెన్ బిర్యానీ అందించే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ విషయాన్ని పాఠశాల విద్యాశాఖ మంత్రి ఏ. రాజ్‌మోహన్ వెల్లడించారు. ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రి విజయ్‌కు అధికారికంగా పంపించామని, ప్రస్తుతం ఆయన పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తమిళనాడులో మధ్యాహ్న భోజన పథకం కాలక్రమేణా అనేక మార్పులు చూసిందని మంత్రి రాజ్‌మోహన్ గుర్తుచేశారు. జస్టిస్ పార్టీ కాలంలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని కామరాజ్ విస్తరించారని, కరుణానిధి గుడ్లను ప్రవేశపెట్టారని తెలిపారు. ఇక, ఎంజీఆర్, జయలలిత మరిన్ని పోషకాహార అంశాలను జోడించారని చెప్పారు. అదే తరహాలో విద్యార్థులకు వారానికి ఒకసారి చికెన్ బిర్యానీ అందించాలని తాను ప్రతిపాదించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కో విద్యార్థి భోజనానికి సుమారు రూ.15 ఖర్చు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఉదయం అల్పాహార పథకంలో ప్రస్తుతం ఇస్తున్న ఉప్మా వంటి పదార్థాలకు బదులుగా మరింత పోషకవిలువలు, వైవిధ్యం ఉన్న ఆహారాన్ని అందించే దిశగా కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు చెప్పారు. కాగా, చికెన్ బిర్యానీని మిడ్-డే మీల్‌లో చేర్చడంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఆర్థిక భారం, అమలు విధానం, పోషకాహార ప్రమాణాలు, సరఫరా వ్యవస్థ వంటి అంశాలను సమీక్షించిన తర్వాతే ప్రభుత్వం నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.



# ప్రధాని మోదీపై ఫేక్ ప్రచారం

ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేసినట్లు ఆయన సంతకంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లేఖ పూర్తిగా ఫేక్ అని కేంద్ర ప్రభుత్వ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం నిర్ధారించింది. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి అలాంటి లేఖ ఏదీ విడుదల కాలేదని, మోదీ కూడా దానిపై సంతకం చేయలేదని స్పష్టం చేసింది. నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ ఫేక్ లెటర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అధికారిక వర్గాల నుంచి నిర్ధారణ చేసుకోకుండా ఇలాంటి సందేశాలను నమ్మకూడదని, ఫార్వర్డ్ చేయకూడదని 'ఎక్స్' వేదికగా సూచించింది పీఐబీ. 'ప్రధాని సంతకంతో ప్రచారంలో ఉన్న లేఖ పూర్తిగా ఫేక్. తప్పుడు పత్రాలు, నకిలీ మెసేజ్ల ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడం, తప్పుగా ప్రచారం చేయడం, కొన్ని సందర్భాల్లో ఆర్థిక మోసాలకు పాల్పడటం జరుగుతుంది' అని తెలిపింది. వైరల్ పోస్టులను ఆధారంగా చేసుకుని వ్యక్తిగత, ఆర్థిక వివరాలను షేర్ చేసుకోవద్దని, పెట్టుబడుల వంటి నిర్ణయాలు తీసుకోవద్దని పౌరులకు సూచించింది పీఐబీ. అనుమానాస్పద పోస్టులు, నకిలీ పత్రాలు కనిపిస్తే పీఐబీ ఫ్యాక్ట్ చెక్ బృందానికి వాట్సాప్ లేదా ఈ-మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరింది. కృత్రిమ మేధ ఆధారిత నకిలీ కంటెంట్, ఫోర్జరీ పత్రాలు పెరుగుతున్న నేపథ్యంలో ఏ సమాచారాన్నైనా అధికారిక వర్గాలు ధ్రువీకరించాకే నమ్మాలని అధికారులు సూచిస్తున్నారు.

# దిగువ సభకు వందేమాతరం బిల్లు



వందేమాతరం గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించే బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభలో ఆమోదం పొందిన బిల్లుకు లోక్‌సభ కూడా తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలో ఇది చట్ట రూపం దాల్చనుంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేడు మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. జాతీయ గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించేలా నేషనల్ ఆనర్ యాక్ట్-1971 చట్టంలో మార్పుల కోసం కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చిన విషయం తెలిసిందే. రాజ్యాంగం, జాతీయ జెండా, జాతీయ గీతాన్ని అవమానించిన వారికి ప్రస్తుతం గరిష్ఠంగా మూడేళ్ల వరకూ జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. ఇకపై జాతీయ గేయాన్ని అవమానించిన వారికి కూడా ఇదే శిక్ష పడేలా చట్టంలో మార్పులు చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపిన ఈ గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో కేంద్రం ఈ గేయానికి మరిన్ని రక్షణలు కల్పిస్తూ తాజా బిల్లును తీసుకొచ్చింది. బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ 1875లో ఈ గేయాన్ని రచించారు. ఆనంద్‌మఠ్ నవలలో భాగంగా తొలిసారి 1882లో ఈ గేయం ప్రచురితమైంది. ఇక ప్రభుత్వ కార్యక్రమాల్లో జాతీయ గేయం ఆలాపనకు సంబంధించి కేంద్రం ఇటీవల రాష్ట్రాలకు నూతన మార్గదర్శకాలను కూడా జారీ చేసింది.రాజ్యసభలో ఈ బిల్లును జులై 24న ప్రవేశపెట్టగా జులై 29న ఆమోదం లభించింది. నేడు లోక్‌సభ కూడా బిల్లుకు ఆమోదం తెలిపింది. నీట్ పేపర్ లీక్ వ్యతిరేకంగా ప్రతిపక్షాల నిరసనల నడుమ రెండు సభల్లోనూ బిల్లుకు ఆమోదం లభించింది.

# కలవరపెడుతున్న కార్చిచ్చు

## అడవి అగ్నికి ఆహుతి, తల్లడిల్లుతున్న ఫ్రాన్స్ ప్రజలు



ఫ్రాన్స్ నైరుతి ప్రాంతంలోని గిరోండ్ అడవుల్లో చెలరేగిన కార్చిచ్చు భారీ విధ్వంసం సృష్టిస్తోంది. ఇప్పటికే వేలాది హెక్టార్ల అడవి అగ్నికి ఆహుతి అయింది. తీవ్ర వేడి, దీర్ఘకాలిక కరువు పరిస్థితులు, బలమైన గాలులు మంటలను మరింత వేగంగా వ్యాపింపజేసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ కార్చిచ్చు ఇప్పటివరకు పారిస్ నగర వైశాల్యానికి నాలుగు రెట్లకు సమానమైన ప్రాంతాన్ని దహనం చేసింది. లక్షలాది మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వేలాది మంది అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్ వరకు చేరే అవకాశం ఉందని వాతావరణ అధికారులు అంచనా వేస్తున్నారు. పొడి గాలుల కారణంగా ఇప్పటికే అదుపులోకి వచ్చిన ప్రాంతాల్లో కూడా మంటలు మళ్లీ చెలరేగవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే కొన్ని ప్రాంతాల్లో ప్రజలు తిరిగి ఇళ్లకు వెళ్లకుండా ఆంక్షలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం భారీ మంటలు ఫ్రాన్స్‌లోని అణు కేంద్రాలు, రఫేల్ యుద్ధ విమానాల తయారీ యూనిట్ల వైపు వేగంగా దూసుకొస్తున్నాయి. ఫ్రాన్స్ అణ్వాయుధ వ్యవస్థకు సంబంధించిన ప్రదేశాలతో పాటు, అత్యంత కీలక రక్షణ, ఏరోస్పేస్ సౌకర్యాలున్న ప్రాంతానికి కేవలం 12 కిలోమీటర్ల దూరంలో మంటలు ఉన్నాయి. మంటల వల్ల ఈ కీలక కేంద్రాలకు నష్టం జరగకుండా ఉండేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మంటలు వ్యాపించకుండా ఉండేందుకు ఈ కేంద్రాలకు సమీపంలో ఉన్న చెట్లను బుల్డోజర్లతో తొలగిస్తున్నారు.



# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రతరం

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతకంతకూ తీవ్రం అవుతున్నాయి. తాజాగా ఇరాన్ ఓ చైనా కంపెనీపై దాడి చేసింది. ఉత్తరకువైట్‌లోని కంపెనీపై గురువారం ఉదయం మిసైల్ దాడికి దిగింది. ఈ ఘటనలో కంపెనీ భవనం భారీగా దెబ్బతినగా ఒక వర్కర్ మృతి చెందారు. ఈ దాడిని ఖండిస్తూ కువైట్ రక్షణ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

ఇరాన్‌పై మరో విడత దాడులను ముగించామని అమెరికా ప్రకటించిన గంటల వ్యవధిలోనే ఈ ప్రతీకార దాడులు వెలుగు చూశాయి. అంతకుముందు జోర్డాన్‌లోని తమ స్థావరంపై దాడికి ప్రతీకారంగా ఇరాన్‌ను టార్గెట్ చేశామని అమెరికా తన ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు పశ్చిమాసియా వ్యవహారాలను పర్యవేక్షించే యూఎస్ సైనిక విభాగం సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టింది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ (ఐఆర్‌జీసీ) లక్ష్యంగా పలుమార్లు దాడులు జరిపామని సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఐఆర్‌జీసీకి చెందిన కమాండ్ సెంటర్లు, తీరప్రాంత గస్తీ వ్యవస్థలు, ఇతర రక్షణ రంగ స్థావరాలపై దాడులు చేశామని తెలిపింది. జోర్డాన్‌లో అమెరికా సైనికులు ఉన్న స్థావరంపై దాడులకు గట్టి బదులిస్తామని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ అంతకుముందే ఇరాన్‌కు గట్టి హెచ్చరిక చేశారు. ఇక ఇరాక్‌లోని ఇరాన్ అనుబంధ మిలిటెంట్లపై యూఎస్ బుధవారం దాడులు చేసిన విషయం తెలిసిందే. సౌదీతో కలిసి చేసిన ఈ దాడుల్లో 20 మంది సాయుధులతో పాటు ఆరుగురు ఇరాన్ సలహాదారులు మరణించారు. ఇదిలా ఉంటే, ఈజిప్ట్‌లోని డామియెట్టా పోర్టుపై బుధవారం జరిగిన డ్రోన్ దాడిలో రెండు సహజవాయువు రవాణా నౌకల్లో మంటలు చెలరేగాయి. అయితే, ఈ డ్రోన్ దాడికి కారకులు ఎవరో ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలిసింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు చల్లార్చేందుకు ఈజిప్ట్ కొంతకాలంగా ప్రయత్నిస్తోంది. అయితే, పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం ఇప్పటివరకూ ఈజిప్ట్‌పై నేరుగా పడలేదని నిపుణులు చెబుతున్నారు. తాజా దాడి ఇరాన్ చేసినట్టు తేలితే మాత్రం గల్ఫ్ యుద్ధం మరింత ముదిరినట్టేనని అంటున్నారు.

# ఇరాన్‌కు ఆయుధాలిచ్చి నన్ను నిరాశ పరచొద్దు : ట్రంప్

## చైనా, రష్యా అధినేతలు తన మొరాలకిస్తారని నమ్మకం



ఇరాన్‌కు చైనా ఆయుధాలను విక్రయిస్తే తాను తీవ్ర నిరాశకు గురవుతానని అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాన్‌కు ఎలాంటి సైనిక ఆయుధాలు సరఫరా చేయబోమని చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ గతంలో తనకు స్వయంగా హామీ ఇచ్చారని, ఆ మాటపై ఆయన నిలబడతారని ఆశిస్తున్నట్లు చెప్పారు .ఓవల్ ఆఫీస్‌లో విలేకరులతో మాట్లాడిన సందర్భంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాబోయే కొన్ని వారాల్లో ఇరాన్, చైనా నుంచి దాదాపు 400 భుజాలపై ఉంచి ప్రయోగించే క్షిపణులను అందుకోనుందనే వార్తల ఆధారంగా విలేకరులు ప్రశ్నించగా ట్రంప్ ఈ విధంగా స్పందించారు.‘ఇది నిజంగా ఆశ్చర్యపరిచే విషయమే అవుతుంది. ఇరాన్‌కు ఆయుధాలు ఇవ్వబోమని షీ జిన్‌పింగ్ నాకు చాలా స్పష్టంగా చెప్పారు. ఒకవేళ అలా చేస్తే నేను తీవ్రంగా నిరాశ చెందుతానని కూడా ఆయనకు తెలుసు’ అని ట్రంప్ పేర్కొన్నారు.ఇటీవల సీఎన్ఎన్ ప్రచురించిన ఇంటెలిజెన్స్ నివేదిక ప్రకారం, విదేశీ మిత్రదేశాల సహకారంతో తన వైమానిక రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసుకునేందుకు ఇరాన్ ప్రయత్నిస్తోందని, చైనా కూడా కొత్త ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను పంపేందుకు సిద్ధమవుతోందని తెలిపింది. అయితే దీనిపై ట్రంప్ స్పందిస్తూ, చైనా, రష్యాలు ఇరాన్‌కు ఆయుధాలు విక్రయించవద్దని గతంలోనే హెచ్చరించినట్లు గుర్తుచేశారు.తన ‘ట్రూత్ సోషల్’ మీడియా వేదికగా స్పందించిన ట్రంప్.. చైనా, రష్యాలు ప్రస్తుతం ఇరాన్‌కు ఎలాంటి సైనిక సహాయం అందించడం లేదని తాను భావిస్తున్నట్లు తెలిపారు. ‘ఒకవేళ వారు ఆ పని చేస్తే అది వారికి చాలా చెడు పరిణామాలకు దారితీస్తుంది. అది ఎంతమాత్రం వారి ప్రయోజనాలకు అనుకూలమైనది కాదు’ అని ట్రంప్ పేర్కొన్నారు. గత మే నెలలో బీజింగ్‌లో జరిగిన సమావేశంలో, ఏ పరిస్థితిలోనూ ఇరాన్‌కు ఆయుధాలు ఇవ్వబోమని జిన్‌పింగ్ స్పష్టమైన హామీ ఇచ్చారని ట్రంప్ తెలిపారు. ‘మా మధ్య ఉన్న సంబంధాల దృష్ట్యా నేను ఆయన మాటను నమ్ముతున్నాను’ అని ట్రంప్ చెప్పారు. అలాగే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ఇదే తరహా హామీ ఇచ్చారని ట్రంప్ వెల్లడించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం జరుగుతున్నప్పటికీ, అమెరికా ఆయుధ విధానాన్ని పుతిన్ అర్థం చేసుకున్నారని తెలిపారు. ‘నేను నేరుగా ఉక్రెయిన్‌కు ఆయుధాలు అమ్మను, కేవలం నాటో దేశాలకే విక్రయిస్తాను. వారు పూర్తి ధర చెల్లించి కొనుగోలు చేస్తారు. ఆ తర్వాత ఆ ఆయుధాలను వారు ఎలా పంపిణీ చేస్తారో నాకు తెలియదు’ అని పుతిన్‌కి చెప్పినట్టు ట్రంప్ గుర్తుచేసుకున్నారు. ఇద్దరు అగ్రనాయకుల వ్యక్తిగత హామీలపైనే తాను ఆధారపడుతున్నానని స్పష్టం చేస్తూ, ‘వారు నన్ను నిరాశపరుస్తారని నేను అనుకోవడం

## ఏఐని ముప్పు కోణంలో చూడొద్దు

కొన్ని ప్రముఖ పరిశోధనా సంస్థలు, కొందరు వ్యక్తులు ఏఐ అభివృద్ధిని తీవ్ర భయాలతో, ముప్పు కోణంలో చూస్తున్నాయని జుకర్‌బర్గ్ మండిపడ్డారు. ఏఐ వల్ల మానవాళికి పెను ముప్పు ఉందనే ప్రచారంలో వాస్తవ దూరమైన అంశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కొద్దిమంది చేతుల్లోనే ఏఐ సాంకేతికత ఉండకుండా, ఎక్కువ మందికి అందుబాటులోకి రావాలని ఆయన బలంగా వాదించారు. కేంద్రీకృత ఏఐ ద్వారా అందరికీ ప్రయోజనం చేకూరుస్తామనే భావన సరికాదని, అది అసాధ్యమని జుకర్‌బర్గ్ స్పష్టం చేశారు. ప్రపంచంలో వివిధ రకాల అభిప్రాయాలు, విలువలు కలిగిన మనుషులు ఉంటారని, అందరికీ ఒకే రకమైన ఏఐ సరిపోదన్నారు. దీనికి బదులుగా ప్రతి ఒక్కరి అవసరాలకు తగినట్లుగా పర్సనలైజ్డ్ సూపర్ ఇంటెలిజెన్స్ ) అందుబాటులోకి రావాలని ఆయన ఆకాంక్షించారు.మరోవైపు, ఏఐ సాంకేతికత దుర్వినియోగం కాకుండా కఠిన భద్రతా పరీక్షలు, పకడ్బందీ నిబంధనలు ఉండాలని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడీ ఇటీవల వాదించారు.



# సరిహద్దు వెంబడి చైనా దూకుడు..

భారత సరిహద్దుకు సమీపంలో చైనా తన అత్యాధునిక 5వ తరం జే-20 ఫైటర్ జెట్స్‌ను మోహరించినట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. కమర్షియల్ శాటిలైట్ చిత్రాల్లో ఈ విషయం వెలుగులోకి వచ్చినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. వాస్తవాధీన రేఖకు సమీపంలోని జింజియాంగ్, డామ్‌జంగ్ వైమానికస్థావరాల్లో చైనా ఈ విమానాలను రెడీగా పెట్టింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, జింజియాంగ్ ప్రావిన్స్‌లోని హుటాన్ ఎయిర్‌బేస్‌లో చైనా 8 జే-20 విమానాలను మోహరించింది. లద్దాఖ్‌లోని భారత వైమానిక స్థావరం దౌలత్ బేగ్ ఓల్డీకి సుమారు 254 కిలోమీటర్ల దూరంలో హుటాన్ స్థావరం ఉంది. ఇక టిబెట్‌లోని లాసా ప్రీఫెక్చర్‌లో గల డామ్‌జంగ్ ఎయిర్‌బేస్‌లో మరో నాలుగు జే-20 విమానాలు ఉన్నట్టు శాటిలైట్ చిత్రాల్లో బయటపడింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ ప్రాంతం నుంచి సుమారు 344 కిలోమీటర్ల దూరంలో డామ్‌జంగ్ ఎయిర్‌బేస్ ఉంది. హుటాన్ ఎయిర్‌బేస్ చిత్రాలను జులై 9న, డామ్‌జంగ్ ఎయిర్‌బేస్ చిత్రాలను జూన్ 24న తీశారు. 5వ తరం ఫైటర్ జెట్స్ అయిన జే-20 విమానాలు శత్రుదేశాల రాడార్ కంటికి చిక్కవన్న పేరుంది. చైనా ఎయిర్‌ఫోర్స్‌లో ఇవే అత్యాధునిక విమానాలని అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇలాంటి విమానాలను చైనా ఈ మధ్యకాలంలో తరచూ సరిహద్దు వెంబడి మోహరిస్తోందని అంటున్నారు. గతంలో హుటాన్, డామ్‌జంగ్ ఎయిర్‌బేస్‌లో జే-20 విమానాలు స్వల్పంగా ఉండేవని సమాచారం. ఈ మధ్యకాలంలో వీటి సంఖ్య పెరుగుతూ వస్తోంది. టిబెట్, జింజియాంగ్ ప్రావిన్స్‌లో మిలిటరీ మౌలిక వసతులను ఆధునికీకరించే ప్రయత్నాల్లో భాగంగా చైనా ఈ జెట్స్‌ను మోహరిస్తోందన్న కామెంట్స్ ఉన్నాయి. భారత్ అవసరాలకు సరిపడా ఫైటర్ జెట్స్ ప్రస్తుతం అందుబాటులో లేవని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో చైనా తన అత్యాధునిక జెట్స్‌ను వాస్తవాధీన రేఖ సమీపానికి తరలించడం కీలక పరిణామమని వ్యాఖ్యానిస్తున్నారు.

# జావెలిన్ త్రో ఫైనల్లో ముగ్గురు భారతీయులు

గ్లాస్గో: కామన్వెల్త్ గేమ్స్ జావెలెన్ త్రో విభాగంలో భారత అథ్లెట్లు ఘన విజయం సాధించారు. స్టార్ అథ్లెట్, ఒలింపిక్ విజేత నీరజ్ చోప్రాతో పాటు మరో ఇద్దరు భారత క్రీడాకారులు ఫైనల్ పోరుకు అర్హత సాధించి పతక ఆశలను సజీవంగా నిలిపారు. క్వాలిఫైయింగ్ రౌండ్‌లో మొత్తం 18 మంది అథ్లెట్లు పోటీపడగా... భారత్ నుంచి ప్రాతినిధ్యం వహించిన నీరజ్ చోప్రా 79.61 మీటర్లు, రోహిత్ యాదవ్ 78.37 మీటర్లు, యశ్‌వీర్ సింగ్ 78.36 మీటర్ల దూరం ఈటెను విసిరి ఫైనల్‌కు అర్హత పొందారు. ఓవరాల్ క్వాలిఫైయింగ్ ర్యాంకింగ్స్‌లో నీరజ్ చోప్రా 5వ స్థానంలో నిలవగా రోహిత్ యాదవ్ 9వ, యశ్‌వీర్ సింగ్ 10వ స్థానాలను దక్కించుకున్నారు. పాకిస్తాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ (78.63 మీటర్లు) 7వ స్థానంలో నిలిచాడు. పోటీ జరిగిన సమయంలో గ్లాస్గోలో వేగంగా వీచిన గాలులు అథ్లెట్ల ప్రదర్శనపై తీవ్ర ప్రభావం చూపాయి. వాతావరణం ప్రతికూలంగా మారడంతో డైరెక్ట్ క్వాలిఫికేషన్ మార్క్ అయిన 84 మీటర్ల మార్కును ఏ ఒక్క అథ్లెట్ కూడా చేరుకోలేకపోవడం గమనార్హం. ఈ రౌండ్‌లో శ్రీలంకకు చెందిన రుమేష్ తరంగ పతిరగే అత్యుత్తమంగా 82.84 మీటర్లు విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. ఆ తర్వాత స్థానాల్లో అందర్సన్ పీటర్స్ (81.29 మీ., గ్రెనెడా), డా స్మిత్ (80.64 మీ., సౌతాఫ్రికా), బెన్ ఈస్ట్ (80.38 మీ., ఇంగ్లాండ్) వరుసగా నిలిచారు. ఫైనల్ పోరు శుక్రవారం రాత్రి 10:15 గంటలకు ప్రారంభం కానుంది. ముగ్గురు భారతీయ అథ్లెట్లు ఫైనల్‌కు చేరుకోవడంతో ఈసారి భారత్‌కు పతకం ఖాయమని క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




◆ **తుది పోరుకు అర్హత సాధించిన నీరజ్ చోప్రా, రోహిత్, యశ్‌వీర్**



## హాకీ ప్లేయర్లకు కాషాయం జెర్సీ

**- కలర్ మార్పును సమర్థించుకున్న హాకీ ఇండియా**

న్యూఢిల్లీ: హాకీ వరల్డ్ కప్ కోసం భారత జట్టు కొత్త జెర్సీలో దర్శనమివ్వనుంది. నెదర్లాండ్స్, బెల్జియం దేశాల్లో వచ్చే నెల 15వ తేదీ నుంచి జరిగే వరల్డ్ కప్‌లో టీమిండియా ప్లేయర్లు కాషాయం రంగు జెర్సీల్లో ఆడనున్నారు. గతంలో ఉన్న బ్లూ కలర్ జెర్సీలను మార్చేశారు. దీనిపై హాకీ ఇండియా ఓ స్టేట్‌మెంట్ రిలీజ్ చేసింది. సంప్రదాయ బ్లూ కిట్స్ స్థానంలో.. కాషాయ కిట్స్‌లో భారత మహిళల, పురుషుల హాకీ ప్లేయర్లు కనిపిస్తారని హాకీ ఇండియా పేర్కొంది. జెర్సీ రంగు మార్పు గురించి మాజీ కెప్టెన్ వీరేన్ రస్కిన్హా ప్రశ్నించారు. అయితే సాంకేతిక అవసరాల దృష్ట్యా జెర్సీ కలర్‌ను మార్చినట్లు హాకీ ఇండియా స్పష్టం చేసింది. బ్లూ రంగు సింథటిక్ పిచ్‌లపై విజిబిలిటీ పెంచేందుకు జెర్సీ రంగును కాషాయానికి మార్చినట్లు హాకీ ఇండియా చెప్పింది. ఇటీవల సోషల్ మీడియాలో హాకీ ఇండియా కొత్త జెర్సీలపై ఓ పోస్టు కూడా పెట్టింది. జెర్సీ కలర్, డిజైన్ వెనుక కథ ఉన్నట్లు పేర్కొంది. కొత్త జెర్సీలు భారతదేశ గర్వానికి సంకేతమని చెప్పింది. ప్లేయర్లు, సపోర్ట్ స్టాఫ్‌తో సంప్రదించిన తర్వాత ఆ రంగును మార్చినట్లు హాకీ ఇండియా వెల్లడించింది. కాషాయం రంగు.. ధైర్యానికి, త్యాగానికి, విజయానికి సంకేతంగా నిలుస్తుందని తన ప్రకటనలో హాకీ ఇండియా తెలిపింది. ప్రస్తుతం హాకీ పిచ్‌లు అన్నీ బ్లూ రంగులో ఉంటున్నాయని, సింథటిక్ పిచ్‌లు బ్లూ కలర్‌లో ఉండడం వల్ల.. బ్లూ జెర్సీలో ఇండియా ప్లేయర్లు ఆడడం ఇబ్బందిగా మారినట్లు గుర్తించారు. జెర్సీలు బ్లూ.. పిచ్ బ్లూ కావడం వల్ల.. ప్లేయర్ల మధ్య సమన్వయం లోపిస్తోందని భావించారు. అయితే ప్లేయర్ల మధ్య విజిబులిటీ పెంచేందుకే.. జెర్సీ కలర్‌ను మార్చినట్లు హాకీ ఇండియా చెప్పింది.

## బంగ్లాదేశ్ సురక్షితమైన దేశం

**టీమిండియా వస్తుందని ఆశిస్తున్నాం: తమీమ్ ఇక్బాల్**

బంగ్లాదేశ్‌లో టీమిండియా పర్యటనపై సందిగ్ధత ఇంకా కొనసాగుతూనే ఉంది. షెడ్యూల్ ప్రకారం గత ఏడాది ఆగస్టులోనే భారత్ మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్ కోసం బంగ్లాదేశ్ వెళ్లాల్సి ఉంది. అయితే అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఆ పర్యటనను ఈ ఏడాది సెప్టెంబర్‌కు వాయిదా వేశారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో బీసీసీఐ ఈ పర్యటనపై పునరాలోచనలో పడింది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు తమీమ్ ఇక్బాల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడూ కీలక వ్యాఖ్యలు చేశారు. “భారత్‌తో సిరీస్‌పై ఇప్పుడే కచ్చితంగా చెప్పలేను. కానీ టీమిండియా తప్పకుండా బంగ్లాదేశ్‌లో పర్యటిస్తుందని ఆశిస్తున్నాను. దీనిపై ఇప్పటికే బీసీసీఐతో సంప్రదింపులు, ఈ-మెయిల్ చర్చలు జరుగుతున్నాయి. బంగ్లాదేశ్ ఎంతో సురక్షితమైన దేశం, ఇక్కడ భద్రతాపరమైన ఇబ్బందులేమీ ఉండవు అని స్పష్టం చేశారు.

## కామెన్వెల్త్ గేమ్స్‌లో ఒంటి చేత్తో స్వర్ణం




**-100 మీటర్లలో పసిడితో మెరిసిన దిలీప్ గవిత్**

**- గురువు వైజ్‌నాథ్ కాలేకు అంకితమిచ్చిన పారా అథ్లెట్**

గ్లాస్గో: జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలనే సంకల్పం ఉంటే ఎంతటి అవరోధాలనైనా అధిగమించవచ్చని నిరూపించాడు పారా అథ్లెట్ దిలీప్ గవిత్. కామన్వెల్త్ గేమ్స్ 2026లో పురుషుల 100 మీటర్ల T47 విభాగంలో 10.71 సెకన్ల వ్యవధిలో రేసును పూర్తి చేసి సంచలన ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. సాధారణంగా విజయం సాధించిన అనంతరం క్రీడాకారులు వేడుకల్లో మునిగి తేలుతారు. కానీ దిలీప్ మాత్రం పసిడి గెలిచిన వెంటనే మైదానంలో తన గురువు, కోచ్ అయిన వైజ్‌నాథ్ కాలే కోసం కళ్లతో వెతికాడు. ఆయన కనిపించగానే చిన్నపిల్లాడిలా ఎగిరి గంతేసి ఆనందం వ్యక్తం చేశాడు.

**దారి చూపిన దాత.. జీవితాన్ని మార్చిన కోచ్**

మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా తోరణ్ డోంగ్రి గ్రామానికి చెందిన దిలీప్ చిన్నతనంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి కిందపడటంతో కుడిచేయి తీవ్రంగా దెబ్బతింది. స్థానిక ఆయుర్వేద వైద్యుడి అరకొర చికిత్స కారణంగా చేయి తీసివేయాల్సి వచ్చింది. కనీసం సరైన భోజనం కూడా లేని పేదరికంలో ఉన్న దిలీప్‌ను 11ఏళ్ల వయసులో కోచ్ కమ్ టీచర్ వైజ్‌నాథ్ కాలే గుర్తించారు. అతడికి ఆశ్రయం కల్పించి, తిండి పెట్టి, చదువుతో పాటు అథ్లెటిక్స్ శిక్షణ ఇప్పించారు. “ఆయన నా గురువు కంటే ఎక్కువ. ఆయన ఇంట్లోనే ఉంటూ, ఆయన పెంపకంలోనే పెరిగాను. ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం వైజ్‌నాథ్ సార్ మాత్రమే. ఈ విజయాన్ని గురుపూర్ణిమ సందర్భంగా నా గురువుకే అంకితం ఇస్తున్నా” అని దిలీప్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. దిలీప్ ప్రదర్శనపై కోచ్ వైజ్‌నాథ్ కాలే స్పందిస్తూ.. “నేను దిలీప్‌ను దత్తత తీసుకున్నాను. నా ఇంటి పేరు ఇవ్వలేకపోవచ్చు కానీ, అతడు నా సొంత బిడ్డతో సమానం. అతడి కష్టం ఈ రోజు దేశానికి గర్వకారణంగా మారింది” అని ఆనందం వ్యక్తం చేశారు.

## ఏ బౌలర్‌కూ భయపడను: వైభవ్ సూర్యవంశీ

టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 15 ఏళ్ల వయసులోనే విధ్వంసకర బ్యాటింగ్‌తో సెపరేట్ ఫ్యాన్ బేస్‌ను సంపాదించాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ ఐపీఎల్ 2025లో తన అద్భుతమైన ప్రదర్శనతో వెలుగులోకి వచ్చాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో అంతర్జాతీయ స్టార్ బౌలర్లను కూడా అలవోకగా చితకబాదాడు. జస్ప్రీత్ బుమ్రా, పాట్ కమిన్స్ వంటి వారిని అతను చిత్తు చేసిన తీరు సూర్యవంశీ ప్రతిభకు ఉదాహరణ. ఈ క్రమంలో అసలు వైభవ్ ఏ బౌలర్‌కి భయపడతాడు?, ఏ బౌలర్ కైనా భయపడతాడా? అనే సందేహాలు చాలామంది క్రికెట్ అభిమానుల్లో ఉన్నాయి. అలాంటి ప్రశ్నలకు




సరిగ్గా సమాధానం దొరికే ఓ వీడియోను రాజస్థాన్ రాయల్స్ సోషల్ మీడియాలో ఒక వీడియోను పంచుకుంది. ఆ వీడియోలో.. ఏ బౌలర్‌నైనా ఎదుర్కోవాలంటే భయమా అని యాంకర్ అడిగినప్పుడు సూర్యవంశీ అదిరిపోయే మాస్ రిప్లయ్ ఇచ్చాడు. తాను భయపడే బౌలర్ ఇప్పటివరకు ఎవరూ లేరని బదులిచ్చాడు. ఈ చిన్న సమాధానం సూర్యవంశీకి తనపై ఉన్న ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని పలువురు క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు వచ్చే నెలలో ప్రారంభం కానున్న దులీప్ ట్రోఫీ కోసం ఇషాన్ కిషన్ సారథ్యంలోని ఈస్ట్ జోన్ జట్టుకు సూర్యవంశీ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అంతేకాక ఆ జట్టుకు బిహార్ నుంచి ఎంపికైన ఏకైక ఆటగాడు సూర్యవంశీయే కావడం గమన్హారం.

**అజింక్య రహానె భావోద్వేగం**

## అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై

భారత సీనియర్ బ్యాటర్ అజింక్య రహానే సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రకటిస్తూ.. అభిమానులతో ఒక భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నాడు. ‘సమయం వచ్చినప్పుడు దాన్ని గౌరవించి ముందుకు సాగాలి’ అని తన అంతర్జాతీయ రిటైర్మెంట్ గురించి రహానే ప్రస్తావించాడు. ‘జీవిత వాస్తవం ఏమిటంటే, ప్రతిదానికీ ఒక ప్రారంభం, ఒక ముగింపు ఉంటుంది. సమయం వచ్చినప్పుడు దాన్ని గౌరవించి ముందుకు సాగాలి. నేను నా బ్యాటింగ్ విషయంలో ఎప్పుడూ సమయంపై ఆధారపడ్డాను. అలానే దాని ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకున్నాను. అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్‌ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇదే సరైన సమయం అనిపిస్తోంది. చిన్న వయసులో కేవలం ప్రాక్టీస్ కోసం డోంబివ్లి నుంచి ప్రయాణించిన చివరకు ఈ ఆట కోసం నా సర్వస్వాన్ని అర్పించాను’ అని రహానే పేర్కొన్నాడు. ఆటగాడిగా తన కెరీర్‌కు వీడ్కోలు పలుకుతున్నప్పటికీ, తాను క్రికెట్‌కు మాత్రం సన్నిహితంగా ఉండాలనుకుంటున్నట్లు తెలిపాడు.

ఆస్ట్రేలియాపై బోర్డర్-గావస్కర్ 2020-21 ట్రోఫీని గెలిచిన టీమిండియాకు అజింక్య రహానే కెప్టెన్‌గా ఉన్నాడు. ఆ సిరీస్ విజయంతో భారత క్రికెట్ చరిత్రలో తన పేరును లిఖించుకున్నాడు. రహానే తన కెరీర్ మొత్తంలో 85 టెస్టులు, 90 వన్డేలు, 20 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ 195 మ్యాచ్‌ల్లో 8,414 పరుగులు సాధించాడు. అందులో 5,077 పరుగులు టెస్ట్ క్రికెట్‌లో సాధించినవే కావడం గమనార్హం. అతడి పేరిట 12 టెస్టు సెంచరీలు ఉండగా.. అందులో 8 శతకాలు విదేశీ గడ్డపై చేసినవే కావడం విశేషం.



# ఆ ముగ్గురు స్టార్‌లతో మాత్రం నటించలేకపోయాను

## శ్రీకాంత్ 'మనసులో మాట'



ఒకప్పుడు ఫ్యామిలీ ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటూ వరుస విజయాలు అందుకున్న టాలీవుడ్ ప్రముఖ నటుడు శ్రీకాంత్. ప్రస్తుతం హీరోగా నటిస్తూనే మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా, విలన్‌గా సత్తా చాటుతున్నారు. ఇటీవలే 'మిస్టర్ మిడిల్ క్లాస్' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న ఆయన అబ్జెక్షన్ మై లార్డ్ అంటూ వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన సుదీర్ఘ సినీ ప్రయాణం, నాటి అనుభవాలు, అప్పట్లో ఎదుర్కొన్న పోటీపై మనసు విప్పి మాట్లాడారు.

'నా కుమారుడు రోషన్ హీరోగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడంతో నేను పూర్తిగా విలన్, క్యారెక్టర్ రోల్స్ వైపు మళ్లాను. మనం అద్దంలో చూసుకున్న తర్వాత మన పరిమితులు ఏంటో మనకు తెలిస్తే లైఫ్‌ను ఎంతో హ్యాపీగా ఎంజాయ్ చేయొచ్చు. హీరోగా రేసులో ఉండటం కంటే విభిన్నమైన పాత్రలు, యాంటీ హీరో రోల్స్ చేయడం చాలా సరదాగా ఉంటుంది, ఎలాంటి టెన్షన్ ఉండదు' అన్నారు. ఇక ఇండస్ట్రీలో పోటీ గురించి మాట్లాడుతూ.. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున వంటి అగ్ర హీరోలతో తాను ఎప్పుడూ పోల్చుకోలేదని, తమకంటూ ఒక ప్రత్యేకమైన కుటుంబ కథా చిత్రాల జోనర్ ఉండేదని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో తనతో పాటు జగపతిబాబు కూడా ఫ్యామిలీ సబ్జెక్టులతో బిజీగా ఉండేవారని, దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి ఎక్కువగా తమతోనే సినిమాలు చేసేవారని చెప్పారు. డేట్స్ సర్దుబాటు కాకపోవడం వల్ల కొన్ని మంచి సినిమాలు మిస్సయ్యామని, అలా ఒకసారి తాను వదిలేసిన సినిమా పెద్ద హిట్ అయిందని పాత జ్ఞాపకాలను నెరుకువచ్చారు.

తన కెరీర్‌లో మహేష్‌బాబు, ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్ మినహా దాదాపు టాలీవుడ్ స్టార్ హీరోలందరితోనూ స్క్రీన్ షేర్ చేసుకున్నానని శ్రీకాంత్ తెలిపారు. అల్లు అర్జున్, రామ్‌చరణ్ వంటి యంగ్ జనరేషన్ హీరోలతోనూ కలిసి పనిచేశానని, భవిష్యత్తులో మిగిలిన యువ హీరోలతోనూ నటించాలని ఉందని తన మనసులోని కోరికను బయటపెట్టారు.

# 'దేశముదురు' కథను పూరి మొదట నాకే చెప్పారు

## నటుడు సుమంత్




'న్యూటన్స్ థర్డ్ లా' సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో టాలీవుడ్ నటుడు సుమంత్ ఆసక్తికర విషయాన్ని బయట పెట్టారు. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా వచ్చి బ్లాక్‌బస్టర్ అయిన 'దేశముదురు' కథను మొదట పూరి తనకే చెప్పారని, కానీ కొన్ని కారణాల వల్ల తాను ఆ సినిమాకు నో చెప్పానని ఆయన వెల్లడించారు. అయితే ఆ సినిమాను అల్లు అర్జున్ చేసిన విధానం చూశాక.. నిజాయితీగా చెప్పాలంటే ఆ పాత్రను బన్నీ తప్ప మరొకరు అంత బాగా చేయలేరని సుమంత్ ప్రశంసించారు. ప్రస్తుతం సుమంత్, జగపతిబాబు, అవసరాల శ్రీనివాస్ ప్రధాన పాత్రల్లో నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం 'న్యూటన్స్ థర్డ్ లా'. రాజేష్ కర్ణ దర్శకత్వంలో తెంకెక్కిన ఈ సినిమా శుక్రవారం (జూలై 31) ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రమోషనల్ ఈవెంట్ ఘనంగా జరిగింది.

# నీట్ పేపర్ లీక్ ఉద్యమంపై బాలీవుడ్ మూవీ.. టైటిల్ ఎంటో తెలుసా?




దేశవ్యాప్తంగా సంచలనం రేపిన 'నీట్' పేపర్ లీక్ ఆందోళనలు, విద్యార్థుల పోరాటం ఇప్పుడు వెండితెరపైకి రాబోతోంది. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ నెల రోజులకు పైగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సుదీర్ఘ పోరాటం చేసిన సంగతి తెలిసిందే. 'కాక్రోచ్ జనతా పార్టీ' ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉద్యమం అంతర్జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించింది. దీని ఆధారంగా బాలీవుడ్‌లో ఒక భారీ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సినిమాకు 'ది యాక్సిడెంటల్ కాక్రోచ్ పార్టీ' అనే టైటిల్‌ను అధికారికంగా రిజిస్టర్ చేశారు. జైపూర్‌కు చెందిన గోవింద్ దేవ్ సమగ్ర పరిశోధన, స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేసిన తర్వాత ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. సుమారు రూ.20కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఉద్యమానికి సంబంధించి ఇప్పటివరకు బయటకు రాని అనేక ఆసక్తికర, దిగ్భ్రాంతికరమైన నిజాలను చూపించనున్నారు. కేవలం రాజకీయ కోణంలోనే కాకుండా.. ఈ పోరాటం వెనుక ఉన్న వ్యూహాలు, విద్యార్థులు ఏకమైన తీరును కళ్లకు కట్టినట్లు ఆవిష్కరించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ముంబైలోని ప్రముఖ నిర్మాణ సంస్థలతో సహ నిర్మాణ చర్చలు జరుగుతుండగా... షూటింగ్ లొకేషన్ల వేట కూడా వేగవంతమైంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి ఈ సంచలనాత్మక చిత్రాన్ని 2027లో థియేటర్లలోకి తీసుకురావడానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

## రజనీతో బాక్సాఫీస్ ఫైట్..

# దసరా బరిలో మెగాస్టార్ 'విశ్వంభర'?



అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకోవడానికి ఆయన అభిమానులు ఇప్పటినుంచే ఇప్పటి నుంచే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఆగస్టు 22న చిరు బర్త్ డే కానుకగా ఆయన నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సోషియో-ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' నుంచి అదిరిపోయే అప్డేట్ రాబోతున్నట్టు తెలుస్తోంది. దర్శకుడు మల్లిడి వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం, విజువల్ ఎఫెక్ట్స్ పనుల కారణంగా ఇంతకాలం ఆలస్యం అయినప్పటికీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను శరవేగంగా ముగింపు దశకు తీసుకువచ్చింది. దసరా పండుగకు టార్గెట్ చేస్తూ అక్టోబరు 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటనను ఆగస్టు 22న చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా చిత్ర బృందం ప్రకటించబోతున్నట్టు సమాచారం. అయితే చిరంజీవి దసరా పండుగకు రాబోతుండటం అంతకంటే ఒక్కరోజు ముందుగానే రజనీకాంత్ జైలర్-2 ప్రేక్షకులు రాబోతుండడంతో ఈ రెండు సినిమాలకు బాక్సాఫీస్ వద్ద బిగ్ క్లాష్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ భారీ పోటీతో టాలీవుడ్ వర్సెస్ కోలీవుడ్ బాక్సాఫీస్ వార్ తారాస్థాయికి చేరడం ఖాయమని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు.

# 'సైమా' 2026 నామినేషన్స్ టాలీవుడ్‌లో 'మిరాయ్' టాప్




దక్షిణాది సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' (సైమా 2026) వేడుకకు రంగం సిద్ధమైంది. 2025లో విడుదలై బాక్సాఫీస్ వద్ద విజయం సాధించిన తెలుగు,తమిళ, మలయాళ, కన్నడ సినిమాలకు సంబంధించి వివిధ కేటగిరీల్లో నామినేషన్లు దక్కించుకున్న చిత్రాల వివరాలను సైమా అవార్డుల కమిటీ గురువారం అధికారికంగా ప్రకటించింది.

**తెలుగు చిత్రాల హవా:**

*మిరాయ్:* తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఈ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ. 140 కోట్లకు పైగా వసూళ్లతో సంచలనం సృష్టించింది. ప్రస్తుతం సైమా అవార్డుల్లో ఏకంగా 11 నామినేషన్లు సాధించి తెలుగులో అగ్రస్థానంలో నిలిచింది.

*సంక్రాంతికి వస్తున్నాం:* అనిల్ రావిపూడి-వెంకటేష్ కాంబినేషన్లో వచ్చిన ఈ ఎంటర్‌టైనర్ 10 నామినేషన్లు దక్కించుకుంది.

*తండేల్ & కోర్ట్:* నాగచైతన్య నటించిన 'తండేల్'తో పాటు చిన్న చిత్రంగా విడుదలై ఘన విజయాన్ని అందుకున్న 'కోర్ట్' చెరో 9 నామినేషన్లను సొంతం చేసుకున్నాయి. ఈఅవార్డుల ప్రదానోత్సవ వేడుకను సెప్టెంబరు 11, 12 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నారు.

# 'రామాయణం' ట్రైలర్‌లో రణ్‌బీర్ ద్విపాత్రాభినయం

బాలీవుడ్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' ట్రైలర్ విడుదలై సోషల్ మీడియాలో దుమ్మురేపుతున్న సంగతి తెలిసిందే. అందులో కనిపించిన ఒక కీలక సన్నివేశం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. రణ్‌బీర్‌కపూర్ ద్విపాత్రాభినయం చేస్తున్నారని... శ్రీరాముడి పాత్రతో పాటు విష్ణుమూర్తి ఆరవ అవతారమైన పరశురాముడి పాత్రలోనూ ఆయనే కనిపించనున్నారని తేలింది. ట్రైలర్‌లోని ఒక వైరల్ సన్నివేశంలో పరశురాముడు శ్రీరాముడి ముందు మోకరిల్లి విష్ణువు దివ్య ధనుస్సు అయిన 'శారంగ'ను సమర్పిస్తున్నట్టు ఉంది. ఈ సన్యాసి లాంటి పాత్రలో రణ్‌బీర్ కపూర్ గుర్తుపట్టలేనంతగా మారిపోయారు. దాదాపు రూ. 4వేల కోట్ల భారీ బడ్జెట్‌తో రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ ప్రపంచ స్థాయి చిత్రానికి నామిత్ మల్హోత్రా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఏఆర్ రెహమాన్, ఆస్కార్ విజేత హాన్స్ జిమ్మర్ మొట్టమొదటిసారిగా ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం మొదటి భాగం అక్టోబర్ 2026లో దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

